ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

ప్రకాశం

16

శనివారం 6 జనవరి, 2018



ఇంకొల్లులో జరిగిన ముగ్గుల పోటీల్లో ప్రథమ విజేత విజయకుమారికి ఫ్రిజ్ అందజేస్తున్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి, పక్కన ఆంధ్రజ్యోతి బీఎం ఐవీ సుబ్బారావు (ఇన్‌సెట్లో) మొదటి బహుమతి పొందిన ముగ్గు



ఇలపై హరివిల్లు

ఆంధ్రజ్యోతి- ఏబీఎన్, ఏలూరి చారిటబుల్‌ట్రస్ట్, టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు.. టేస్ట్ పార్టనర్ గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్ సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు... సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఇంకొల్లు జడ్పీ హైస్కూలు ప్రాంగణంలో నిర్వహించిన పోటీలకు విశేష స్పందన లభించింది. పోటీలలో మొత్తం 154 మంది పాల్గొని ఇలపై ఇంద్రధనస్సులను సృష్టించారు. రంగురంగుల రంగవల్లులను వేసి న్యాయనిర్ణేతలను సైతం ముగ్ధులను చేశారు. చీమకుర్తికి చెందిన కె. విజయకుమారి ప్రథమ బహుమతి పొందగా ఆమెకు ఫ్రిజ్, ద్వితీయ బహుమతిగా అద్దంకికి చెందిన భారతికి ఎల్‌ఈడీ టీవీ, తృతీయ బహుమతిగా అద్దంకి చెందిన కె. సుజాతకు గ్రైండర్‌ను పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందజేశారు. అలాగే మంచి ముగ్గులను వేసిన మరో ఏడుగురికి ప్రత్యేక బహుమతులను పంపిణీ చేశారు.

వివరాలు 8,9 లో..

డీసీసీబీ పాలక మండలి రద్దుకు యత్నం

సెంటర్ స్ప్రెడ్‌లో..



బూచేపల్లి బాటలో భరత్

పోటీ చేయలేనని జగన్‌కు సమాచారం

బాలినేని, సజ్జలకూ స్పష్టం

అధినేతను కలవనున్న కుటుంబ సభ్యులు

పర్చూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త గొట్టిపాటి భరత్ కూడా బూచేపల్లి బాటలో పయనించనున్నారా? వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీకి దూరంగా ఉంటారా? అన్న ప్రశ్నలకు జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తే ఔనన్న సమాధానం వస్తుంది. వైసీపీ నాయకుల్లో జరుగుతున్న చర్చ, జనవరి 1వ తేదీ ఆయన నియోజకవర్గంలో లేకపోవడం, నిన్నటికి నిన్న జిల్లా సమావేశంలో నాయకులకు తన అభిప్రాయాన్ని చెప్పేసి వెళ్లిపోవడం ఇత్యాధి అంశాలు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఒంగోలు

మనకు బాస్ జగన్. ఆయన్నే అనుసరిస్తాం అని ప్రకటిస్తూనే పోటీపై ఆయన స్పష్టత ఇవ్వడం లేదు. అదేసమయంలో భరత్ కాదంటే నేను పోటీకి రెడీ అంటూ భరత్ తండ్రి నరసయ్యకు సన్నిహితుడైన రాంబాబు అనే వ్యాపారవేత్త నాయకుల చుట్టూ తిరుగుతుండటం కూడా అనుమానాలను పెంచింది. ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి

మిగతా 15వ పేజీలో...



డాక్టర్ లేక మూతపడిన మొగుళ్లూరు ఆయుష్ ఆసుపత్రి

తీరిపోతున్న ఆయుష్

- వైద్యులు, సిబ్బంది కొరత
- రోగులకు అందని ఆయుర్వేద సేవలు
- మూతపడుతున్న ఆయుర్వేదం, యునానీ ఆసుపత్రులు

15 లో

కిడ్నాప్ కథ సుఖాంతం

క్షేమంగా ఇంటికి చేరిన బాలుడు ప్రణవ్

మాజీ కారు డ్రైవరే కిడ్నాప్ సూత్రధారి

చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

పరారీలో మరో ఐదుగురు

2 లో



వేటపాలెంలో జరిగిన జన్మభూమి- మాఊరు సభలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి పరిటాల సునీత, వేదికపై ఎమ్మెల్యే ఆమంచి, కలెక్టర్ వినయ్‌చంద్ తదితరులు

15 లో

ఐదో విడత జోరు

- నాలుగు రోజుల్లో 541 జన్మభూమి- మాఊరు గ్రామ సభలు
- జనంలోకి ప్రజాప్రతినిధులు, అధికారులు
- నాలుగు మండలాల్లో పాల్గొన్న మంత్రులు పరిటాల, శిద్దా
- వినోదరాయునిపాలెంలో రసాభాస

ఎరక్కపోయి ఇరుక్కుపోయి..

- బెడిసికొట్టిన ఒంగోలులో బాలుడి కిడ్నాప్ వ్యవహారం
- సుఖాంతంగా ఇంటికి చేరిన బాలుడు
- కిడ్నాప్‌నకు సూత్రధారి మాజీ కారుడ్రైవర్
- మూడు రోజుల క్రితమే రెక్కీ
- అత్యంత చాకచక్యంగా పోలీసులు
- ఒకరు అరెస్టు, పరారీలో మరో ఐదుగురు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ సత్యఏసుబాబు


ఇంటికి చేరిన ప్రణవ్

కిడ్నాప్‌నకు గురైన బాలుడి ఇంటి పరిసరాల్లో ఇద్దరు.. గుంటూరులో ఇంకొకరు.. మరో ముగ్గురు మార్గమధ్యంలో పర్యవేక్షణ.. సెల్‌ఫోన్ల ద్వారా ఆరుగురు వ్యక్తులు ఆ మొత్తం పరిస్థితులకు అనుగుణంగా అప్రమత్తమవుతూ పొజిషన్‌పై సూచనలిచ్చుకున్నారు. వీరందరూ మాట్లాడుకుంటున్నా ఎవరు ఏ ప్రాంతంలో ఉన్నారో ఇంకొకరికి తెలియదు. కేవలం కిడ్నాప్ సూత్రధారి, మరో సహాయకుడు మాత్రమే తెలుసు. వీరు ఒక స్థలాన్ని ఎంపిక చేసి సూచిస్తే అక్కడ ఒకరు ఉండడం.. అక్కడ అనుమానం వచ్చి ఇబ్బంది జరుగుతుందనుకుంటే, కిడ్నాప్‌నకు గురైన బాలుడి తండ్రిని మరో చోటకు రమ్మనేలా పథకం వేసి రూ.70 లక్షలు కాజేసేందుకు పన్నాగం పన్నారు. కానీ పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి కేవలం ఏడు గంటల్లోనే కిడ్నాపర్ల బృందంలోని ఒకర్ని పట్టుకోవడంతో.. కిడ్నాపర్లు భయపడి బాలుడ్ని సురక్షితంగా ఇంటి సమీపంలో దించి పరారయ్యారు. కిడ్నాప్‌నకు గురైన బాలుడ్ని ఒంగోలు పరిసరాల్లోనే ఉంచి తండ్రి ప్రసాద్‌ను అవసరమైతే వైజాగ్ దాకా రావాల్సి వస్తుందని చెప్పి మరింత భయపెట్టి ఒత్తిడికి గురిచేశారు. ఈ మొత్తం ఘటన క్రైం సినిమాను తలదన్నే రీతిలో నడిచింది.


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సత్యఏసుబాబు, పక్కన డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్సైలు

ఒంగోలు క్రైం, జనవరి 5 : నగరంలో గురువారం సాయంత్రం స్కూలు నుంచి ఇంటికెళుతుండగా కిడ్నాప్‌నకు గురైన పదకొండేళ్ల బాలుడి ప్రణవ్ తండ్రి గుర్రం ప్రసాదు... కిడ్నాపర్ల ఫోన్ ఆదేశాలకు అనుగుణంగా కారులో రూ.70 లక్షలు పెట్టుకుని ఆయిల్ ట్యాంకు ఫుల్ చేసుకొని విశాఖపట్నం వైపునకు బయలుదేరారు. పోలీసులకు సమాచారం ఇస్తే బాలుడ్ని చంపేస్తానని కిడ్నాపర్లు హెచ్చరించారు. కారులో ఒక్కడ్నేరమ్మని చెబితే మరో వ్యక్తి ఎక్కావేమిటని ప్రసాద్‌ను కిడ్నాపర్ ఈశ్వరాచారి హెచ్చరించారు. దీంతో బాలుడు తండ్రే కారును సొంతంగా డ్రైవ్ చేసుకుంటూ బయలుదేరాడు. అయితే పోలీసులు కూడా అత్యంత చాకచక్యంగా వ్యవహరిస్తూ కిడ్నాపర్లకు ఏమాత్రం అనుమానం రాకుండా మారువేషాల్లో ప్రసాద్‌ను దూరం నుంచి అనుసరిస్తూ వెళ్లారు. అలా వెళ్తున్న ప్రసాద్‌కు తరచూ కిడ్నాపర్ల నుంచి ఫోన్లు వస్తూనే ఉన్నాయి. పలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో గుంటూరు సమీపంలోకి వెళ్లిన తరువాత కొండా వెంకటప్పయ్య కాలనీ అడ్డరోడ్డు వద్ద హైవే బ్రిడ్జిపై కారు ఆపాలని కిడ్నాపర్లు ఆదేశించారు. అక్కడ నగదు ఉన్న సంచిని కింద పడేయాలని చెప్పారు. కిడ్నాపర్లు చెప్పిన విధంగా బాలుడు తండ్రి కారును ఆపి సంచి కింద పడవేస్తుండగా, అప్పటికే మారువేషాల్లో కాపు కాచిన పోలీసులు ఆ బ్రిడ్జి పరిసర ప్రాంతాలను అష్టదిగ్బంధనం చేశారు. బ్రిడ్జి క్రింద అనుమానంగా ఫోన్ మాట్లాడుతూ సంచరిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు ఒడిసి పట్టుకున్నారు. బాలుడి ఎక్కడున్నాడని ఆ వ్యక్తిని పోలీసులు ప్రశ్నించారు. పోలీసులకు దొరికిన బోడా పవన్‌సాయికుమార్ అనే కిడ్నాపరు మిగిలిన కిడ్నాపర్లకు ఫోన్ ద్వారా చెప్పాడు. 'నేను పోలీసులకు దొరికిపోయాను బాలుడిని క్షేమంగా వదిలి పెట్టకపోతే నాతోపాటు అందర్నీ కాల్చేస్తామని' పోలీసులు హెచ్చరించారని వాపోయాడు. ఈ సంఘటనతో కిడ్నాపర్ల ఫోన్లు ఒక్కసారిగా మూగబోయాయి. తెల్లవారుజామున ఒకటిన్నర సమయంలో ఒంగోలు సాయిబాబా మందిరం సమీపంలో బాలుడ్ని కిడ్నాపర్లు వదిలివేసి పారిపోయారు. వెంటనే ఇంటికి వెళ్లిన బాలుడ్ని చూసిన కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకొని సమాచారాన్ని పోలీసులకు చేరవేయవేశారు. దీంతో బాలుడు కిడ్నాప్ కథ సుఖాంతమైంది.

క్షేమంగా ఇంటికి చేరిన బాలుడు

కిడ్నాపర్ల చెర నుంచి బాలుడు క్షేమంగా ఇంటికి రావడంతో ప్రసాదు కుటుంబ సభ్యులు కుమారుడితో కలిసి శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ సత్యఏసుబాబు, డీఎస్పీ శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ బిడ్డను పోలీసులే కాపాడారన్నారు. ఏడుగంటలపాటు జిల్లా పోలీసు యంత్రాంగం నిద్రలేకుండా పనిచేసి ఆ బాలుడ్ని రక్షించింది.

వివరాలు వెల్లడించిన ఎస్పీ

కిడ్నాపైన బాలుడు క్షేమంగా ఇంటికి చేరాడని జిల్లా ఎస్పీ బి.సత్యఏసుబాబు తెలిపారు. శుక్రవారం సాయంత్రం విలేకర్ల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ గుంటూరు జిల్లాకు చెందిన బోడా పవన్‌సాయికుమార్‌ను అరెస్టు చేశామని వివరించారు. సూత్రధారి షేక్ వసీంఅక్రమ్, లాయర్ పేటకుచెందిన ఆదిమూలం ఈశ్వరాచారి, బాలాజీ నగర్‌కు చెందిన ధనుంజయరావు, మరో ఇరువురు వ్యక్తులు పరారీలో ఉన్నారని వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. డీఎస్పీ బి .శ్రీనివాసరావు, ఒన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఫిరోజ్, ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ మురళీక్రిష్ణ, ఎస్సైలు నాయబ్‌రసూల్, మస్తాన్‌వలి, ప్రసాదు, రాజారావు, సురేష్, ఖాదర్‌భాషా, ఏఎస్సై బాబూరావు, హెడ్‌కానిస్టేబుల్ మాల్యాద్రి, కానిస్టేబుళ్ళు ఆహమ్‌బాషా, రమేష్, సురేష్‌లను ఎస్పీ అభినందించి రివార్డులు అందించారు.

మూడు రోజుల క్రితం నుంచే కిడ్నాప్ ప్లాన్ అమలు


కిడ్నాప్ బృందంలో సభ్యుడు పవన్ సాయి

బాలుడ్ని కిడ్నాప్ చేసి నగదు డిమాండ్ చేయాలనే ఉద్దేశంతో సూత్రధారి వసీం అక్రమ్ నేతృత్వంలో ఒంగోలులోని రంగారాయుడు కట్ట సమీపంలో ఆరుగురు సమావేశమయ్యారు. కిడ్నాప్‌కు రెక్కీ నిర్వహించారు. అనంతరం ఆదిమూలం ఈశ్వరయ్యాచారికి చెందిన పల్సర్ మోటారు సైకిల్‌ను బోడా పవన్‌సాయి కుమార్‌కు ఇచ్చి గుంటూరు వెళ్లాల్సిందిగా ఆదేశించారు. కిడ్నాప్ పథకంలో బాగంగా మేమిచ్చే సూచనలను ఎప్పటికప్పుడు అమలు చేయాలని చెప్పారు. గురువారం సాయంత్రం 4.30కు పాఠశాల బస్సు దిగి ఇంటికివెళుతున్న బాలుడ్ని ధనుంజయరావు మరో ఇద్దరు కలిసి కారులోకి లాక్కొని అరిస్తే చంపేస్తామని బెదిరించారు. అక్కడ నుంచి వారు ముందుగా అనుకున్న చోటుకు తెల్లకారులో బాలుడ్ని తరలించారు. ఈ కిడ్నాప్‌కు సూత్రధారి ఆయిన వసీం అక్రమ్ మొత్తాన్ని పర్యవేక్షించాడు. అంతే కాదు వసీం అక్రమ్, ఈశ్వరాచారిలు బాధితుడు ప్రసాద్ ఇంటి పరిసరాల్లోనే ఉంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ కిడ్నాప్ వ్యవహారం నడిపించారు. బాలుడు తండ్రి ప్రసాదు నగదు సిద్ధం చేసుకొని ఒంటరిగా కారులో బయలుదేరి వెళుతుండగా మార్గ మధ్యలో కిడ్నాపర్ల నుంచి ఎక్కడికి రావాలో సూచనలు అందుతున్నాయి. అదేసమయంలో ఈశ్వరాచారి పక్కనే ఉన్న వసీం అక్రమ్ గుంటూరులో ఉన్న పవన్‌సాయి కుమార్‌ను అప్రమత్తం చేశాడు. ప్లైఓవర్ కింద ఉండాల్సిందిగా ఆదేశించారు. అదే సమయంలో బాలుడు తండ్రికి ఈశ్వరాచారి ఈ సమాచారాన్ని చేరవేశాడు. ప్లైఓవర్‌పై నుంచి నగదు ఉన్న సంచినీ కింద పడవేయాలని ఆదేశించారు. అనంతరం నగదు చూసుకున్న తరువాత మీకుమారుడ్ని క్షేమంగా వదిలి పెడతామని చెప్పారు.

సెబాష్ పోలీసులు

బాలుడు కిడ్నాప్ అయ్యాడని తెలుసుకున్న ఎస్పీ బి. సత్యఏసుబాబు, ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావును అప్రమత్తం చేశారు. బాలుడికి ఎలాంటి హాని జరగకుండా వారి చెర నుంచి తప్పించేందుకు వ్యూహం సిద్ధం చేశారు. బాలుడు తండ్రి ప్రసాదుకు సివిల్ డ్రెస్‌లో ఉన్న పోలీసుల ద్వారా కొన్ని సూచనలు పంపించారు. అంతేకాదు అధునాతమైన సాంకేతిక పద్ధతులను కూడా అమలు చేశారు. నగదు ఉన్న సంచీలో కూడా జీపీఎస్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఒకవేళ కిడ్నాపర్లు డబ్బు తీసుకుని ఎటు వెళ్తున్నా వారిని అనుసరించేందుకు ప్లాన్ వేశారు. పోలీసులు బాలుడు తండ్రి వెంట ఉన్నారనే అనుమానం కూడా కిడ్నాపర్లకు రానివ్వలేదు. అదేక్రమంలో బాలుడు తండ్రి ఫోన్ నెంబరు బిజీ లేకుండా కిడ్నాపర్లకు అనుమానం రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. బాలుడు తండ్రితో కిడ్నాపర్లు సంభాషణ తెలుసుకోవడంతో పాటు అతను ఎక్కడికి వెళుతున్నారనే సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకొనే విధంగా అధునాతన పరికరాలను ఏర్పాటుచేశారు. బాలుడు తండ్రి కారు వెంట డీఎస్పీ శ్రీనివాసరావుతోపాటు ఆయన సిబ్బంది రెండు వాహనాలలో బయలు దేరారు. పోలీసులు అంతా సివిల్ డ్రెస్‌లోనే ఉన్నారు. కిడ్నాపర్లకు ఎలాంటి అనుమానం రాకుండా పలుజాగ్రత్తలు తీసుకొని నగదు తెమ్మన్న ప్రాంతానికి వెళ్లిన తరువాత మోటారు సైకిల్‌ను కూడా సిద్ధం చేసుకొని ఆ ప్రాంతంలో పాదచారుల వలే పోలీసులు వ్యవహరిస్తూ కిడ్నాపర్‌గా అనుమానించిన పవన్ సాయి కుమార్‌ను పోలీసులు పట్టుకొని కథ సుఖాంతం చేశారు.

కిడ్నాప్‌నకు పక్కాప్రణాళిక

పదకొండేళ్ల బాలుడ్ని కిడ్నాప్ చేసి లక్షల నగదు దండుకోవాలని పక్కా ప్రణాళిక వేసిన మాజీ కారుడ్రైవర్ పథకం బెడిసికొట్టింది. లాయర్‌పేటలోని ముండ్లమూరి అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న గుర్రం ప్రసాదు తూర్పు గంగవరంలో తేజా పాలడెయిరీని నిర్వహిస్తున్నారు. అతని వద్ద ఐదు నెలలపాటు కారుడ్రైవర్‌గా పనిచేసిన ఒంగోలు ఇస్లాంపేటకు చెందిన షేక్ వసీంఅక్రమ్ మూడు నెలల క్రితమే బాలుడి కిడ్నాప్‌కు ప్రణాళిక రూపొందించాడు. అప్పటి నుంచే తన సహచరులైన గుంటూరు జిల్లా యడ్లపాడు మండలం బోయపాలెంకు చెందిన బోడా పవన్‌సాయికుమార్, ఒంగోలు లాయర్‌పేటకు చెందిన ఆదిమూలం ఈశ్వరాచారి, బాలాజీనగర్‌కు చెందిన పాండరంగ ధనుంజయరావు తోపాటు మరో ఇరువురు వ్యక్తులను కూడా పలుమార్లు డెయిరీ యజమాని ప్రసాదుకు పరిచయం చేసి ఏదో ఒక పని ఇప్పించాలని కోరాడు. అప్పటి నుంచి వీరంతా కలిసి బాలుడు కిడ్నాప్‌కు పథక రచన చేశారు. మూడు నెలల క్రితం డ్రైవర్‌గా పనులు మానేసిన వసీం అక్రమ్ రెండు దఫాలు బాలుని కిడ్నాప్ చేసేందుకు యత్నించి విఫలమయ్యాడు.

ఎఫ్ఐఆర్ అంటే...

ఒంగోలు క్రైం, జనవరి 5 : నేరం జరిగినప్పుడు, జరుగుతుందని అనుమానించినప్పుడు ఎవరైనా ఒక వ్యక్తి పోలీసు అధికారికి ఫిర్యాదు రూపంలోగాని, ఆరోపణ రూపంలోగాని తెలియజేసిన సమాచారాన్ని సెక్షన్ 154 సీఆర్‌పీసీ(క్రిమినల్ ప్రొసీజర్ కోడ్) ప్రకారం ఎఫ్ఐఆర్(ఫస్టు ఇన్‌ఫర్‌మేషన్ రిపోర్టు) నమోదు చేయాలి. అలాంటి ఎఫ్ఐఆర్ కేసుకు పునాది లాంటిది. తొలుత ఎవరికైనా అన్యాయం జరిగినా లేక అవమానించబడినా సంబంధిత వ్యక్తులపై బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో రాత పూర్వకంగా లేక నోటిమాటగానైనా ఫిర్యాదు చేయాలి. ఆ ఫిర్యాదును పోలీసులు స్వీకరించాలి. దాని సారంశాన్ని మొత్తాన్ని స్టేషన్‌లో ఉన్న రోజువారి డైరీలో సంబంధిత పోలీసు అధికారులు పొందుపరచాలి. బాధితులు కాని, బాధితులు తరపు వారు గాని పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ దాఖలు చేయవచ్చు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్‌స్టేషన్‌లో ఆన్‌లైన్ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. ఎఫ్ఐఆర్‌లో నేరం తాలూకు పూర్తి వివరాలు, నిందితుని సమగ్ర సమాచారంతో పాటు నేరస్థలం, నేరం జరిగిన సమయం, తేదీ, సాక్షుల వివరాలు, ఏ ఉద్దేశంతో నిందితుడు నేరానికి పాల్పడింది తదితర సమగ్ర సమాచారం ఎఫ్ఐఆర్‌లో పొందుపరచాలి.

ప్రతి ఫిర్యాదును రికార్డు చేయడం పోలీసులు బాధ్యత. ఒకవేళ పోలీసు అధికారులు ఎఫ్ఐఆర్ చేసేందుకు నిరాకరించినచో నేరుగా జిల్లా ఎస్పీకి పోస్టు ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. అంతే కాకుండా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 200 ప్రకారం సంబంధిత మేజిస్ట్రేట్ కోర్టులో కూడా ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. మేజిస్ట్రేట్ సంబంధిత పోలీసు అధికారిని దర్యాప్తు చేయాలని ఆదేశించవచ్చును. ఎవరైనా తప్పుడు సమాచారం ఇవ్వడం నేరం. పోలీసులు కూడా అసత్యపు ఫిర్యాదులు నమోదు చేయడం కూడా నేరం అవుతుంది.

ఫిర్యాదు దారుడు ఎఫ్ఐఆర్ కాపీ పొందే హక్కు ఉంది. పోలీసు అధికారి ఎఫ్ఐఆర్ రికార్డు చేయనని నిరాకరించకూడదు. వచ్చిన



సంక్షిప్తంగా



డ్రెయిన్‌లో తల ఇరుక్కుని వివాహిత మృతి

అద్దంకి, జనవరి 5: పట్టణంలోని పసుమర్తిపాలెంలో ఇంటి ముందు సైడ్ లో ప్రమాద వశాత్తు పడి తల ఇరుక్కుపోవడంతో మృతి చెందిన సంఘటన శు క్రవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు పసుమర్తిపాలెంలోని చర్చి సమీపంలో పసుమర్తి మరియకుమారి(28) శుక్రవారం వేకువజామున ఇంటి ముందు నీళ్ల డ్రమ్ము కడుగుతూ ప్రమాదవశాత్తు సైడ్ డ్రైన్‌లో పడిపోయింది. తల సైడ్ డ్రైన్‌లో ఇరుక్కుపోవడం సుమారు గంట సమయం వరకు ఎవరూ గమనించకపోవడంతో అక్కడిక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త బాబూరావు, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ అ క్కడికి వెళ్లి ఆమె మృతదేహం వద్ద నివాళ్లర్పించారు.



మురికికాలువలో పడి వ్యక్తి మృతి

సింగరాయకొండ రూరల్, జనవరి 5: పట్టణంలోని స్థానిక పొనుగోటి వారిపాలెం సమీపం వద్ద ఉన్న మురికి కాలువలో జారీ పడి కట్టా కలగయ్య (45) మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడి స్వగ్రామం గుడ్లూరు మండలం పోట్లూరుగా గుర్తించారు. అయితే ప్రస్తుతం ఉలవపాడు మండలంలోని వీరేపల్లిలో తన అత్తమామల వద్ద నివాసముంటున్నాడు. తన బంధువుని ఇంటి వద్దకు వచ్చి రాత్రి సమయంలో రోడ్డుపై నుండి కాలువలో జారీ పడినపుడు ఎవరూ చూడకపోవడంతో అక్కడికక్కడే మరణించాడు. కేసు నమోదు చేసినట్లు సీఐ దేవప్రభాకర్, ఎస్ఐ హాజరత్తయ్య తెలిపారు. శవపరీక్ష నిమిత్తం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

చీరాలలో వ్యక్తిపై దాడి

చీరాల, జనవరి 5 : మండల పరిధిలోని విజయనగర్‌కాలనీకి చెందిన ఎడ్లూరి సురేష్‌పై అదే గ్రామానికి చెందిన ఎన్.సుబ్బారావు, డి.అన్వేష్‌లు దాడి చేసి గాయపరిచిన సంఘటన శుక్రవారం జరిగింది. సురేష్, సుబ్బారావు, అన్వేష్‌ల మధ్య గత నెల 31వ తేదీ రాత్రి వాదోపవాదాలు జరిగాయి. శుక్రవారం సురేష్ స్థానిక వాటర్‌ట్యాంకు వద్ద ఉండగా సుబ్బారావు, అన్వేష్‌లు దాడిచేసి గాయపరిచారు. సురేష్ ఏరియా వైద్యశాలలో చేరాడు. అవుట్ పోస్ట్ పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

ఆధ్యాత్మిక సామ్యవాదం రావాలి

- డాక్టర్ గరికపాటి నరసింహారావు
- ఘనంగా ప్రారంభమైన ప్రరసం సాహితీ త్రిధామం

ఒంగోలు కల్చరల్, జనవరి 5: ఆధ్యాత్మిక చింతన మనుషుల మధ్య కుల, మత బేధాలను తగ్గించాలేకాని వాటిద్వారా సమాజంలోని మనుషులను విడదీయరాదని దీని కోసం ఆధ్యాత్మిక సామ్యవాదం నేటి సమాజానికి అవసరమని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసవేత్త, మహాసహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. శుక్రవారం నుంచి ఒంగోలులో ప్రారంభమైన సాహితీ త్రిధామం కార్యక్రమంలో ఆయన ముఖ్యవక్తగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం, ప్రకాశం జిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ సభలు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భముగా జరిగిన సభకు ప్రరసం అద్యక్షులు బి.హనుమారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న శాసనసభ్యులు మాగుంట శ్రీనివా సులురెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబానికి ప్రకాశం జిల్లా రచయితల సంఘానికి అవినాభావ సంబంధం ఉందని అన్నారు. జిల్లాలో జరిగే ఏ సాహిత్య కార్యక్రమానికైన తన సహకారం ఉంటుందని ఆయన వెల్లడించారు. అనంతరం ముఖ్య ప్రసంగం చేస్తూ సమాజంలో మనుషులకు ధర్మం, అధర్మం అనే భేదం ఉండాలే తప్ప కుల, మత బేధాలు కాదని డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. మానవుడు దేహంపై మోహం విడిచిపెట్టినప్పుడే మోక్షం పొందగలుగుతాడని దీనినే దేహాత్మభావనగా యోగవాశిష్టం పేర్కొందన్నారు. సైన్సు, మతం ఒకదానికొకటి అవినాభావ సంబంధం కలిగి ఉన్నాయని, ప్రతి మత గ్రంధం బోధనల వెనుక ఖగోళ, విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన అంశాలు ఇమిడి ఉన్నాయన్నారు. మనస్సు, మేధస్సు, విజ్ఞానం అనే మూడు అంశాల మీదే జీవితం ఆధారపడి ఉందన్నారు. అదేవిధంగా ఆత్మ, పరమాత్మలపై విశ్వాసం కలిగి ఉండటమే జీవితమని ఆత్మ విశ్వాసం ఇహంలో సుఖాన్నిస్తే, పరమాత్మపై విశ్వాసం పరంలో మోక్షప్రాప్తినిస్తుందని డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. ఈ సందర్భముగా ఆయన భోగి, సంక్రాంతి, కనుమ పండుగల ప్రాశస్త్యాన్ని అటు పురాణగాధలకు సైన్సును జోడిస్తూ చేసిన ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. తల్లి, తండ్రి, గురువులతో బాటు అతిధిని కూడా దైవంగా భావించి అతిధి దేవోభవ అని పేర్కొన్న గొప్ప సంస్కృతి భారతదేశానిదని, ఈ దేశ పౌరునిగా జన్మించిన ప్రతి ఒక్కరు గర్వించాలన్నారు. సభలో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోమేపల్లి సాంబయ్య, ప్రరసం ప్రధాన కార్యదర్శి పొన్నూరి వెంకట శ్రీనివాసులు, కోశాధికారి పి.కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గరికపాటి



సాహితీవేత్తలను సన్మానించిన దృశ్యం

సాహితీమూర్తులకు సన్మానం

ఈ సందర్భముగా జిల్లాలోని ప్రముఖ సాహిత్యవేత్తలను ప్రరసం తరపున డాక్టర్ గరికపాటి నరసింహారావు ఘనంగా సత్కరించారు. సీనియర్ సాహితీవేత్త ఆర్.వి.యస్.భరద్వాజ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పింగళి పాండురం గారావు, విశ్రాంత జైళ్ల శాఖ ఉద్యోగి అయినాల కనకరత్నాచారిలను ఆయన ఘనంగా సత్కరించారు.

నేడు సభకు హాజరుకానున్న సుద్దాల అశోక్‌తేజ

సాహితీ త్రిధామంలో భాగంగా రెండవ రోజైన శనివారం సాయంత్రం జరిగే సభలో ప్రముఖ సినీ రచయిత సుద్దాల అశోక్‌తేజ పాల్గొని ముఖ్య ప్రసంగం చేస్తారని ప్రరసం ప్రధాన కార్యదర్శి పొన్నూరి వెంకట శ్రీనివాసులు తెలిపారు.

మానసిక ఒత్తిడితోనే దంపతుల ఆత్మహత్య?

(ఆంధ్రజ్యోతి-విశాఖపట్నం): వ్యక్తిగత సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, అవమాన భారం, మానసిక ఒత్తిడి తదితర కారణాలతోనే పిల్లలను చంపి తాము ఆత్యహత్యకు పాల్పడి వుంటారనే అభిప్రాయాన్ని సౌమ్య కుటుంబ సభ్యులు వ్యక్తం చేశారు. కనిగిరికి చెందిన రాజేష్‌రెడ్డి, అతని భార్య దేవిరెడ్డి గురుబాల అలియాస్ సౌమ్య లు గురువారం పిల్లలకు విషమిచ్చి తాము ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించగా సౌమ్య తల్లిదండ్రులు, ఆమె మేనమామ, సోదరి ఇతర బంధువులు శుక్రవారం మార్చు రీ వద్దకు వచ్చారు. రాజేష్, సౌమ్య మరణానికి గల కారణాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సౌమ్య తల్లిదండ్రులు గురుస్వామి, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బుధవారం రాత్రి రాజేష్‌రెడ్డి ఫోన్‌లో అతని తల్లితో మా ట్లాడాడని, తర్వాతే మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్టు భావిస్తున్నామన్నారు. గురువారం తెల్లవారుజామున సౌమ్య 'వుయ్ ఆర్ కమిటెడ్ సూసైడ్..గుడ్‌బై' అంటూ తన సోదరి గురుప్రియకు వాట్సాప్‌లో మెసేజ్ పంపిందన్నారు. గురుప్రియ గురువారం సాయంత్రం సౌమ్య పంపిన మెసేజ్ చూసిందన్నారు. దీంతో కంగారుపడి వెంటనే ఆరిలోవ పోలీసులకు విషయాన్ని ఫోన్ ద్వారా తెలియజేసిందన్నారు. భార్యాభర్తలిద్దరూ అన్యోన్యంగానే వుండేవారని, ఎలాంటి విభేదాలు లేవన్నారు. వ్యక్తిగత, ఆర్థిక సమస్యలతోనే అఘాయిత్యానికి పాల్పడివుంటారని భావిస్తున్నామన్నారు. సౌమ్య మేనమామ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజేష్‌రెడ్డి పెళ్లైనప్పటి నుంచి అద్దెకు ఇల్లు తీసుకుని వుండేవాడన్నారు. అతని అన్న శ్రీనివాస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం చేస్తున్నాడని, అయితే రాజేష్‌కు ఆస్తి ఇచ్చేందుకు నిరాకరించినట్టు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో వున్నప్పుడు ఆస్తి ఇవ్వకపోగా సహాయం చేయాలని కోరినా నిరాకరించడంతో 2016 మార్చి 31న అతని కుమార్తెను కిడ్నాప్ చేశాడన్నారు. దీనిపై పోలీసులు కేసు పెట్టడంతో రాజేష్ రెండు నెలలపాటు జైలు శిక్ష అనుభవించాడన్నారు. బెయిల్‌పై బయటకువచ్చిన తర్వాత కిడ్నాప్ కేసు ఉపసంహరించుకోవాలని సోదరుడిని ఎన్నోసార్లు వేడుకున్నా ఫలితం లేకపోయిందన్నారు. ఆ కేసు త్వరలోనే విచారణకు వస్తుండడంతో శిక్ష పడితే తిరిగి జైలుకు వెళ్లాల్సి వుంటుందనే ఆందోళన రాజేష్‌రెడ్డిలో పెరిగిపోయిందన్నారు. దీనికితోడు కుటుంబసభ్యుల ఆదరణ కూడా లేకపోవడంతో కొద్దినెలల కిందట విశాఖ వచ్చి ఎలక్ట్రీషియన్‌గా జీవనం సాగిస్తున్నాడన్నారు. ఇప్పటికే తీవ్ర అవమానంతో సమాజంలో తలెత్తుకోలేకపోతున్న రాజేష్ తిరిగి జైలుకు వెళ్లాల్సి వస్తుందనే మానసిక ఒత్తిడికి గురవుతున్నాడని తెలిపారు. ఈ విషయమై ఒకసారి మానసిక వైద్యుడిని కలిసి చికిత్స కూడా పొందినట్టు తెలిపారు.

రైస్‌మిల్లుపై విజిలెన్స్ దాడులు

అక్రమంగా నిల్వ ఉంచిన 265 క్వింటాళ్ళ బియ్యం, 350క్వింటాళ్ళ ధాన్యం సీజ్

చీరాల, జనవరి 5 : మండల పరిధిలోని ఈపూరుపాలెం శ్రీలక్ష్మిరైస్‌మిల్లుపై విజిలెన్స్ డీఎస్పీ సుప్రజ, ఇతర అధికారుల బృందం గురువారం అర్ధరాత్రి నుండి ఆకస్మికంగా దాడులు నిర్వహించింది. రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారనే సమాచారంతో వారు ఈ దాడులు నిర్వహించినట్లు విజిలెన్స్ డీఎస్పీ సుప్రజ తెలిపారు. తమ తనిఖీలలో ప్రజా పంపిణీకి సంబంధించిన ఖాళీ బియ్యం గోతాలు తాము గుర్తించినట్లు తెలిపారు. దీంతోపాటు మిల్లులో అనధికారికంగా నిల్వ ఉంచిన 265క్వింటాళ్ళ బియ్యం, 350క్వింటాళ్ళ ధాన్యంను గుర్తించారు. లెక్కల్లో లేని నిల్వలు కావడంతో వాటిని సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. డీఎస్పీ వెంట విజిలెన్స్ సీఐ అజయ్‌కుమార్, ఎస్ఐ మహ్మద్‌జానీ, వి.భూషణం, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ కృష్ణారావు, విజిలెన్స్ తహసీల్దార్ పాల్ తదితరులు ఉన్నారు.



రైస్‌మిల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ డీఎస్పీ సుప్రజ, ఇతర అధికారులు

గిద్దలూరు



మౌజన్ హత్యకు నిరసనగా ర్యాలీ

కంభం, జనవరి 5: రాజమండ్రిలోని మసీదులో మౌజన్ హత్యకు నిరసనగా శుక్రవారం కంభం పట్టణ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మానవత్వం కోరే, శాంతిని ప్రబోధించే ప్రతి మతం వారు ఈ హత్యను తీవ్రంగా ఖండించాలన్నారు. హంతకుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

సంక్షిప్తం

పాపినేనిపల్లెలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ఆటగాళ్లను పరిచయం చేసుకుంటున్న ఎస్సై

అర్థవీడు(బేస్తవారపేట), జనవరి 5: శ్రీఅవధూత రామయోగి తాత స్వాముల వారి తిరునాళ్ళ సందర్భంగా గురువారం క్రికెట్ టోర్నమెంటును ఎస్సై కోటయ్య ప్రారంభించారు. మాగుటూరు, పిటికాయగుళ్ళ జట్లు తొలిరోజు పోటీపడ్డాయి. కంభం, మోహిద్దీన్‌పురం, బొల్లుపల్లె, బీసీ కాలనీ జట్లు శుక్రవారం టోర్నమెంట్‌లో పాల్గొన్నాయి.

జన్మభూమి సభల షెడ్యూల్‌లో మార్పు

రాచర్ల, జనవరి 5: జన్మభూమి మా ఊరు షెడ్యూలులో మార్పు చేసినట్లు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తేదీ గౌతవరం, కాలువపల్లిలో జరగాల్సి ఉండగా రద్దు చేసి అదే 8వ తేదీన ఆకవీడు గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి హాజరవుతారని, అధికారులు, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని వారు పేర్కొన్నారు.

విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

రాచర్ల, జనవరి 5: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని స్థానిక ఎస్‌ఐ యం.నాగశ్రీను అన్నారు. రాచర్లలోని మోడల్ పాఠశాల వద్ద శుక్రవారం సంక్రాంతి పండుగ సందర్భంగా స్పందన ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పేర్ల పరమేశ్వర్ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ఎస్‌ఐ ప్రారంభించారు. కులమతాలకు అతీతంగా సంక్రాంతి పండుగ రోజు క్రీడలు నిర్వహించడం అందరికీ ఉత్సాహాన్ని ఇస్తుందని ఎస్‌ఐ అన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై నాగశ్రీను

టీడీపీతోనే మహిళల అభివృద్ధి

8 ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవి 8 ఊరూరా జన్మభూమి గ్రామసభలు 8 హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

రాచర్ల, జనవరి 5: టీడీపీతోనే మహిళల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ రెడ్డి లక్ష్మీ దేవి అన్నారు. మండలంలోని పాలకవీడులో జరిగిన జన్మభూమి సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ నెలకు రూ.10 వేలు ఆదాయం ఉండేలా ముఖ్యమంత్రి ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కిందని ఎంపీపీ అన్నారు. అనుమలవీడు వైద్యశిబ్బంది వైఆర్.రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్‌లను నిర్వహించారు. అనంతరం 14 మందికి కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేయగా వడ్డీ లేని రుణాలు మహిళలకు అందజేశారు. 121 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందచేశారు. మండలంలో దుల్హన్ పథకం కింద అనేక మంది దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క ముస్లింలకు దుల్హన్ పథకం కింద నిధులు మంజూరు కాలేదని మాజీ కోఆప్షన్ మెంబర్ అధికారులకు ఫిర్యాదు చేశారు. సాయంత్రం సమయంలో ఆర్టీసీ బస్సును గిద్దలూరు నుంచి సంగపేటకు నడపాలని విద్యార్థులు కోరారు. పాలకవీడు, గంగంపల్లి చెరువులలో నీరు ఉన్నా అక్రమంగా కొంతమంది రైతులు మోటార్ల ద్వారా నీటిని దొంగిలించి అటు పొలాలకు, ఇటు ట్యాంకర్లతో అమ్మకాలు జరుపుకుంటున్నారని గ్రామానికి చెందిన ప్రజలు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జి.నాగేశ్వరరావు, తహసీల్దార్ కె.ఎలిజబెత్‌రాణి, జడ్పీటీసీ బద్దీటి నాగరత్నం, ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి, సర్పంచి పోతెపోగు కిరణ్‌కుమార్, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు సూరా పాండురంగారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గంగుల పోలురాజు, హౌసింగ్ ఏఈ షేక్ ఖదీర్‌భాషా, వ్యవసాయ శాఖాధికారి షేక్ మహబూబ్‌భాషా పాల్గొన్నారు.



బీమా పత్రాలు అందజేస్తున్న ఖాదర్ భాషా

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

గిద్దలూరు టౌన్, జనవరి 5: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పట్టణ స్పెషల్ ఆఫీసర్, డీఎఫ్‌వో షేక్ ఖాదర్‌భాషా అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 4వ వార్డు, మజరా గ్రామమైన చట్రెడ్డిపల్లిలో జరిగిన జన్మభూమిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖాదర్‌భాషా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలలో వెలుగు నిండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా, బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి సభలు

కొమరోలు, జనవరి 5: ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మండల జన్మభూమి కమిటీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ వి.వి.రాఘవరెడ్డి తెలిపారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ముక్తాపురం, పుల్లారెడ్డిపల్లె పంచాయతీల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఆయా గ్రామసర్పంచులు లక్ష్మీదేవి, రాధ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. వి.వి.రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసయ్య, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏవోఆర్ ప్రసాద్, ఎంఈవో వెంకటేశ్వర్లు, వెలుగు ఏపీఎం శ్రీరామ్, ఏపీవో పుష్పారాణి పాల్గొన్నారు.



రుణపత్రాలను అందజేస్తున్న ఎంపీపీ



సరుకులు పంపిణీ చేస్తున్న ఆర్డీవో

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కంభం, జనవరి 5: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ఉద్దేశమని ఎంపీడీవో గాలెయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని దర్గా, నర్సిరెడ్డిపల్లి గ్రామాలలో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. దర్గా, నర్సిరెడ్డిపల్లిలో అర్హులైన వారికి రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉషారాణి, హౌసింగ్ ఏఈ సురేష్, వ్యవసాయాధికారి మీరయ్య, విద్యుత్ ఏఈ మాదా శ్రీనివాసులు పాల్గొన్నారు.

అభివృద్ధికే సంక్షేమ పథకాలు

బేస్తవారపేట, జనవరి 5: ప్రభుత్వం పేద ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అమలు చేసి వారి అభివృద్ధికి తోడ్పడుతుందని మార్కాపురం ఆర్డీవో పెంచల కిశోర్ అన్నారు. మండలంలోని యం.పి.చెరువు, అక్కపల్లెలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్హులకు పింఛన్లు రేషన్‌కార్డులు, పట్టాదారు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, తహసీల్దార్ కె.నాగేశ్వరరావు, కొండా వెంకటరెడ్డి, ఎంపీడీవో యం.దస్తగిరి పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాది వెంకటసుబ్బయ్య మృతి



గిద్దలూరు, జనవరి 5: సీనియర్ న్యాయవాది వాకిచెర్ల వెంకటసుబ్బయ్య(71) శనివారం ఉదయం పట్టణంలోని తన నివాస గృహంలో గుండెపోటుతో మృతిచెందారు. సివిల్, క్రిమినల్ కేసులను వాదించడంలో దిట్టగా పేరొందిన వెంకటసుబ్బయ్య మృతి పట్ల స్థానిక బార్ అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జూనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరనాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శంకర్‌నాయక్, లోక్‌అదాలత్ సభ్యులు వెంకటసుబ్బయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. శనివారం జరగాల్సిన న్యాయవిజ్ఞాన సదస్సును రద్దు చేశారు. మాజీ సర్పంచి దప్పిలి విజయభాస్కర్‌రెడ్డి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు వెంకటసుబ్బయ్యకు ఘనంగా నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

ఎమ్మెల్యేకి కాపు నాయకుల కృతజ్ఞతలు

కంభం, జనవరి 5: నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కాపు కల్యాణ మండపాల నిర్మాణాలకు రూ.80 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి కాపుసంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయనను కలసి పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆల్‌ఇండియా కాపు పెడరేషన్ ఉద్యోగసంఘ ఉపాధ్యక్షుడు పులి వెంకట విజయభాస్కర్ మాట్లాడుతూ కాపుల అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడారు. కంభంలో కల్యాణ మండపానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవాసంఘం కార్యదర్శి పార్శ్య శంకర్, తోట శ్రీనివాసులు, సాగర్ పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు మహోత్సవం



కొమరోలు, జనవరి 5: కొమరోలులో అలహజ్ హజరత్ సయ్యద్ మహబూబ్‌సుభాని అబ్దుల్‌ఖాదర్ జిలాని స్వాముల దర్గా ఉరుసు, గంధం మహోత్సవాలు శుక్రవారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముస్లింలు పెద్ద ఎత్తున దర్గా వద్ద స్వాముల వారికి కాయకర్పూరం సమర్పించి శ్రద్ధతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరోలు సర్పంచి అబ్దుల్‌ఖాదర్, వైస్ ఎంపీపీ చిన్నఆంజనేయులు, సొసైటీ అధ్యక్షుడు ఎదురు శ్రీనివాసరెడ్డి, పులకుర్తి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి సంజీవరెడ్డి, చలిచీమల శ్రీనివాసచౌదరి, నబి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు మంజూరు

కొమరోలు, జనవరి 5: చంద్రన్న బీమా పథకంలో నమోదైన సభ్యుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు మంజూరైనట్లు ఏపీఎం పసుపులేటి శ్రీరామ్ తెలిపారు. మండలంలో 1771 మంది విద్యార్థులకు రూ.21,25,200 మంజూరయ్యాయని ఏపీఎం తెలిపారు. 9, 10వ తరగతి ఇంటర్ మరియు ఐటీఐ విద్యార్థులకు ఒక ఇంట్లో గరిష్ఠంగా ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి రూ.1200 వంతున స్కాలర్‌షిప్‌లు మంజూరయ్యాయన్నారు.

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- హలో
శ్రీనివాస	- హేయ్ పిల్లగాడా
వెంకటేశ్వర	- ఎంసీఏ
నటరాజ్	- ఖాకీ

యాదవుల అభివృద్ధి పట్టని ప్రభుత్వాలు

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు రామారావు



మాట్లాడుతున్న యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు రామారావు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 5: యాదవుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నాయని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బొట్లా రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కఠారి శంకర్‌లు ఆరోపించారు. స్థానిక సంఘ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలను అనేక పర్యాయాలు ప్రభుత్వం, ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్ళిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఈనెల 7వ తేదీన అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లాలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పీఎం కొండయ్య, పీకే రావులు పాల్గొంటారన్నారు. జిల్లాలో మహాసభ ప్రతినిధులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మహాసభ నాయకులు తానికొండ సురేష్, మట్టె రాఘవరావు, కఠారి ప్రసాద్, కిలారి శ్రీనివాస్, చావలి రామాంజనేయులు, పెయ్యల బాలకృష్ణ, కఠారి సంజీవి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు

ఎన్‌యస్ విద్యార్థి ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ఛైర్మన్ చంద్రమౌళి

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 5: స్థానిక యన్‌యస్ హార్టికల్చర్ కళాశాల విద్యార్థి జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ నాదెళ్ళ చంద్రమౌళి శుక్రవారం ఎంపికైన విద్యార్థి డి.వరవినోద్‌ను అభినందించి మాట్లాడుతూ తమ విద్యార్థి బెంగుళూరులో ఫిబ్రవరి 3న జరిగే వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు డాక్టర్ వైయస్ఆర్ ఉద్యాన యూనివర్శిటి తరుపున ఎంపికయ్యారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుబ్బిరెడ్డి, ఆర్. శ్రీనివాసులు, డీన్ యు. శ్రీనివాసరావు, పీడీ అశోక్ నాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం ముట్టడి

ఎస్సీ వర్గీకరణకి ఎమ్మార్పీఎస్ డిమాండ్



ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 5: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి బి.నరసింహులు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోరుకున్న సామాజిక న్యాయం అందిస్తామని ప్రకటించిదని గుర్తు చేశారు. అయితే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు గడుస్తున్నా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు అంబేద్కర్ భవన్ నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు బీజేపీ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బీజేపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్మారావు, ఎం.మస్తాన్, చిరంజీవి, నరసయ్య, కృష్టాఫర్, టి.ఆనంద్, కొమ్ము సుజన్, చంద్ర, తిరుమలరావు, పి.గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కళాసంస్థలకు ఆర్థిక సహకారం

- వృద్ధ కళాకారులకు పింఛన్లు మంజూరు
- రాష్ట్ర భాష, సాంస్కృతిక శాఖ సంచాలకులు విజయ భాస్కర్

ఒంగోలు కల్చరల్, జనవరి 5: జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే కళాసంస్థలకు ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు రాష్ట్ర తెలుగుభాష, సాంస్కృతిక శాఖ సంచాలకులు విజయభాస్కర్ హామీ ఇచ్చారు. ప్రకాశం జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన పలువురు కళాకారులు శుక్రవారం విజయవాడలో ఆయనను కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిలిపివేసిన వృద్ధ కళాకారుల పింఛన్లను తక్షణమే పునరుద్ధరిస్తామన్నారు. ఆయా సంస్థలు సాంస్కృతిక శాఖ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో అర్హులైన కళాకారులు దరఖాస్తులు చేసుకుంటే వారికి పింఛన్లు మంజూరు చేసేందుకు కృషిచేస్తామని విజయభాస్కర్ హామీ ఇచ్చినట్లు రంగభూమి కళాకారుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బేతంశెట్టి హరిబాబు, అంగలకుర్తి ప్రసాద్‌లు తెలిపారు. ఇందుకోసం కళాకారులు ఒంగోలు సీవీఎన్ రీడింగు రూములోని తమ కార్యాలయంలో సంప్రదిస్తే తగిన సహకారాన్ని అందజేస్తామన్నారు.

అంబేద్కర్-పూలే అవార్డులకు

దరఖాస్తు చేసుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 5: అంబేద్కర్-పూలే ఆశయ సాధన కోసం పనిచేసిన వారికి స్మారక అవార్డులను అందజేయనున్నట్లు డీబీఎం ఎడ్యుకేషనల్ ట్రస్టు ఛైర్మన్ ధర్నాశి చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ సేవకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, దళిత జనోద్ధరణకు పనిచేసిన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 7095091228 నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధురాలి మృతి

ఒంగోలు క్రైం, జనవరి 5: శుక్రవారం టంగుటూరు రైల్వే స్టేషన్‌లో రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందింది. 65 ఏళ్ళ వయసున్న వృద్ధురాలు మూడో నంబరు ఫ్లాట్‌ఫార్మ్ నుంచి ఒకటో నంబరు ఫ్లాట్‌ఫార్మ్‌కి వెళ్లే క్రమంలో రైలు ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. రోజ్‌కలర్ శారీ, బ్లూ కలర్ జాకెట్‌ను ధరించి ఉంది. ఆమె మెడలో ఎరుపు రంగు తాడుతో ఆంజనేయస్వామి వెండి లాకెట్టు ఉంది. మృతురాలి వివరాలు తెలియాల్సి ఉందని జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ ఎంజే కిషోర్‌బాబు తెలిపారు. మృతదేహాన్ని రిమ్స్ ఆసుపత్రికి చేర్చి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జయరామ్

ఒంగోలు నగరం, జనవరి 5: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతున్న ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఇతర రుణాల కోసం దళారులను నమ్మి మోసపోవద్దని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జయరామ్ అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత ఉన్న వారికి రుణాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎన్ఎస్ఎఫ్‌డీసీ, వల్నరబుల్ గ్రూపు రుణాలను అందజేసేందుకు ఇప్పటికే ఇంటర్వ్యూలు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. జీవో నంబర్ 25 ప్రకారం ఉపకుల నిష్పత్తి, మహిళలు, వికలాంగుల కోటా మేరకు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ప్రస్తుతం అర్హుల ఎంపిక కసరత్తు జరుగుతుందన్నారు. త్వరలోనే ఎంపికైన వారి జాబితాను ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

గిరిజన శంఖారావాన్ని జయప్రదం చేయాలి

గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసరావు



కరపత్రాలు విడుదల చేస్తున్న గిరిజన సంఘం నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 5: బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 29న గుంటూరులో గిరిజన మహాశంఖారావం నిర్వహించనున్నట్లు గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం శంఖారావం కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి పాటుపడాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ముడావత్ విష్ణునాయక్ మాట్లాడుతూ గిరిజనులకు అందాల్సిన రాజ్యాంగ పరమైన రిజర్వేషన్లను ఇతర కులాలకు కట్టబెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈనెల 29న జరిగే శంఖారావాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రాపూరి కొండయ్య, రాపూరి చెంచయ్య, కామయ్య, యాకసిరి అంజిబాబు, జాలయ్య, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణి మృతి కేసులో నిందితుల అరెస్ట్

చీరాల, జనవరి 5: చినగంజాం మండలం కడవకుదురుకు చెందిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ వెంకటేష్ భార్య మంజువైష్ణవి(22) అనుమానాస్పద మృతి కేసులో నిందితులను కడవకుదురులో శుక్రవారం చినగంజాం ఎస్ఐ సురేష్ అరెస్టు చేశారు. చీరాల డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డీఎస్పీ ప్రేమ్‌కాజల్ వివరాలు వెల్లడించారు. ఒంగోలు సత్యనారాయణపురంకు చెందిన పాపిన సుబ్బారావు, పద్మల కుమార్తె మంజు వైష్ణవిని కడవకుదురుకు చెందిన సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ వెంకటేష్ మంజు వైష్ణవిని 2016 మే 26న ప్రేమ వివాహం చేసుకున్నాడు. అదనపు కట్నం కోసం వెంకటేష్ కుటుంబసభ్యులు తరచూ వేధించేవారు. ఈ క్రమంలో గత శనివారం ఐదు నెలల గర్భిణీ అయిన మంజువైష్ణవి అనుమానాస్పదస్థితిలో మృతి చెందింది. వెంకటేష్ తల్లి రమాదేవి తన కోడలు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని పోలీసులకు తెలిపింది. అయితే స్థానికులు వైష్ణవి, వెంకటేష్‌లు గొడవపడ్డారని పోలీసుల విచారణలోతెలిపారు. దర్యాప్తు చేసిన పోలీసులు శుక్రవారం నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

రెండు మోటారు సైకిళ్ళు ఢీ

ఒంగోలు క్రైం, జనవరి 5: కొత్తపట్నం వెళ్ళే రోడ్డులో ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న రెండు మోటారు సైకిళ్ళు ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఇద్దరూ అపస్మారక స్థితిలో ఉండడంతో వారి వివరాలు తెలియాల్సి ఉంది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6,8,9




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగువుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పోలవరం ప్రాజెక్టుకు బీజేపీ, టీడీపీ రాహుకేతువులు

- **కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు తులసీరెడ్డి**



మాట్లాడుతున్న తులసీరెడ్డి

ఒంగోలు క్రైం, జనవరి 5 : రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు బారతీయ జనతాపార్టీ, తెలుగుదేశం పార్టీలు రాహుకేతువులుగా మారాయని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు ఎన్.తులసీరెడ్డి ఎద్దేవ చేశారు. ఒంగోలులోని డీసీసీ కార్యాల యంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. సీమాంధ్రకు ప్రకృతి ప్రసాది అయిన పోలవరం ప్రాజక్టు నిర్మాణంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆటలు ఆడుతున్నాయని విమర్శించారు. ఇప్పటికీ పోలవరం విషయంలో అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కి చందంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తున్నాయని ఎద్దేవ చేశారు. పోలవరం ప్రాజక్టు జాతీయ ప్రాజెక్టుగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రాజెక్టు నిర్మాణం పనులు 52 శాతం పూర్తయ్యాయని వీటిలో 32 శాతం కాంగ్రెస్‌పార్టీ హయాంలో జరిగినవేనని తెలిపారు. మూడున్నర ఏళ్ళలో తెలుగుదేశం ప్రభుత్వం 19 శాతం నిర్మాణ పనులు మాత్రమే పూర్తి చేసిన విషయాన్ని వివరించారు. ఆ పనులు కూడా కేంద్ర బడ్జెట్ నిధులతోనే నిర్వహించారని తెలిపారు. కమిషన్ కోసం చంద్రబాబు నాయుడు తానే ప్రాజెక్టును పూర్తి చేస్తానని బాకా ఊదుతున్నారని ధ్వజమెత్తారు. 2019 నాటికి ప్రాజక్టు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్‌పార్టీ మహాపాదయాత్ర చేపట్టిందని అన్నారు. రాష్ట్రంపై ఎలాంటి భారం పడకుండా కేంద్ర నిధులతోనే ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా, నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి, నాయకులు వేమా శ్రీనివాసరావు, చంద్రశేఖర్ యాదవ్, శ్రీపతి ప్రకాష్, రాజగోపాల్‌రెడ్డి, ఎస్.కె. సైదా, గాదె లక్ష్మారెడ్డి, యాదాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వినోదరాయునిపాలెంలో జన్మభూమి సభ రసాభాస

- **సభను అడ్డుకున్న రైతులు**

టెంట్లు పీకేసి చెల్లా చెదురుచేసి నిరసన

నాగులుప్పలపాడు, జనవరి 5 : వినోదరాయుని పాలెం జన్మభూమి సభ శుక్రవారం రసాభాసగా మారింది. గత ఆరు సంవత్సాలు పైబడి జన్మకో పేరుతో ఈ ప్రాంత భూముల క్రయవిక్రయాలు నిలిపివే యడం రెవెన్యూ కార్యాలయంలో ఏఒక్క పని జరగకపోవడం ఆగ్రామ రైతుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. గత నాలుగు నెలల క్రితం జన్‌కో రద్దు చేస్తూ ప్రభుత్వం జీవో ఇచ్చి ఈప్రాంత రైతుల భూములు యథావిధిగా క్రయవిక్రయాలు జరుపుకోవచ్చని తెలిపినప్పటికి తహసీల్దార్, స్థానిక వీఆర్వో ఇద్దరు తమ భూములను ఆన్‌లైన్ చేయకపోవడం, పాస్‌పుస్తకాలు ఇవ్వకపోవడం తదితర రెవెన్యూ సమస్యలపై తీవ్ర అలసత్వం నెలకొనడంతో రెవెన్యూ అధికారులను నిరసిస్తూ గ్రామంలో జరిగే సభను ప్రారంభంలోనే ఆడ్డుకున్నారు. ఎంపీడీవో కవితాచౌదరి ఆధ్వర్యంలో ఉద యం 10 గంటలకే సభ ప్రారంభం కాగా అప్పటికే ఆక్కడికి సర్పంచ్ తోటశ్రీనివాసరావు, నడిపినేని శేషగిరి, నారాయణ, ఏడుకొండలు సభ వద్దకు చేరుకొని మాగ్రామ సమస్యలు తీర్చకుండా సభ జరగనివ్వ బోమంటూ సభాస్థలంలో వేసిన టెంట్లు పీకేసి నిరస ను తెలిపారు. గ్రామంలో 300 మంది రైతులు తమ సమస్యలు పరిష్కరించాలని నెలల తరబడి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలేదని, ఆ భూములుకు రుణమాఫీ అర్హత పొందినా ఆన్‌లైన్‌లో పేరు ఉంటేనే రెండవ విడత, మూడవ విడత నగదు తీసుకొనేందుకు అర్హులు అవుతారని రైతులను వెనక్కు తిప్పి పంపడంతో తీవ్ర నిరాశకు గురైన రైతులు ఒక్కసారిగా తమ ఆగ్రహాన్ని జన్మభూమి సభపై చూపారు. ప్రభుత్వ కార్యక్రమం జరగనివ్వండని ఎంపీడీవో కోరినా ఫలితంలేకుండా పోయింది. సమాచారం అందుకున్న ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి గ్రామానికి చేరుకున్నారు. రైతులతో మాట్లాడి తమ సమస్యను తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడించి, భూసమస్యలను త్వరగా పరిష్కరి స్తామని హామీ తీసుకొని రైతులు నిరసనను విరమించారు. 10 గంటలనుండి 2గంటల వరకు సభ నిలిచి పోయింది. అనంతరం అధికారులతో ఎంపీపీ మాట్లాడి జన్మభూమి సభను సజావుగా జరిపించారు.



సభను అడ్డుకుంటున్న రైతులు



టెంట్ పీకి పారేసిన దృశ్యం



రైతులతో చర్చిస్తున్న ఎంపీపీ వీరయ్య

రెవెన్యూ అధికారుల లీలలు

- **'డొంకభూమి ఆన్‌లైన్' కథనంపై కదిలిన యంత్రాంగం**
- **నివేదిక కోరిన ఆర్డీఓ**

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సంతనూతలపాడు, జనవరి 5: కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని అప్పనంగా సొమ్ము చేసుకోవాలనే కబ్జాదారుల యత్నానికి రెవెన్యూ అధికారులు వంత పాడినట్లు తెలుస్తోంది. పి.గుడిపాడు సర్వే నంబరు 12,16లో 4.52 ఎకరాలను ఆన్‌లైన్ చేయించిన వ్యవహారంపై 'డొంకభూమి ఆన్‌లైన్' శీర్షికన ఆంధ్రజ్యోతి మినీలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి ఉన్నతా ధికారులు స్పందించారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సంతనూతలపాడు మండల తహసిల్దార్ నీలంకంఠేశ్వరరావును ఒంగోలు ఆర్డీఓ కె.శ్రీనివాసరావు ఆదేశించారు. తీగలాగితే డొంకంతా కదిలినట్లు డొంక భూమి వ్యవహారం ఆన్‌లైన్ విషయంలో చోటు చేసుకున్న లోగుట్టు వ్యవహారం ఒక్కొక్కటిగా బయటకు వస్తోంది.

మండలంలో కొంతమంది చోటా నాయకులు డొంక భూమిని అన్యా క్రాంతం చేసేందుకు యత్నించారు. అందులో భాగంగా చీమకుర్తి మండల తహసీల్దార్ ఇన్‌చార్జిగా వ్యవహరించిన సమయంలో ఆప్రయత్నానికి పదును పెట్టారు. అయితే అత్యంత తెలివితేటలు ప్రదర్శించారు. నూతనంగా మండల తహసీల్దార్‌గా నీలకంఠేశ్వరరావు నవంబరు 16న బాధ్యతలు చేపట్టారు. 23వ తేదీన ఆయ నకు డిజిటల్ కీ ఇచ్చారు. నవంబరు 16నే ఈ భూమి అన్‌లైన్ కావడం గమనార్హం. అప్పటికి డిజిటల్ కీ ఇన్‌చార్జి మండల తహసీల్దార్‌గా వ్యవహరిస్తున్న చీమకుర్తి మండల తహసీల్దార్ వద్దే ఉంది. అంతేకాకుండా 1-బీ రికార్డుల్లో సైతం మాలపాటి అంజమ్మ పేరును నమోదు చేశారు. ఈ మొత్తం వ్యవహారం చీమకుర్తి మండల కార్యా లయంలో నుంచే జరిగిందని అధికారులు ఒక అంచనాకు వచ్చినట్లు సమాచారం. ఆ భూమి ఆన్‌లైన్ చేసినందుకు రూ.10 నుంచి రూ.20లక్షలు చేతులు మారాయని ప్రచారం జరుగుతోంది. ఇంకా లోతుగా విచారణ చేస్తే ఈ వ్యవహారంలో ఎవరెవరు భాగస్వాములు ఉన్నారనే అంశం బట్ట బయలవుతోంది.

మండల తహసీల్దార్ నీలకం ఠేశ్వరరావు ఎలాంటి ఒత్తిళ్లకు తలవొగ్గకుండా భూభా గోతాన్ని బయటకు తీస్తే ప్రభుత్వ ఆస్తులను కాపాడిన వారు అవుతారు. లేకుంటే తిలాపాపం తలాపిడికెడు చందంగా ఆక్రమాలలో విచారణ చేసిన ఆధికారులు కూడా భాగాస్వాములు ఆయ్యే అవకాశం ఉంది.

31బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

యద్దనపూడి, జనవరి 5 : ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా తరలిపోతున్న 31బస్తాల రేషన్‌బియ్యాన్ని పోలూరు వద్ద స్వాధీనం చేసుకున్నట్లు యద్దనపూడి ఎస్ఐ నాగేశ్వరావు తెలిపారు. వాహనాలు తనిఖీ చేస్తుండగా యద్దనపూడి నుండి పర్చూరు వెళ్తున్న లారీని తనిఖీ చేయగా అందులో 31బస్తాల బియ్యం ఉన్నాయని చెప్పారు. లారీని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మోటారుసైక్లిస్టుకు తీవ్ర గాయాలు

ఎర్రగొండపాలెం : మోటారు సైకి ల్ అదుపుతప్పి పడి గంగుపల్లికి చెందిన బెజవాడ రాజారావుకు తీవ్రగా యాలయ్యాయి. ఈ సంఘటన నర సాయపాలెం బస్‌స్టాప్ వద్ద హైవేపై శుక్రవారం సాయంత్రం జరిగింది. అతడిని ఎర్రగొండపాలెం వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం నరస రావుపేటకు తీసుకెళ్లారు.


ద్వితీయ బహుమతి సాధించిన భారతి ముగ్గు


బంతిపూలతో అందంగా అలంకరించిన ముగ్గు


పోటీలో పాల్గొన్న మహిళలు


ముగ్గు వేస్తున్న అమ్మకు చిన్నారి సాయం


రంగవల్లులు అద్దుకున్న ఓ ముగ్గు


ప్రారంభ సభలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

ముగ్గులు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
- ఇంకొల్లులో ఏలూరి ఛారిటబుల్ ట్రస్టు, ఏబీఎన్ ఆంధ్రజ్యోతిల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు
- అధికసంఖ్యలో హాజరైన మహిళలు
- విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రత్యేక గిఫ్టులు



ఎమ్మెల్యే ఏలూరి నుంచి ద్వితీయ, తృతీయ బహుమతులను అందుకుంటున్న భారతి, కె.సుజాత, పక్కన ఆంధ్రజ్యోతి బీఎం ఐవీ.సుబ్బారావు తదితరులు

ఇంకొల్లు (చీరాల), జనవరి 5 : ముగ్గులు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, ఏలూరి ఛారిటబుల్‌ట్రస్ట్, టాటా జెమినీ టీ, గోల్డ్‌డ్రాప్, డిగ్‌సెల్, అమృతబిందు, అమృతరత్నల సంయుక్త ఆధ్వర్యంలో ముత్యాలముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. శుక్రవారం ఇంకొల్లు జడ్పీహైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ కోనూరి శ్రీనివాసరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ ఐవీ.సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిలదీసేతత్వం ఆంధ్రజ్యోతి సొంతమన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న వ్యక్తి ఏబీఎన్, ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ అని, జర్నలిజంలో తనకున్న అపార అనుభవంతో సమాజహితం కోసం అంకితభావంతో పనిచేస్తూ సంస్కృతి, సంప్రదాయాలకు దర్పణం పట్టే ముగ్గుల పోటీలను నిర్వహించటం అభినందనీయమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమంలో తాను భాగస్వామి కావటం ఆనందంగా ఉందని, భవిష్యత్‌లో తనవంతు సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు. మహిళలు, విద్యార్థినులు తమ రంగువల్లులను స్ఫూర్తిదాయకంగా దిద్దారని కొనియాడారు.

అనంతరం సభాధ్యక్షుడు ఐవీ.సుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి దినపత్రిక, ఏబీఎన్ ఛానల్ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజల పక్షాన నిలుస్తున్నాయన్నారు. ఆంధ్రజ్యోతి పాఠకులు కాని వారు ఒకవారం పాటు తమ పత్రికను చదివి నచ్చితే పాఠకులుగా మారాలని కోరారు. ఈ పోటీల్లో స్థానికంగా గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామన్నారు. ఆంధ్రాతో పాటు చెన్నై, బెంగళూరులలో కూడా ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఇంకొల్లులో ఆంధ్రజ్యోతి సర్క్యులేషన్ మొదటి స్థానంలో ఉందని, అందుకు స్థానిక ఏజెంట్ గఫార్ కృషిని సభాముఖంగా ప్రశంసించారు. ఎమ్మెల్యే ఏలూరి కూడా ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. కాగా ఉపాధ్యాయినులు గిరిజాకుమారి, ఎం.నాగేశ్వరమ్మలు ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి నల్లూరి సుబ్బారావు, ఇంకొల్లు మండల టీడీపీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, జడ్పీటీసీ వెంకట్రావు, పర్చూరు మాజీ ఏఎంసీ చైర్మన్‌యార్లగడ్డ అక్కయ్యచౌదరి, గ్రామ సర్పంచ్ తానికొండ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ వీరగంధం ఆంజనేయులు, మాజీ సర్పంచ్ డాక్టర్ శ్యాంసుందర్, ఇంకొల్లు సీఐ శేషగిరిరావు, వైస్‌ఎంపీపీ మోహన్‌రావు, ఎంఈవో జయరాజ్, హరిబాబు, హెచ్‌ఎం దానయ్య, ప్రసాద్, క్రాంతి కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





విజేతలకు బహుమతుల ప్రదానం

ముత్యాల ముగ్గుల పోటీలకు జిల్లా న లుమూలల నుంచి అధికసంఖ్యలో మహిళలు హాజరయ్యారు. అద్భుతమైన రంగవల్లులు తీర్చిదిద్దారు. చీమకుర్తికి చెందిన కె.విజయలక్ష్మికి మొదటి బహుమతి ఫ్రిజ్, అద్దంకికి చెందిన భారతికి రెండవ బహుమతిగా ఎల్‌ఈడీ టీవీ, అద్దంకికి చెందిన కె.సుజాతకు మూడవబహుమతి గా గ్రైండర్‌లను ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా అందజేశారు. అలాగే గిద్దలూరుకు చెందిన సురేఖకు, ఇంకొల్లుకు చెందిన బి.ఉమాదేవికి మిక్సీలు ఎమ్మెల్యే ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. వారితోపాటు కె.రజనికుమారి, ఎ.కోటేశ్వరమ్మ, ఎ.పద్మావతి, ఎం.సుభాషిణి, మం డవ సుశీలలకు ఒకొక్కరికి రూ.2వేలు చొప్పున రూ.10 వేలు నగదు బహుమతు లు అందజేశారు. మొదటి 10మందికే కా క పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రో త్సాహక బహుమతులు ప్రదానం చేశా రు. మొత్తం 154మంది మహిళలు, విద్యార్థినులు ఈ పోటీలలో పాల్గొన్నారు.



కలా..నిజమా అన్నట్లుగా ఉంది..


ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి రావటం ఎంతో ఆనందంగా ఉంది. ఆ ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. కలా..నిజమా అన్నట్లు ఉంది. పోటీలను నిర్వహించిన ఏలూరి ఛారిటబుల్‌ట్రస్టు, ఏబీఎన్‌ఆంధ్రజ్యోతి వారికి కృతజ్ఞతలు. నా ముగ్గుకు రాష్ట్రస్థాయిలో కూడా అర్హత సాధించి ముందుండాలని కోరుకుంటున్నా.

- కె.విజయకుమారి, ప్రథమ బహుమతి, చీమకుర్తి

ఎంతో ఆనందంగా ఉంది


సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలలో రెండవ బహుమతి రావటం ఆనందంగా ఉంది. నైపుణ్యం వెలికి తీసేందుకు ఈ పోటీలు దోహద పడుతున్నాయి. పోటీలు నిర్వహించిన ఏలూరి ఛారిటబుల్‌ట్రస్ట్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వారికి ధన్యవాదాలు. భవిష్యత్‌లో స్టేట్‌ఫస్ట్ సాధించాలని భావిస్తున్నా.

- భారతి, ద్వితీయబహుమతి, అద్దంకి

కష్టపడి వచ్చినందుకు ఫలితం దక్కింది


కష్టపడి వచ్చినందుకు ఫలితం దక్కింది. తొమ్మిదినెలల బాబును వదిలిపెట్టి రంగవల్లులపై ఉన్న ఆసక్తితో మావారి సహకారంతో పోటీలో పాల్గొన్నా. చాలా హ్యాపీగా ఉంది. భవిష్యత్‌లో మొదటి బహుమతి సాధించేందుకు మరింతగా కృషి చేస్తా. నిర్వాహకులకు కృతజ్ఞతలు.

- కె.సుజాత, తృతీయ బహుమతి, అద్దంకి


తృతీయ బహుమతి సాధించిన కె.సుజాత ముగ్గు


ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి



ముగ్గులకు మార్కులు వేస్తున్న న్యాయనిర్ణేతలు


విద్యార్థినికి గిఫ్ట్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి


కన్సలేషన్ బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి


ముగ్గుల పోటీలకు తరలివచ్చిన మహిళలు

ఆంధ్రజ్యోతిని మరువలేం


తెలుగు వారి సంప్రదాయాన్ని మర్చిపోకుండా ముగ్గులపోటీలు నిర్వహిస్తున్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతిని మర్చిపోలేం. ప్రతిఏటా ఎక్కడ ముగ్గుల పోటీలు జరిగినా నేను పాల్గొంటూనే ఉన్నాను. ఆరుపదుల వయస్సులో కూడా ఇక్కడకు వచ్చా.

- బొడ్డు అన్నపూర్ణ, ఒంగోలు

ముగ్గులంటే ఎంతో ప్రాణం


సంక్రాంతి పండుగ వచ్చిందంటే ముగ్గులు గుర్తుకు వస్తాయి. ముగ్గులంటే నాకు ప్రాణం. ఆంధ్రజ్యోతి ఎక్కడ పోటీలు పెట్టినా గెలుపు, ఓటమీ పక్కన పెట్టి ముగ్గుల వేసి వస్తా. ఈ పోటీల్లో పాల్గొనటం నాకెంతో ఆనందంగా ఉంది.

- బి.ఉమాదేవి, ఇంకొల్లు

ముగ్గులను గుర్తుచేశారు..


మర్చిపోతున్న ముగ్గులను ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయటం నాకెంతో ఆనందంగా ఉంది. చిన్నప్పుడే మా నాయనమ్మ దగ్గర ముగ్గులు వేయటం నేర్చుకున్నాను. నాకు పోటీల్లో పాల్గొనటం ఆనందంగా ఉంది.

-బి.దీప్తి, చీరాల

ఆనందంగా ఉంది


ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ఎంతో మంచి ముగ్గులను వేశారు. వాటిని చూచి ఎంతో ఆనందంగా ఉంది. నేను కూడా ఈ పోటీల్లో పాల్గొని మొదటి బహుమతిని సాధించాలని ఉంది.

- కె.మౌనిక, గంగవరం

తెల్లారింది రారండోయ్..

ఆంధ్రజ్యోతి పరిశీలన

- సమయపాలన లేని మద్యం అమ్మకాలు
- ఉదయం 5 గంటలకే తెరుస్తున్న బార్ అండ్ రెస్టారెంట్‌లు
- చోద్యం చూస్తున్న అధికారులు




మార్కాపురంలో ఉదయం ఐదు గంటలకే తెరుచుకున్న మద్యం దుకాణాలు



మార్కాపురం, జనవరి 5: మద్యం అమ్మకాలకు వేళాపాల ఉండటం లేదు. కచ్చితంగా సమయ పాలన పాటించే విధంగా దుకాణాల నిర్వహణను పరిశీలిస్తున్నామని చెబుతున్న ఎక్సైజ్ అధికారుల మాటలకు విరుద్ధంగా మార్కాపురం పట్టణంలో పలు బార్ అండ్ రెస్టారెంట్‌లు ఉదయం 5 గంటల నుంచే బార్లా తెరుచుకుంటున్నాయి. ఉదయాన్నే దొడ్డిదారులు, చిన్నపాటి షట్టర్‌లను తెరిచి మద్యం అమ్ముతున్న వ్యాపారులు 6-7 గంటల మధ్య ఏకంగా దుకాణాలను యథేచ్ఛగా తెరచి విక్రయాలు జరుపుతున్నారు. శుక్రవారం ఉదయం 5 నుంచి 7 గంటల మధ్య బార్ అండ్ రెస్టారెంట్‌లను ఆంధ్రజ్యోతి పరిశీలించినప్పుడు స్థానిక పోలీసుస్టేషన్ పక్కనే ఉన్న అప్సర బార్ అండ్ రెస్టారెంట్ చిన్నపాటి షెట్టర్‌ను తెరచి ఉదయం నుంచే మందు బాబులకు మద్యం అ మ్మటం కనిపించింది. అదే రోడ్డులోని అమృత వైన్స్ పక్కనే ఉన్న దుకాణంలో కొందరు మద్యం సేవిస్తూ కనిపించారు. అమృత వైన్స్ దుకాణం తలుపులు కొంత మేర ఎత్తి ఉంచి అవసరమైన వారికి మద్యం అమ్మటం కనిపించింది. మణి బార్ అండ్ రెస్టారెంట్, రాధాకృష్ణ బార్ అండ్ రెస్టారెంట్‌లు కూడా యథేచ్ఛగా తెరచి మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. కొందరు మందు బాబులు ఈ రెస్టారెంట్ల వెనుక మార్కెట్ సెంటర్ నుంచి లోపలికి వెళ్ళి ఉదయాన్నే మద్యం తాగుతున్నారు. పట్టణంలోని మిగిలిన పలు రెస్టారెంట్‌లు కూడా ఇదేమాదిరిగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ఈ తంతు ప్రతి రోజు జరుగుతూనే ఉన్నప్పటికి ఎక్సైజ్ శాఖ అధికారులు కాని, పోలీసు శాఖ అధికారులు కాని ఎటువంటి చర్యలకు ఉపక్రమించటం లేదు. వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం అమ్మకాలు జరపాలి. కాని నూతన ఎక్సైజ్ విధానం ద్వారా తమకు వ్యాపారాలు తగ్గినట్లు వ్యాపారులు చెప్పుకుంటూ నిబంధనలు తుంగలో తొక్కి తెల్లవారుజామున 5 నుంచి మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో కూడా పలు చోట్ల ఉదయం 7-8 గంటల నుంచి మద్యం దుకాణాలు తెరుస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

ఉదయాన్నే తెరిచివున్న మద్యం దుకాణం



చర్యలు తీసుకుంటాం

ఉదయం 10 గంటల తరువాతనే మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్‌లు తెరవాలి. పట్టణంలో తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం. సమయ పాలన పాటించని వ్యాపారులపై కాంపౌండ్ ఫీజు కింద 5 వేల రూపాయలు జరిమానా విధించటం జరుగుతుంది.

- హనుమంతరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్

డీసీసీబీ పాలక మండలి రద్దుకు యత్నం

- ఎమ్మెల్యే దామచర్లతో భేటీ అయిన మస్తానయ్య బృందం


ఒంగోలులోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఒంగోలు

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ ఎన్నిక విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలవుతుందా? లేదా? అన్న సంశయం రైతులు, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుత పాలక మండలి మొత్తాన్ని రద్దు చేసేందుకు ఉన్నతాధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రత్యేకించి సహకార శాఖ కమిషనర్ మురళి రెండ్రోజులుగా ఇదే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. డీసీసీబీ పాలక మండలి వ్యవహారం ఇటీవల కాలంలో అనేక మలుపులు తిరిగిన విషయం విదితమే. 16 మంది హైకోర్టుకు వెళ్లడం, ఎన్నికలు నిర్వహించాలని కోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. కోర్టు తీర్పునకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించాలని, తామంతా మస్తానయ్యకు మద్దతుగా ఉన్నామని ఎక్కువ మంది డైరెక్టర్‌లు పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు వివరిస్తున్నారు. అయితే ప్రభుత్వ ఆలోచన మరో విధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రత్యేకించి కమిషనర్ మురళి కూడా ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. కోర్టు తీర్పును అమలు చేయకుండా ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొందరు నాయకులు చేసిన సూచనకు అనుగుణంగా ఉన్నతాధికారులు కదిలారని అంటున్నారు.

కోర్టు తీర్పు ప్రకారం పాలక మండలికి ఎన్నికలు జరగకుండా ఉండాలంటే ఆ తీర్పు ప్రతులు అధికారికి అందకముందే పాలక మండలిని రద్దు చేయాలి. అందుకు ఉన్న అవకాశాలు ఏమిటి అన్న విషయంపై ఉన్నతాధికారుల నుంచి అందిన ఆదేశాల మేరకు జిల్లా సహకార శాఖ అధికారులు కసరత్తు జరిపారు. అయితే వాస్తవ పరిస్థితులకు అతీతంగా నివేదికలు ఇస్తే కోర్టుపరంగా ఎదురయ్యే ఇబ్బందులపై వారు మీనమేషాలు లెక్కిస్తున్నట్లు తెలిసింది. ఆమాత్రం జాగ్రత్తలు తీసుకోవడం అధికారుల ప్రథమ కర్తవ్యం. అయితే ఉన్నతాధికారులు ఇవేమీ ఆలోచించకుండా జిల్లా అధికారులపై ఒత్తిడి పెంచినట్లు తెలిసింది. ఇదేసమయంలో సహకార శాఖ రాష్ట్ర కార్యాలయంలలో అధికారులు, ఉద్యోగులు ఆర్థికపరమైన ఆరోపణలు చూపుతూ పాలక మండలిని రద్దు చేయవచ్చని సూచించినట్లు తెలిసింది. తదనుగుణంగా కింది స్థాయి అధికారుల నుంచి సరైన నివేదిక వచ్చినా రాకపోయినా రాష్ట్ర స్థాయిలోనే ఒక నివేదికను తయారు చేసే నేడో రేపో పాలక మండలిని రద్దు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే కోర్టు తీర్పు ప్రతులు అధికారికంగా చేతికి అందన తర్వాత బ్యాంకుకు పాలక మండలి లేదని, వివిధ రకాల అంశాలతో రద్దు చేయడం జరిగిందని, అందువలన కొత్తగా ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం కోర్టుకు తెలిపే అవకాశం ఉంది. ఒకరిద్దరు ముఖ్య నాయకుల నిర్ణయాన్ని పక్కనపెట్టి 16 మంది డైరెక్టర్‌లు కోర్టుకు వెళ్లడాన్ని జీర్ణించుకోలేకనే జిల్లాలోని ముఖ్య ప్రజాప్రతినిధులు కొందరు పాలక మండలి రద్దు ప్రయత్నాలు బలపరుస్తున్నట్లు తెలిసింది. నిజానికి కోర్టు తీర్పును అనుసరించి ముందుకు వెళ్లాలని జిల్లాలోని అధికార పార్టీ నాయకత్వం రాష్ట్ర పార్టీకి సూచిస్తే తదనుగుణంగా వ్యవహారం ముందుకు సాగే అవకాశం ఉంది. కానీ అలాంటి ప్రయత్నం జరగలేదని తెలిసింది. దీంతో కమిషనర్ మరింత చొరవ తీసుకుని పాలక మండలి రద్దుపై కసరత్తు చేస్తున్నారని సమాచారం.

ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ను సుమారు 10 మంది డైరెక్టర్‌లు చిట్టిపోతు మస్తానయ్య ఆధ్వర్యంలో కలిశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే జనార్దన్ డీసీసీబీ పాలకవర్గానికి 20 రోజులు మాత్రమే గడువుంది. అయినా మీరు ఇదే నిర్ణయంతో ఉంటారా? అని అనగా మా నిర్ణయంలో మార్పు లేదని, కోర్టు తీర్పునకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించి కొత్త చైర్మన్‌ను ఎన్నుకోవాల్సిందేనని అన్నట్లు తెలిసింది. ఆయన్ను కలిసిన డైరెక్టర్‌లంతా మస్తానయ్యకు మద్దతు తెలిపారు. సుమారు గంటపాటు వివిధ రకాల అంశాలపై వారింతో చర్చించిన జనార్దన్ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి కార్యక్రమ హడావుడిలో ఉన్నారని, ఆయన అందుబాటులోకి వస్తే మీ ప్రతిపాదనను ఆయన దృష్టికి తీసుకెళ్తానని చెప్పినట్లు తెలిసింది.

What is myopia?


N. Sunilkumar
Senior Faculty

Sr. Inter PHYSICS

RAY OPTICS

VERY SHORT ANSWER QUESTIONS

1. Define focal length and radius of curvature of a concave lens.

Ans: Focal length of a concave lens is the distance between optical centre and principal focus of the lens.
Radius of curvature of a concave lens is the radius of the sphere from which the lens is cut.

2. What are the laws of reflection through curved mirrors?

Ans: **Laws of reflection:**
1. The angle of reflection is equal to the angle of incidence.
2. The incident ray, reflected ray and the normal to the reflecting surface at the point of incidence lie in the same plane.

3. Define 'power' of a convex lens. What is its unit?

Ans: The power of a convex lens is defined as the tangent of the angle by which a lens converges a beam of light falling at unit distance from the optical centre. It is reciprocal of focal length $P = \frac{1}{f}$

SI unit of power of lens is dioptre (D).

4. What is dispersion? Which composite colour gets relatively more dispersed?

Ans: The phenomenon of splitting of white light into its constituent colours is known as dispersion.
Violet colour is relatively more dispersed.

5. What is myopia? How can it be corrected?

Ans: When the light from a distant object get converged at a point infront of retina then the distant object is not clearly visible. This defect is called myopia or short-sightedness.
Myopia is corrected by using spectacles having divergent lens (concave lens)
(or)
If the image of a distant object is focussed before the retina then it can not be seen clearly. This defect of eye is called myopia.

6. What is hypermetropia? How can it be corrected?


Ans: When the image of near object is formed behind the retina then near objects are not clearly visible. This defect of eye is called hypermetropia. Hypermetropia can be corrected by using spectacles having convergent lens.

SHORT ANSWER QUESTIONS

7. Define critical angle. Explain total internal reflection using a neat diagram.

Ans: The angle of incidence corresponding to an angle of refraction of 90^0 is called critical angle. i.e for a given pair of media.

When light travelling from denser medium towards rarer medium is incident on the interface of two media at an angle greater than critical angle it is totally reflected back into denser medium. This phenomenon is called total internal reflection.



Explanation:

When light ray enters from denser medium to a rarer medium it bends away from normal as shown by the ray AO_1B.

The incident ray AO_1 is partially reflected (O_1C) and partially refracted (O_1B). Here angle of refraction 'r' is greater than angle of incidence (i).


As the angle of incidence increases the angle of refraction also increases and finally bacomes $\frac{\pi}{2}$ as shown for ray AO_3. Here refracted ray AO_3D grazes the interface.

Now, if the angle of incidence is further increased as shown for ray AO_4 the refraction is not possible and the incident ray is totally reflected back into denser medium which is called total internal reflection.


8. With a neat labelled diagram explain the formation of image in a simple microscope.

Ans: A simple microscope is a converging lens of small focal length.

In a simple microscope object is to be kept at a distance less than or equal to focal length of lens and eye is very close to lens. This forms an erect, magnified and virtual image between object and infinity.



When the object is at distance equal to focal length of the lens, the rays from the object after passing through the lens are parallel to each other. Hence image is formed at infinity as shown in figure (a)



When the object is at a distance less than focal length f of the lens, the rays after passing through the lens diverge away. When these diverging rays are produced back they meet between object and infinity i.e. image is formed between object and infinity (generally at near point) as shown in figure (b).

LONG ANSWER QUESTIONS

9. (a) Define snell's law. Using a neat labelled diagram derive an expression for the refractive index of the material of an equilateral prism.
(b) A ray of light, after passing through a medium, meets the surface separating the medium from air at an angle of 45^0 and is just not refracted. What is the refractive index of the medium?

Ans: **Snell's law:** The ratio of sine of angle of incidence (i) to the sine of angle of refraction (r) is a constant. This is called Snell's law.

$\frac{\sin i}{\sin r} = \text{constant}$ or $\frac{\sin i}{\sin r} = \mu_{21}$

Here, n_{21} is refractive index of second medium with respect to first medium which is a constant for a given pair of media and for a given wave length of light.



Expression for refractive index of material of prism:
Consider a triangle prism ABC
Let the angle of incidence and angle of refraction of first face AB are i and r_1
The angle of incidence at second face AC be r_2 and angle of refraction or angle of emergence be e.
Here, The angle between emergent ray RS and direction of incident ray PQ is called angle of deviation δ.
From quadrilateral AQNR

$\angle A + \angle QNR = 180^0$ ...(i) ($\because$ angles at vetices Q and R are right angles)

From triangle QNR, $r_1 + r_2 + \angle QNR = 180^0$ ...(ii)

from Eq. (i) and (ii), $r_1 + r_2 = A$ ...(iii)

As total deviation δ is external angle in triangle QMR

$\delta = (i - r_1) + (e - r_2)$

$\delta = i + e - A$ ...(iv)

From Eq.(iv) it is clear that angle of deviation depends upon angle of incidence.
From the graph between angle of incidence (i) and angle of deviation (δ) as shown in figure except for $i = e$ the ray will have same deviation for two values of i and e

At minimum deviation D_m the refracted ray inside the prism is parallel to base BC.

When $\delta = D_m$ we have $i = e$ and $r_1 = r_2$

$\therefore$ from Eq. (iii) $2r = A$ or $r = \frac{A}{2}$

from Eq. (iv) $D_m = 2i - A$ or $i = \frac{A + D_m}{2}$

The refractive index of prism material with respect to surroundings is

$$\mu_{21} = \frac{\mu_2}{\mu_1} = \frac{\sin i}{\sin r} = \frac{\sin\left(\frac{A+D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$

$$\therefore \mu_{21} = \frac{\sin\left(\frac{A+D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$


(b) Angle of incidence $i = 45^0$
angle of refraction $r = 90^0$
refractive index $n = ?$
As the ray of light is travelling from denser towards rarer (air) medium

$$\mu = \frac{\sin r}{\sin i} = \frac{\sin 90^0}{\sin 45^0} = \frac{1}{\left(\frac{1}{\sqrt{2}}\right)} = \sqrt{2} = 1.414$$

10. (a) Using a neat labelled diagram derive the mirror equation. Define linear magnification.
(b) An object is placd at 5cm from a convex lens of focal length 15cm. What is the position and nature of the image?

Ans. Mirror equation is the relation between object distance (u) image distance (v) and focal length (f)

$\frac{1}{v} + \frac{1}{u} = \frac{1}{f}$



Derivation: Consider a concave mirror MPN of focal length f
Let an object AB is kept on the principal axis at a distance 'u' from the pole 'P' of the mirror. Consider three rays from A as shown in figure.
The ray AM parallel to principal axis after reflection passes through focus F.
The ray ACN passing through centre of curvature retraces its path after reflection.
The ray AP incident at pole 'P' is reflected back following the laws of reflection.
Now the point A' where all these rays meet is in the image of point 'A'. In the same way the image of point B is at B'.
Here for the object AB image $A'B'$ is formed at a distance v from the pole.
For paraxial rays MP is almost a straight line perpendicular to CP.
From similar triangles $A'B'F$ and MPF

$\frac{B'A'}{PM} = \frac{B'F}{FP}$ or $\frac{B'A'}{BA} = \frac{B'F}{FP}$ ($\because PM = AB$) ...(i)

Also as $\angle APB = \angle A'PB'$ the triangles $A'B'P$ and ABP are also similar.

$\therefore \frac{B'A'}{BA} = \frac{B'P}{BP}$ ....(ii)

From Eq.(i) and (ii)

$\frac{B'F}{FP} = \frac{B'P}{BP}$ ....(iii)

But $B'F = B'P - FP$

$\therefore$ Eq. (iii) becomes. $\frac{B'P - FP}{FP} = \frac{B'P}{BP}$

Now taking the cartesian sign convention

$B'P = -v, FP = -f$ and $BP = -u$

$\frac{-v-(-f)}{-f} = \frac{-v}{-u}$ or $\frac{v}{f} - 1 = \frac{v}{u}$

$\frac{v}{f} = 1 + \frac{v}{u}$ $\therefore \frac{1}{f} = \frac{1}{v} + \frac{1}{u}$

This relation is mirror equation.

Linear magnification: Linear magnification is defined as the ratio of height of the image to height of the object.

$m = \frac{h'}{h} = -\frac{v}{u}$

(b) Object distance $u = -5cm$
focal length $f = 15cm$
image distance $v = ?$

from lens formula, $\frac{1}{v} - \frac{1}{u} = \frac{1}{f}$

$\frac{1}{v} + \frac{1}{5} = \frac{1}{15}$

$\frac{1}{v} = \frac{1}{15} - \frac{1}{5} = \frac{1-3}{15} = \frac{-2}{15}$ $\therefore v = -7.5cm$

Image is virtual.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

ప్రాచీన భారతదేశ చరిత్ర

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000

2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు

3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు

4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ

5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు

6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా

7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ

8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏవీకావు

9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు

10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్ట్‌మెంట్ డి) పంచ్‌జంగ్

11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ

12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి

14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం

16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం

17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ

19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.
1. కల్ప ఎ. సక్రమ ఉచ్చారణ
2. శిక్ష బి. సూత్రాలు
3. నిరుక్త సి. స్వర ఉచ్చారణ
4. చందస్సు డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం ఇ. భవిష్యత్ తరం
ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి

20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురౌపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ

21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు

23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుదాముడు బి) శత్రుజ్ఞుడు సి) తక్షుడు
డి) భరతుడు

24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయిలను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన

25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు

26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి

27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం

28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విధాత డి) గణ

29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వడ్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం

30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు

31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ

32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు

33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ

34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురు చరిష్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు

35. ఆర్యుల కాలంలో విశ్వపర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు

36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ

37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం

38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా

39. ఆర్యులకు సంబంధించి వస, అభివసు, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు

40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు

41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు


42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుడ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) అశ్వని దేవతలు డి) అగ్ని

43. ఆర్యులు మధ్యవర్తి, పథకృతి అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు

44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథియిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే,
రూపాలు వేరు

45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ

46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం



ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం

48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివ్రజం

49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) బాగదుఘ - పన్నుల వసూళ్లు
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ

50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18

51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు

52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) సి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.
వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించి వారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16
వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థలోని ఎంబిఎ, పిజిడిఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఎ) దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.
ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ:
2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 26
వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

ఎర్రగొండపాలెం

దీక్ష విరమణ



పెద్దారవీడు, జనవరి 5: హనుమాన్‌జంక్షన్ (కుంట) సమీపంలో మంద కృష్ణ మాదిగ అక్రమ అరెస్టుకు నిరసనగా మూడు రోజులుగా ఎమ్మార్పీఎస్ నాయకులు చేస్తున్న దీక్షలను శుక్రవారం విరమించారు. ఎంపీపీ ఏరువ భాగ్యలక్ష్మి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. కార్యక్రమంలో లక్ష్మి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



త్రిపురాంతకేశ్వరుడి ఆలయంలో పూజలు

త్రిపురాంతకం, జనవరి 5: బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో ఫుడ్ కార్పొరేషన్ సభ్యులు స్వర్ణగీత శుక్రవారం పూజలు నిర్వహించారు. ఆలయ ప్రదక్షణలు నిర్వహించి చిన మస్తాదేవికి ప్రత్యేక పూజలు, బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు పాలంక ప్రసాదు శర్మ ఆమెకు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో డీలర్ బి.సుబ్రమణ్యం, ఆలయ సీనియర్ సహాయకులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం త్రిపురాంతకంలోని రేషన్ దుకాణాలు 1, 3లను సందర్శించి చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు.



విద్యా వికాసంపై అవగాహన ర్యాలీ

త్రిపురాంతకం, జనవరి 5: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా జడ్పీ పాఠశాల విద్యార్థులు విద్యా వికాసం అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేసుకుంటూ గ్రామంలో అన్ని వీధులు తిరిగారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజశేఖరరెడ్డి, ఎంఈవో కేటీ మల్లికార్జున నాయక్, ఎంపీడీవో మాణిక్యరావు, ప్రత్యేక అధికారి చినబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో

విద్యా వికాసం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి పంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మభూమి సమన్వయకర్త ఖాశిం పీరా మాట్లాడుతూ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆదిశేషిరెడ్డి, కరీంఖాన్, గోపినాయక్ పాల్గొన్నారు.

గ్రామాలకు సాగర్ నీరిస్తా

- ఇది చేతల ప్రభుత్వం
- ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు



డిజిటల్ తరగతి గదిని ప్రారంభించిన ఎమ్మెల్యే డేవిడ్‌రాజు

ఎర్రగొండపాలెం, జ.నవరి 5: అన్ని గ్రామాలకు సాగర్ నీటిని సరఫరా చేస్తామని, టీడీపీ చేతల ప్రభుత్వమని ఎమ్మెల్యే డేవిడ్‌రాజు అన్నారు. శుక్రవారం ఎర్రగొండపాలెం మండలం వీరభద్రాపురంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజా సహకారం అవసరమన్నారు. మీ భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరుగుతాయన్నారు. పెద్ద ఎత్తున పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇంకా అందని అర్హులుంటే గ్రామ సభల ద్వారా పొందాలని సూచించారు. రూ. 25 కోట్లతో తాగునీటి ప్రాజెక్టుకు అంచనాలు రూపొందించామన్నారు. కొలుకుల, గుర్రపుసాల, చెన్న రాయునిపల్లె, అమానిగుడిపాడు గ్రామాలకు నీటి సరఫరా ప్రతిపాదనలు పంపామన్నారు. సర్వే నెం.390లో ఉన్నప్రభుత్వ భూములను భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని తహసీల్దార్ ఎం.రత్నకుమారిని ఆదేశించారు. అనంతరం 26 మందికి రేషన్ కార్డులు అందజేశారు. అనంతరం డిజిటల్ తరగతి గదిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సీమంతాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి, జడ్పీటీసీ మంత్రునాయక్, ఎంఈవో ఆంజనేయులు, సీడీపీవో వెంకటలక్ష్మమ్మ, డీఈ శ్రీనివాసరావు, ఎంపీటీసీ ప్రసాద్, కోటమ్మ, సర్పంచి బుజ్జిబాబు, జన్మభూమి కమిటీ సభ్యులు మేకలబాదరయ్య యాదవ్, టీడీపీ మండల అధ్యక్షుడు షేక్.జిలానీ, ఉద్యానవన అధికారి నబీరసూల్, ఏఆర్‌ఐ కేశవభట్టు, కార్యదర్శి రామసుబ్బయ్య, వీఆర్వోలు లక్ష్మిప్రసాదు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చెంబు శవయాత్రలో ప్రారంభం

స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా మరుగుదొడ్లు ఉండాలని ఎమ్మెల్యే డేవిడ్‌రాజు ప్రజలకు కోరారు. శుక్రవారం చెంబు శవయాత్ర ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు.

జన్మభూమి తో ప్రగతి సాధిద్దాం అంటూ శుక్రవారం ప్రభుత్వ జూ నియర్ కాలేజీ విద్యార్థులు ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామచంద్రారెడ్డి, పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.

త్రిపురాంతకం : అర్హత కలిగిన ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తహసీల్దారు జి.జయపాల్ అన్నారు. 5వ విడత జన్మభూమి-మావూరు గ్రామ సభలు మండలంలోని ఒడ్డుపాలలెం, మిరియంపల్లి గ్రామాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.మాణిక్యరావు, ప్రత్యేకాధికారి చినబాబు, వైస్ ఎంపీపీ కె.మాధవి, ఎంఈవో మల్లికార్జున నాయక్, ఏఆర్‌ఐ వి జయభాస్కర్, సర్పంచ్‌లు సుబ్బయ్య పాల్గొన్నారు.

పుల్లలచెరువు : మూడు మండలాల్లోని 44 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు ముటుకుల పథకం ద్వారా తాగునీరందిస్తామని ఎమ్మెల్యే డేవిడ్ రాజు అన్నారు. మర్రివేముల, శతకోడులో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ముటుకుల నుంచి మర్రివేములకు రూ.2 కోట్లతో బీటీ రోడ్డు వేయించామన్నారు. మర్రివేముల లో సీసీ రోడ్లు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాకం సుందరరావు, తహసీల్దార్ ఐ.సులోచన, హౌసింగ్ ఏఈ రమణమూర్తి, ఈవోఆర్డీ వెంకటరెడ్డి, ఇరిగేషన్ ఏఈ చంద్రశేఖర్, ఏవో జవహర్‌లాల్ నాయక్, ఎంఆర్‌ఐ సుబ్బారావు, ఏఆర్‌ఐ వీరయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు బాదరయ్య, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల: జన్మభూమి గ్రామసభలో వచ్చిన అర్జీలకు పరిష్కార చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డేవిడ్‌రాజు హామీ ఇచ్చారు. మండలంలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గంటవానిపల్లె బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.60కోట్లు,వై.చెర్లోపల్లెఅప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రూ.2.28కోట్లు,హసాన్‌బాద్ గ్రామానికి 5కోట్లు, ఐనముక్కలకు 50లక్షలు, కడపరాజుపల్లెకు 96లక్షలు, మర్రిపాలెంకు 5 కోట్లు, చిన్నదోర్నాల అడరోడ్డు నుంచి బద్వీడు చెర్లోపల్లె వరకు 10కోట్లు గంటవానిపల్లె సమీపం నుంచి నల్లగుంట్ల, దోర్నాలకు తాగునీటి సరఫరాకు రూ.14 కోట్లు కేటాయిస్తున్నామన్నారు. ప్రజలకు సేవలందించే క్రమంలో అధికారులు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని జేసీ నాగలక్ష్మి హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్, వెలి గొండ సీఈ జబ్బార్, ప్రత్యేక అధికారి జయ చంద్రారెడ్డి, డ్వామా పీడీ పోలప్ప, టీడీపీ కన్వీనర్ వీరారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వెంక టేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్, ఎస్‌ఐ రామకోటయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్ లక్ష్యాన్ని సాధిద్దాం

ఎర్రగొండపాలెం, జనవరి 5: ప్రతి ఇంటా మరుగుదొడ్లు నిర్మించుకొని ఓడీఎఫ్ లక్ష్య సాధనకు సహకరించాలని తహసీల్దార్ ఎం.రత్నకుమారి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం వీరభద్రాపు రంలో చెంబు శవయాత్ర ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు యిమ్మడిశెట్టి ప్రసాదు, సర్పంచి బుజ్జిబాబు, జన్మభూమికమిటిసభ్యులు మేకల బాదరయ్య యాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జన్మభూమి గ్రామసభలో మీసేవ ద్వారా భూమి పట్టాదారు యాజమాన్య హక్కు పత్రాలను తహసీల్దార్ రైతులకు అందజేశారు.



చెంబు శవ యాత్రలో పాల్గొన్న తహసీల్దార్ రత్నకుమారి



బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

హిందీలో విద్యార్థుల ప్రతిభ

త్రిపురాంతకం, జనవరి 5: ఇటీవల నిర్వహించిన దక్షిణ భారత హిందీ సభ ఆధ్వర్యంలో ప్రద్మభూషణ్ సంపూర్ణ్, విద్వాన్ డిగ్రీ పరీక్షలలో త్రిపురాంతకం జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబ కనబరిచి ర్యాంకులు సాధించారు. విద్వాన్ పరీక్షలో విద్యార్థిని గంటా అరుణ, పి.మణికంఠ రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించారు. భూషణ్ సంపూర్ణ్ పరీక్షలలో శింగారెడ్డి భవాని, వెంకట బ్రహ్మయ్య 7వ ర్యాంకు సాధించారని హిందీ అధ్యాపకులు అధ్యాపకులు పఠాన్ కరీం ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.స్వరూప రాణి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆదిశేషిరెడ్డి, సుందరరావు, ఖాశిం పీరా పాల్గొన్నారు.

7న మండల సర్వసభ్య సమావేశం

పెద్దారవీడు, జనవరి 5: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 7వ తేదీ ఆదివారం జరుగుతుందని ఎంపీడీవో బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ ఏరువ భాగ్యలక్ష్మి అధ్యక్షతన వహిస్తారని, సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని తెలిపారు.

సమస్యలపై నిలదీత

పెద్దారవీడు, జనవరి 5: గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలను నేటికీ పరిష్కరించలేదని తోకపల్లి గ్రామ ప్రజలు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో సభను గంట పాటు నిలిపివేశారు. గతంలో 35 అర్జీలకు గాను 10 అర్జీలు పరిష్కరించి మిగతావి పరిష్కరించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రజలకు అధికారులు సమాధానమిచ్చి సభను ప్రారంభించాలని పట్టుబట్టారు. తోకపల్లి, గొబ్బూరులో శుక్రవారం జన్మభూమి - మా ఊరు గ్రామసభలు ఇన్‌చార్జి తహసీల్దార్ రమణారావు అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. భూముల ఆన్‌లైన్ మరొకరి పేరుతో చేశారని పలువురు బాధిత రైతులు ఆయన దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏరువ భాగ్యలక్ష్మి, సర్పంచ్ జి. నాగపావణి, ఎంఈవో సీహెచ్‌పీ వెంకటరెడ్డి, ఆర్‌ఐ హరి, వ్యవసాయాధికారి బుజ్జిబాయి, హౌసింగ్ ఏఈ నిరీక్షణబాబు ఏపీవో సుజాత, సర్వేయర్ గురవయ్య, అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

స్పెల్-బీలో దోర్నాల విద్యార్థి ప్రతిభ

పెద్ద దోర్నాల, జనవరి 5 : నియోజకవర్గకేంద్రం ఎర్రగొండపాలెంలో ఈనెల 4వతేదీన నిర్వహించిన స్పెల్-బీ పోటీల్లో ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన 5వతరగతి విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. బాలూనాయక్‌ను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ నాయక్, ఉపాధ్యాయ సిబ్బంది బాలాజీ, తులసీనాయక్ తదితరులు అభినందించారు.

సీపీఎం బైక్ ర్యాలీ

పెద్ద దోర్నాల, జనవరి 5 : ఈ నెల 8, 9, 10 తేదీలలో కనిగిరిలో కనిగిరిలో జరిగే సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం కందు కాశిరెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఎమ్మార్పీఎస్ నేతల దీక్షలు

పెద్ద దర్నాల, జనవరి 5 : ఎస్సీ వర్గీకరణకు చట్టభద్రత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సింగా భూషి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నటరాజ్ సెంటర్‌లో శుక్రవారం రిలే దీక్షలకు దిగారు. 20 ఏళ్లుగా ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కె.దానం, సుధాకర్, శ్యాంసన్, హనూక్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 5: మార్కాపురం పట్టణంలో 11 కె.వి. విద్యుత్ కేబుల్ నూతనంగా ఏర్పాటు చేస్తున్నందున శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు పట్టణంలో పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ బాలంకయ్య తెలిపారు. నాగులవరం రోడ్, ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి నివాసం ఏరియా, దత్తసాయి టెంపుల్ రోడ్, రాఘవేంద్ర ఫర్నీచర్ రోడ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

8 మార్కాపురం నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకుడు రామకుమార్

పొదిలి, జనవరి 5 : ప్రభుత్వం పేదవర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలలో అవగాహన కల్పించడమే జన్మభూమి ముఖ్యఉద్దేశ్యమని తూనికలు, కొలతల శాఖ రాష్ట్ర కమిషనర్, మార్కాపురం నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేక పరిశీలకులు రామకుమార్ అన్నారు. జన్మభూమి-మాఊరు గ్రామసభలలో భాగంగా శుక్రవారం, కొండాయపాలెం, మూగచింతల గ్రామసభలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అధికారులు తమ ప్రగతి నివేదికలతో పాటు గతంలో వచ్చిన అర్జీలు ఎంతమేర పరిష్కరించారో తెలియజేయాలన్నారు. కొండాయపాలెంలో రహదారులు అధ్వానంగా ఉన్నాయని, నీటిసమస్య తీవ్రంగా ఉందని గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన రామకుమార్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మండల స్పెషల్ ఆఫీసర్ బి.రమేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. మూగచింతలలో కళాజాతరలచే మరుగుదొడ్ల ఉపయోగం గురించి అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. నివేశస్థలాలు, కుటుంబ సరఫరా కార్డులు, పింఛన్ల మంజూరుకు కొండాయపాలెం 51, మూగచింతలలో 31 అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి విద్యాసాగరుడు, ఎంపీడీఓ రత్నజ్యోతి, ఎంపీపీ కె.నరసింహారావు, జెడ్పీటీసీ వి.సాయిరాజరాజేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కె.పెదబాబు, జన్మభూమి కమిటీ సభ్యుడు వై వెంకటేశ్వరరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ జానీబేగ్, సర్పంచులు గోరంట్ల రమణయ్య, డేవిడ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తూనికలు, కొలతల శాఖ కమిషనర్ రామకుమార్


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 5: ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని మాజీఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని రాయవరం, గోగులదిన్నె, పట్టణంలోని 12,13,14, వార్డులలో శుక్రవారం జన్మభూమి- మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్, జన్మభూమి పరిశీలకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేస్తున్నారు. రాయవరంలో నిర్వహించిన సీమంతాలలో మహిళలకు సారె అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక, జన్మభూమి ప్రత్యేక అధికారి లక్ష్మిసుధ, కమిషనర్ షేక్ ఫజులుల్లా, డీఈ సుభాని, తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో సాయి కుమార్, ఎంఈవో రాందాస్ నాయక్, కౌన్సిలర్ వక్కలగడ్డ మల్లిఖార్జునరావు, రాయవరం సర్పంచ్ కాకర్ల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు, జనవరి 5: అ ర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించటమే జన్మభూమి- మా ఊరు లక్ష్యమని జన్మభూమి రాష్ట్ర పరిశీలకుడు రామ్ కుమార్ అన్నారు. మండలంలోని రాగసముద్రంలో సర్పంచ్ తిరుపతమ్మ, కలుజువ్వలపాడు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు జరిగాయి. తహసీల్దార్ భాస్కరరెడ్డి రేషన్ కార్డులను పంపిణీ చేశారు. వైద్యాధికారి రాహుల్ వైద్య శిబిరం నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో చేసిన వంటకాలను స్టాల్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుదర్శనరాజు, ఎంపీడీవో శ్రీకృష్ణ, హౌసింగ్ డీఈ లక్ష్మినారాయణ, ఎంపీపీ పులివేముల ఏసుదాసు, ఈవోఆర్డీ వీరభద్రాచారి, ఎంఈవో సుజాత, ఆర్‌డబ్ల్యుయస్ జేఈ జ్యోతి సుజన, ట్రాన్స్‌కో ఏఈ అనీల్‌నాయక్, సత్యానంద్, పశువైద్యాధికారి వెంకట సురేష్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల, జనవరి 5: ప్రజా సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేయాలని జడ్పీటీసీ సభ్యుడు మెట్టు వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని ఇరసలగుండం, బచ్చలకురపాడు, నాగంపల్లి, సలనూతల గ్రామాలలో శుక్రవారం మాఊరు-జన్మభూమి కార్యక్రమాలు ఆయాగ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు, తహసీల్దార్ జ్వాలా నరసింహం డాక్టర్ ఎస్పీ.బాలయ్య, ఏఈలు నాగుర్‌వలి, శ్రీనివాసరావు, పాములు, ఏవో కాశీవిశ్వనాద్, ఏపివో రవిబాబు, ఏపియం సుదాకర్, ఇతర శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి జన్మభూమి షెడ్యూల్

మార్కాపురం, జనవరి 5: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జరిగే గ్రామసభల వివరాలు. పట్టణం పరిధిలో 15,16,17 వార్డులలో తోట వారివీధి, రామాలయం గుడి వద్ద గ్రామసభలు జరుగుతాయని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలిపారు. మార్కాపురం మండలంలో కొండేపల్లి, రామచంద్రాపురం గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో సాయికుమార్ తెలిపారు.

రేపు జన్మభూమి 5కే రన్

మార్కాపురం, జనవరి 5: జన్మభూమి కార్యక్రమం సందర్భంగా ఈ నెల 7వ తేదీ ఉదయం పట్టణంలో 5కె రన్ జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలిపారు. 11వ తేదీ పట్టణంలోని నాయుడుబజారులో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 5: ప్రభుత్వం ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎపి వైయస్ఆర్ టియఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలెం నాగేశ్వరరావు అన్నారు. చందలూరి శ్రీనివాస్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశంలో శుక్రవారం మాట్లాడుతూ 10వ పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. సిపియస్ విధానం రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి. చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, వెంకట రామిరెడ్డి, సభ్యులు జి.వి. సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ ర్యాలీ

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 5: కనిగిరిలో ఈ నెల 8వ తేదీన జరగనున్న సిపియం బహిరంగ సభను జయప్రదం చేయాలని మార్కాపురం పట్టణంలో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సోమయ్య, డీకేఎం రఫీ, ఏనుగుల సురేష్ కుమార్, కొండయ్య, కౌన్సిలర్ జె.రాజు తదితరులు పాల్గొన్నారు.

పొదిలి, జనవరి 5 : సీపీఎం జిల్లా 12వ మహాసభల జరప్రదం చేయాలని ప్రాంతీయ కమిటీ కార్యదర్శి ఎం రమేష్ కోరారు. శుక్రవారం స్థానిక జూనియర్ కాలేజ్ రోడ్డులోని సీపీఎం కార్యాలయం వద్ద రమేష్ మోటార్‌సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో అవలంభిస్తున్న నిర్లక్ష్యధోరణిపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నరసింహారావు, బాలనరస య్య, ఏ శ్రీనివాసులు, చార్లెస్, ఎస్‌కె లతీఫ్, ఎస్ వెంకటేశ్వర్లు, ఎస్‌కె సైదా పాల్గొన్నారు.

మైనార్టీ యువతకు శిక్షణ

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 5: స్పైస్ టెక్నాలజిస్ ఆధ్వర్యంలో మైనార్టీ నిరుద్యోగ యువతకు సీఖో ఔర్ కమావో పథకం కంప్యూటర్ హార్డ్ వేర్, డిటిపి, ట్యాలీ, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, బ్యూటీషన్ కోర్సులలో శిక్షణకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పైస్ టెక్నాలజిస్ నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 7396207477 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 5: విద్యార్థులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రఖ్యాత ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ శిక్షకులు మాదవ్ అన్నారు. జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రెం డు రోజుల జాతీయ వర్క్‌షాపు శుక్రవారం ముగిసింది. ఐఓటి శిక్షకులు మాదవ్ ఆ ర్కిటెక్చర్, అప్లికేషన్స్ ఐఓటి ఉద్యోగాలు వివరించారు. అనంతరం విద్యార్థులకు శిక్షణ సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.ఈశ్వరరావు, సియస్‌ఇ విభాగాధిపతి డాక్టర్ పిపి.యస్.నాయక్, అధ్యాపకులు కుమార్, సుబ్బారెడ్డి, అనంతరావు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇస్తున్న దృశ్యం

ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలి

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 5: యువత స్వయంఉపాధి అవకాశాలు కల్పించుకొని ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని ఎ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మిర్జా షంషీర్ అలిబేగ్ అన్నారు. ఎ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎపియస్‌డిసి ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు స్వయం ఉపాధి అవకాశాలపై నిర్వహించిన 3 రోజుల కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా మేనేజర్ మీరావలి మాట్లాడుతూ చిన్న పరిశ్రమలు, వాటి ప్రాముఖ్యత, స్థాపన, అనుమతులు, బ్యాంకు రుణాలు అవసరమైన మౌలిక వసతులు, పారిశ్రామిక వేత్తల లక్షణాలు వివరించారు. శిక్షకులు గోపాల్, కోఆర్డినేటర్ రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ షేక్ జాన్‌బాష, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్మన్ షంషీర్ అలిబేగ్

సంక్షిప్తం



వైసీపీ ఇంటింటి ప్రచారం

పొదిలి, జనవరి 5 : స్థానిక బాపిస్టుపాలెంలో వైఎస్ఆర్ కుటుంబం కార్యక్రమం జడ్పీటీసీ సభ్యుడు సాయి రాజరాజేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు కాశీ, దాసు, బాబు, సురేష్, మోజేష్, మధు, నవీన్, ఎలీషాలు పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న భగత్ సింగ్ కాలనీ వాసులు

వసతులు కల్పించాలి

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 5: భగత్ సింగ్ నగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని సిపియం నాయకులు డికెయం రఫీ ఆధ్వర్యంలో కాలనీ వాసులు జన్మభూమిలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలకు వినతి పత్రం ఇచ్చారు. భగత్ సింగ్ కాలనీలో ప్రభుత్వ నిబంధనలు సవరిం చి 48.50 లక్షలతో రోడ్ల నిర్మాణం చేపడతామని ప్రస్తుతానికి 30 లక్షల రూపాయలతో మెటల్ రోడ్లు వేయిస్తామని కందుల నారాయణరెడ్డి తెలిపారు. దశల వారీగా అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు.

సినిమాలు

మార్కాపురం

సాయిబాలాజీ - హలో
జగదీశ్వరీ - టైగర్ జిందా హై
విజయ - ఆక్సిజన్
శ్రీనివాస - ఎంసీఏ
రాధాకృష్ణ - ఇ ఈ
విశ్వేశ్వర - 10

పొదిలి

వెంకటేశ్వర - హలో
హరికృష్ణ - ఒక్క క్షణం
హరికృష్ణ - ఎంసీఏ



లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.
- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.

✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.

✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.

✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?




పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.


జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.



జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ________
2. IRF ________
3. RICME ________
4. MMCOISIONRE ________
5. SPINEORCT ________

జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe
duck
doll
globe
block
green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d


దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

(మొదటి పేజీ తరువాయి)

బూచేపల్లి బాటలో భరత్?

కుటుంబం నిర్ణయించుకోవడం వైసీపీకి ఇబ్బందికరంగా మారగా, ఇప్పుడు భరత్ మరోషాక్ ఇచ్చారు.

మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి నరసయ్య కుమారుడైన భరత్ తండ్రి మరణానంతరం ప్రత్యక్ష రాజకీయ రంగప్రవేశం చేశారు. జగన్ ప్రోత్సాహంతో గత ఎన్నికల్లో పర్చూరు నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. సుమారు 12వేల ఓట్ల తేడాతో ఆయన ఓటమి చెందారు. ఆ తర్వాత ఆయన ఆ పార్టీలో చురుగ్గానే పని చేశారు. జిల్లాలో జగన్‌కు సన్నిహితంగా ఉండే నాయకుల్లో ఒకరిగా మెలిగారు. గత ఎన్నికల్లో ఓటమి అనంతరం పార్టీ యువజన విభాగ అధ్యక్ష పదవిని కూడా భరత్ ఇచ్చి జగన్ గౌరవించారు. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణలోనూ, ప్రజా సమస్యలపై స్పందించడంలోనూ చురుగ్గా వ్యవహరించారు. ఒకానొక సందర్భంలో పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరిగిందని ఆందోళన చేసి జైలుకు కూడా వెళ్లారు. అలాంటిది గత ఆరేడు నెలలుగా ఆయన పనితీరులో వేగం తగ్గింది. కొద్దిరోజులుగా ఆయన రాజకీయ భవితవ్యంపై వివిధ రకాల ప్రచారం జరుగుతోంది. రాజకీయ కార్యక్రమాలను ఆయన తగ్గించడం కూడా ఇందుకు కారణమైంది. అయితే ఆర్థిక సమస్యల్లో ఉన్నందునే ఆచితూచి వ్యవహరిస్తున్నారని భావించారు. ఈ నేపథ్యంలో ఆయన జనవరి 1న కూడా కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడంతో అందరి దృష్టి ఆవైపునకు మళ్లింది. దీంతో వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయలేనని పార్టీ అధినేత జగన్‌కు ఆయన చెప్పారన్న విషయం బయటకు వచ్చింది. విశ్వసనీయ సమాచారం మేరకు కొద్దిరోజుల క్రితం పాదయాత్రలో ఉన్న జగన్‌ను భరత్ కలిసి తనకు ఉన్న ఆర్థిక సమస్యల దృష్ట్యా వచ్చే ఎన్నికల్లో పోటీ చేయలేనన్న భావనకు వ్యక్తం చేయడంతోపాటు, చివరి క్షణంలో నా నిర్ణయాన్ని చెప్తే పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉండటంతో ముందుగా మీ దృష్టికి తెస్తున్నానని ఆయన అన్నట్లు తెలిసింది. ఆ తర్వాత వారిద్దరి మధ్య ఎలాంటి సంభాషణలు చోటుచేసుకున్నవి తెలియనప్పటికీ జనవరి 1న భరత్ నియోజకవర్గంలో లేకపోవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఆయన రాజకీయ పోకడపై అనుమానాలు పెరిగాయి. అయితే బుధవారం రాత్రికి ఇంటికి వచ్చిన భరత్ గురువారం తన వద్దకు వచ్చిన నాయకులు, అనుచరులను కలిసి మధ్యాహ్నం నుంచి ఒంగోలులో పార్టీ సమావేశానికి హాజరయ్యారు. ఆయన బాలినేని, సజ్జలను విడిగా కలిసిన సందర్భంలో తనకున్న ఆర్థిక సమస్యను వివరించి వచ్చే ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండబోతున్న విషయాన్ని చెప్పినట్లు తెలిసింది. వెంటనే వారు జగన్ ద్వారా మాకు సమాచారం వచ్చిందని అన్నట్లు తెలిసింది. వారితో మాట్లాడిన అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయిన భరత్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల్లో కొద్ది మందితో మాట్లాడినట్లు తెలిసింది. దీంతో భరత్ రాజకీయ పోకడ చర్చనీయాంశంగా మారింది.

రంగంలోకి రాంబాబు

ఇదేసమయంలో పర్చూరు మండలం అడుసుమల్లి గ్రామానికి చెందిన రాంబాబు అనే నాయకుడు పార్టీ తరఫున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, అవకాశం ఇవ్వాలని నేతల చుట్టూ తిరుగుతున్నారు. బళ్లారి ప్రాంతంలో వ్యవసాయం, వ్యాపారం చేస్తున్న ఆయన గతం నుంచి భరత్ తండ్రి గొట్టిపాటి నరసయ్యకు అనుచరుడిగా ఉన్నారు. తదనుగునంగా నరసయ్య వారసుడైన భరత్‌కు గత ఎన్నికల్లో మద్దతునిచ్చాడు. ఆకస్మికంగా వైసీపీకి తాను పోటీ అంటూ తిరగడం ఆ పార్టీ శ్రేణులను ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. పార్టీ పరిశీలకుడు సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎంపీ వై.వి. సుబ్బారెడ్డి తదితరులను ఆయన కలిసి తన ఆర్థిక పరిస్థితిని వివరించి ఎన్నికల్లో ఎంత మేర వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నది తెలియజేసి పర్చూరు నియోజకవర్గ పార్టీ బాధ్యతలు అప్పగించాలని కోరినట్లు తెలిసింది. అంతేకాకుండా తాను పార్టీ టిక్కెట్‌ను ఆశిస్తున్న విషయాన్ని రాంబాబు బహిరంగానే వెల్లడించారు. పైపెచ్చు భరత్ పోటీకి సిద్ధంగా లేరన్న సమాచారంతోనే తాను వైసీపీ టిక్కెట్‌ను ఆశిస్తున్నట్లు ఆయన చెప్తున్నారంటున్నారు. ఏది ఏమైనా రాంబాబు రంగంలోకి రావడం ద్వారా భరత్ పోటీకి దూరంగా ఉంటారన్న ప్రచారానికి బలం చేకూరుస్తోంది.

జగన్‌ను కలవనున్న కుటుంబసభ్యులు

ఈ మొత్తం వ్యవహారం నేపథ్యంలో జగన్‌ను భరత్ కుటుంబ సభ్యులు కలవబోతున్నట్లు తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు భరత్ తల్లి, సోదరి చిత్తూరు జిల్లా పాదయాత్రలో ఉన్న జగన్‌ను కలిసేందుకు వెళ్లారని కూడా అంటున్నారు. భరత్ ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా లేనని ఇచ్చిన సమాచారం మేరకు వీరితో మాట్లాడేందుకు జగన్ కలవాలని సమాచారం పంపారని కొందరంటున్నారు. జగన్‌తో భరత్ సమావేశమై చెప్పిన విషయాన్ని తెలుసుకున్న తర్వాత తమ అభిప్రాయాన్ని తెలిపేందుకు వారు వెళ్లారన్న ప్రచారం కూడా జరుగుతోంది. జగన్ పిలిచారా లేక వీరే వెళ్లారా? అన్న విషయాన్ని పక్కనపెడితే వారు ఆయన్ను కలిస్తే మాత్రం పార్టీ పరంగా భరత్ విషయంలో ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. అయితే నియోజకవర్గంలో భరత్ పార్టీ మారే అవకాశాలు కూడా లేకపోలేదన్న ప్రచారం కూడా ఊపందుకుంది.

జగనే నాకు ప్రాణం

ఈ నేపథ్యంలో భరత్ తనను కలిసిన అనుచరులను, నియోజకవర్గంలోని కొందరు పార్టీ నాయకులతో 'నాకు జగన్ అంటే ప్రాణం. మన పయనం ఎప్పుడూ ఆయనేతోనే' అని చెప్తున్నట్లు తెలిసింది. అయితే వచ్చే ఎన్నికల్లో పోటీ విషయమై వస్తున్న అనుమానాలపై మాత్రం స్పష్టత ఇవ్వలేదని ఆయన్ను కలిసిన కొందరు నాయకులు తెలిపారు. దీంతో భరత్ తన రాజకీయ భవితవ్యంపై మున్ముందు ఎలా స్పందిస్తారు, ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న అంశం కీలకంగా మారింది.

ఐదో విడత జోరు

ఒంగోలు, జనవరి 5, ఆంధ్రజ్యోతి : జిల్లాలో జన్మభూమి -మాఊరు కార్యక్రమం జోరుగా సాగుతున్నది. ఊరు,వాడ, పల్లె, పట్టణం ఇలా అన్ని ప్రాంతాల్లోనూ ఈ సభలు జరుగుతుండగా కీలక ప్రజాప్రతినిధులు అలాగే జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఉండే అధికారులు ఆ సభల్లో పాల్గొని జనంతో మమేకం అవుతున్నారు. నిత్యం మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు వంటి ముఖ్యమైన ప్రజాప్రతినిధులు ఒకటి లేదా రెండు సభలకు హాజరువుతుండగా మండల స్థాయిలోని ముఖ్యమైన ప్రత్యేకించి అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ముఖ్యనేతలు తమ, తమ ప్రాంతాల్లో పాల్గొంటున్నారు. అదే సమయంలో కలెక్టర్ నుంచి గ్రామ స్థాయి సిబ్బంది వరకు ఎక్కడిక్కడ ఈ కార్యక్రమాల్లో పాల్గొంటూ సమన్వయం చేస్తున్నారు. ఈనెల 2నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఐదవ విడత జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టగా తొలిరోజునే దర్శిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం విదితమే. ఆ కార్యక్రమం విజయవంతం కావడంతో అదే ఉత్సాహంతో అధికార యంత్రాంగం నిర్వహిస్తుండగా కీలక ప్రజాప్రతినిధులు నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అలా రోజూ 100 నుంచి 125 ప్రాంతాల్లో జన్మభూమి- మాఊరు గ్రామ సభలు జరుగుతున్నాయి. అందులో సుమారు 10నుంచి 15శాతం సభల్లో ఎమ్మెల్యేలు, ఆపై స్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారు. అలా నాలుగు రోజుల్లో 541 గ్రామ సభలు జరగ్గా 446 గ్రామ పంచాయతీలు, 95 మునిసిపల్ వార్డుల్లోనూ కలిసి మొత్తం 541 గ్రామ సభలు జరిగినట్లు సమాచారం. రోజుకు ఒక అంశంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టగా ఆ అంశాలపై అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు వివరిస్తున్నారు. అదే సమయంలో రేషన్ కార్డులు,పి ంఛన్లు పక్కా గృహాల నిర్మాణం, ఇంటి స్థలాల మం జూరు వంటి పత్రాలు అందజేయడంతో పాటు గర్భిణులు, పిల్లలకు ప్రభుత్వం అందించే పోషకాల పంపిణీ, సామూహిక సీమంతాలు వంటివి నిర్వహిస్తున్నారు. వివిధ సమస్యలు, ప్రభుత్వ పథకాల లబ్ది కోసం ప్రజల నుంచి అర్జీలను కూడా స్వీకరిస్తున్నారు. వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో కీలక ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి ముఖ్యమైన ప్రజాప్రతినిధులు పాల్గొంటున్న కార్యక్రమాలు మరింత అకర్ణణీయంగా సాగుతున్నాయి. నాల్గవ రోజైన శుక్రవారం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెంలో చీరాల ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌తోనూ అలాగే పర్చూరు మండలం వీరన్నపాలెంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులతో కలిసి జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. జిల్లా మంత్రి శిద్దా రాఘవరావు కురిచేడు, దొనకొండ మండలాల్లో పాల్గొనగా ఎమ్మెల్యే కరణం బలరాం తన స్వగ్రామమైన తిమ్మసముద్రం, ఉప్పుగుండూరులలో మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఒంగోలు నగరంలో 16వ డివిజన్‌లో ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొనగా, వెలిగండ్ల మండలం మొగళ్ళూరులో లిడ్‌క్యాప్ ఛైర్మన్ గూడూరి ఎరిక్షిన్‌బాబు, కనిగిరి ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొన్నారు. కొండపి ఎమ్మెల్యే డాక్టర్ స్వామి పొన్నలూరు మండలం సుంకిరెడ్డిపాలెంలోనూ, కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు కందుకూరు మునిసిపాలిటీలో పాల్గొన్నారు. దోర్నాల మండలంలో జరిగిన జన్మభూమి సభల్లో ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, జేసీ నాగలక్ష్మి పాల్గొనగా, మార్కాపురం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అక్కడక్కడ వివిధ అంశాలపై జన్మభూమి గ్రామ సభల్లో ప్రజలు నిరసనలు కూడా వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నాగులుప్పలపాడు మండలం వినోదరాయునిపాలెంలో జరిగిన గ్రామ సభ రసాభాస అయింది. రెవెన్యూ అధికారుల తీరుపై గ్రామస్థులు ధ్వజమెత్తారు. జన్మభూమి సభ కోసం ఏర్పాటు చేసిన టెంట్లు పీకేసి నిరసన తెలిపారు. అక్కడక్కడ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.



దొనకొండలో జరిగిన సభలో గర్భిణులకు సీమంతాల సందర్భంగా చీర సారె అందజేస్తున్న మంత్రి శిద్దా రాఘవరావు

తీరిపోతున్న ఆయుష్

పూర్వీకులు అడవుల్లో లభించే ఆకులు, అలములు, మూలికలతో తయారు చేసిన ఆయుర్వేద మందులను వాడి వ్యాధులు నయం చేసే వారు. క్రమేణా ఆయుర్వేద, హోమియో మందుల వినియోగం తగ్గి ఇంగ్లీషు మందుల వినియోగం పెరిగింది. వీటి వాడకంతో ఇతరత్రా దుష్పరిణామాలు కలుగుతుండటంతో ప్రజలు తిరిగి ఆయుర్వేదం, హోమియో వైద్యంపై ఆసక్తి చూపుతున్నారు. అందుబాటులో ఆయుర్వేద వైద్య శాలలు ఉన్నప్పటికి, వైద్యులు, సిబ్బంది కొరతతో సక్రమంగా సేవలు అందడం లేదు.

కనిగిరి, జనవరి 5: వైద్య విధానపరిషత్‌లో ఆయుష్ శాఖ ఎప్పటి నుంచో ఒక భాగంగా ఉంది. అరకొర వైద్యులు, సిబ్బంది అసౌకర్యాల మధ్య అద్దెగదుల్లో కొన్నిచోట్ల ఆసుపత్రులు నడుస్తున్నాయి. మరికొన్నిచోట్ల లక్షల వ్యయంతో అన్ని హంగులతో నిర్మించిన భవనాలు ఉన్నప్పటికి...సిబ్బంది లేక ఏళ్ళతరబడి తలుపులు తెరుచుకోవటం లేదు. జిల్లాలో 38 ఆయుర్వేద,ఎన్ఆర్‌హెచ్ఎం ఆయుర్వేద వైద్యశాలలున్నాయి.

జిల్లాలో 25 డాక్టర్ పోస్టుల ఖాళీ

జిల్లాలో 35 ఆయుర్వేద, 16 హోమియో, నాలుగు యునానీ వైద్యశాలలు ఉన్నాయి. వాటిలో 25 ఆసుపత్రుల్లో డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆయుర్వేద వైద్యశాలల్లో 15 మంది రెగ్యులర్ డాక్టర్లు ఉండగా, 20 చోట్ల డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఎన్ఆర్‌హెచ్ఎం వైద్యశాలల్లో వైద్యాధికారులు లేరు. హోమియోపతి వైద్యశాలలు 16 ఉండగా నాలుగు చోట్ల డాక్టర్ల కొరత ఉంది. నాలుగు యునానీ వైద్యశాలలు ఉండగా..ఒక వైద్యాధికారి పోస్టు ఖాళీగా ఉంది. ఇక ఏఎంఎన్‌లు, కాంపౌండర్లు, అటెండర్లు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కనిగిరి నియోజకవర్గంలో ఏడు ఆయుర్వేద వైద్యశాలలు ఉండగా వీటిలో సీయస్‌పురం, అరివేముల ఆసుపత్రులకు మాత్రమే రెగ్యులర్ డాక్టర్లు ఉన్నారు. డీజీపేట, కంబాలదిన్నె, నందనవనం, మొగళ్ళూరు, కనిగిరి, పీసీపల్లి ఆయుర్వేద వైద్యశాలల్లో వైద్యాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఆయా వైద్యశాలలు మూతపడ్డాయి. సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండగా తలుపులు తెరిచేవారు కరువయ్యారు. అయితే వైద్యుల కొరత తీవ్రంగా ఉండటంతో ఉన్న వైద్యులు ఒక్కొక్కరికి నాల్గు, అయిదు చోట్ల బాధ్యతలు అప్పగించడంతో తగిన సేవలు అందించలేకపోతున్నారు. వైద్యులు లేనిచోట కాంపౌండర్లు అరకొర సేవలు అందిస్తున్నారు. పదవీ విరమణ చేసిన వారి స్థానంలో నియామకాలు జరుగడం లేదు.

అందని వైద్య సేవలు

డాక్టర్లు, సిబ్బంది కొరతతో ఆయుర్వేద వైద్యం ప్రజలకు దూరమైంది. ఆయుర్వేద వైద్యం చేయించుకుంటే గ్యాస్ట్రిక్ ట్రబుల్, పక్షవాతం, బీపీ, షుగర్, బొల్లిమచ్చలు, కాళ్ళవాపులు, కిడ్నీలో రాళ్ళు, చర్మవ్యాధులు, కాలేయం వంటి వ్యాధులు నయమవుతాయని ప్రజల నమ్మకం. అయితే వైద్య సేవలు అందించే డాక్టర్లు లేకపోవడంతోపాటు మందులు అర కొరగానే ఉంటున్నాయి. ఏడాదికి రూ. 50 వేల విలువగల మందులు పంపిస్తారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందులు రావటం లేదు. దీంతో ప్రజలు గత్యంతరం లేక అల్లోపతి వైద్యాన్నే అనుసరిస్తున్నారు. వైద్యాధికారులు, సిబ్బంది కొరత వల్ల ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య తగ్గిపోతోంది. ఇప్పటికైనా ఆయుష్ వైద్యశాలలకు డాక్టర్లు, సిబ్బందితో పాటు మందులు కొరత తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆసుపత్రి ఉన్నట్టే తెలియదు



- దాదిబోయిన రాజశేఖర్, మొగుళ్ళూరు

మా గ్రామంలో ఆయుర్వేద ఆసుపత్రి ఉన్నట్టు కూడా తెలియదు. ఒక భవనంలో అద్దెకు తీసుకొని ఆయుర్వేద ఆసుపత్రి అని రెండేళ్లుగా బోర్డుపెట్టారేకాని డాక్టర్, సిబ్బంది, ఎవరూ లేరు. దీంతో ఆయుర్వేద సేవలు అందటం లేదు.

డాక్టర్ , సిబ్బందిని నియమించాలి



- ఎన్. సుబ్రమణ్యం, మొగుళ్ళూరు

ఆయుర్వేద ఆసుపత్రి గ్రామ నడిబొడ్డున ఏర్పాటు చేయాలి. డాక్టర్‌ను, కాంపౌండర్‌ను, సిబ్బందిని ఏర్పాటుచేయాలి. అల్లోపతి మందులతో ఈ వ్యాధులు నయం కావటంలేదు. ఆయుర్వేద ఆసుపత్రికి తగినన్ని మందులు సరఫరా చేసి గ్రామస్థులకు ఆయుర్వేద వైద్యసేవలు అందించాలి.

సీపీఎస్‌కు వ్యతిరేకంగా 9న ఆందోళన


- పెన్షన్ సాధన సమితి కన్వీనర్ శ్రీనివాసరావు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 5 : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న అన్ని తాలూకా కేంద్రాల్లో చేపట్టనున్న ధర్నాలను జయప్రదం చేయాలని పెన్షన్ సాధన సమితి జిల్లా కన్వీనర్ బండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్‌జీవో భవన్‌లో శుక్రవారం వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం పెన్షన్ సాధన సమితిని ఎంపిక చేశారు. కన్వీనర్‌గా బండి శ్రీనివాసరావుతోపాటు సభ్యులుగా పి. రమణారెడి(యూటీఎఫ్), కేవజి కీర్తి (ఏపీటీఎఫ్-1938), కె. శరత్‌బాబు (ఎన్‌జీవో సంఘ కార్యదర్శి), ఎం. మోహన్‌రెడ్డి (ఏపీటీఎఫ్-257), చల్లా శ్రీనివాసరావు (ఎస్టీయూ), పులి శ్రీనివాసరావు (పీఆర్‌టీయూ), చల్లా శ్రీనివాస్ (పీఆర్ మినిస్టీరియల్), సుద్దపల్లి ప్రసాద్ (సీపీఎస్), పి. చెంచయ్య (నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం), కొత్తపల్లి మంజేష్(సీపీఎస్ ఎంప్లాయీస్)ను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎన్‌జివో సంఘ నాయకులు అడకా స్వాములు, ఆర్.సిహెచ్. కృష్ణారెడ్డి, ఎన్. శ్రీనివాసరావు, కె. శివకుమార్, సయ్యద్ నాసర్‌మస్తాన్‌వలి, ఆదిశేషు, ఆర్. పున్నయ్య, లక్ష్మయ్య, ప్రసాద్, బి. పద్మకుమారి, ఎన్.వి. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి సంక్రాంతి కప్ క్రికెట్ పోటీలు

- రావినూతలలో ఏర్పాట్లు
- పాల్గొననున్న 16 జట్లు
- వివరాలు వెల్లడించిన కారుసాల

మేదరమెట్ల: జనవరి 5 : మండలంలోని రావినూతలలో ఈనెల 9 నుంచి అంతర్ రాష్ట్ర సంక్రాంతి క్రికెట్ కప్ పోటీలు జరుగుతాయని గ్రామ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుసాల నాగేశ్వరరావు తెలిపారు. రావినూతల స్టేడియంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పోటీల వివరాలను ప్రకటించారు. తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 16 జట్లు పాల్గొంటున్నాయన్నారు. టర్ఫ్ పిచ్‌పై 20-20 ఫార్మాట్‌లో నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో పోటీలు ఉంటాయన్నారు. ఆటగాళ్లకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కారుసాల తాతారావు జ్ఞాపకార్థం విజేతకు రూ. 75 వేలు, రన్నర్స్‌కు యర్రా శ్రీదేవి, ముప్పవరపు రఘురాంల జ్ఞాపకార్థం రూ. 50 వేలు, తృతీయ స్థానం సాధించిన జట్టుకు ఎలైన్ డెయిరీ సౌజన్యంతో రూ. 25వేలు, నాల్గో స్థానంలో నిలిచిన జట్టుకు చప్పిడి హనుమంతరావు జ్ఞాపకార్థం రూ. 10వేల నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు.. వీటితో పాటు మ్యాన్ ఆఫ్ ద టోర్నమెంట్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ ఫీల్డర్ అవార్డులు ఉంటాయన్నారు.



రావినూతల స్పోర్ట్సు అండ్ కల్చరల్ అసోసియేషన్ విడుదల చేసిన పోస్టర్

లారీలపై విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

సంతమాగులూరు, జనవరి 5: అక్రమ గ్రానైట్ వ్యాపారంపై మైనింగ్ & విజిలెన్స్ అధికారులు ఉక్కుపాదం మోపి జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం జంక్షన్‌లో శుక్రవారం తెల్లవారుజామున గ్రానైట్ తరలిస్తున్న వాహనాలను, వాటిలో తరలిస్తున్న రాళ్ళకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. మూడులారీలకు సరైన పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసి పుట్టావారిపాలెం పోలీసుస్టేషన్‌కు తరలించారు.

సంక్షిప్తం



ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

విద్యా వికాసంపై ప్రదర్శనలు

బల్లికురవ, జనవరి 5: మండలంలోని పలు పాఠశాలల్లో విద్యా వికాసంపై ప్రదర్శనలు, ఆటలు పాటలు పోటీలు జరిగాయి. వెలమవారిపాలెంలో సర్పంచ్ మామిళ్లపల్లి ప్రవీణ్‌కుమార్ ప్రదర్శనలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కొణిదెన, అంబడిపూడి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు జి.సత్యకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు, జనవరి 5: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సంతమాగులూరు హైస్కూలు విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థినులను ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, ఎంపీడీవో శ్రీనివాసకుమార్, ఎంఈవో కోటేశ్వరరావు, తదితరులు అభినదించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయుడు ఆనంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న బీమా మిత్ర

బీమా చెక్కుల పంపిణీ

సంతమాగులూరు, జనవరి 5: మండలంలోని కొమ్మాలపాడు గ్రామానికి చెందిన వయ్యకంటి మస్తాన్‌బీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. మస్తాన్‌బీ చంద్రన్న బీమాలో నమోదయి వుండటం వలన సహజ మరణం కింద 2 లక్షలరూపాయల విలువ గల చెక్కును శుక్రవారం నాయకులు వయ్యకంటి దరియావలి, బీమా మిత్ర గోవిందమ్మ కుటుంబసభ్యులకు అందజేశారు.

సినిమాలు

అద్దంకి

వీఎన్ఎస్ - హలో
మినీ వీఎన్ఎస్ - ఒక్క క్షణం
కళామందిర్ - ఎంసీఏ
శ్రీరామ - టు కంట్రీస్

మేదరమెట్ల

నారాయణ చిత్రాలయ -ఎంసీఏ

ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలి

8 ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

అద్దంకిటౌన్, జనవరి 5: ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారించాలని శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం అద్దంకి నగర పంచాయతీ పరిధిలోని 11, 8వ వార్డులలో జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. 11వ వార్డులో జరిగిన జన్మభూమి మాఊరు సభకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ , ఆర్డీవో కె.శ్రీనివాసరావులు హజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు రేషన్ డీలర్లుకు మధ్య సమన్వయ లోపం ఉందని, వేలిముద్రలు పడకపోతే ఆ విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలియజేయకుండా నేలల తరబడి వారిని చుట్టూ తిప్పుకుంటున్నారన్నారు. పించన్‌కోసం ఆధార్ కార్డులో వయస్సు మార్పు చేసుకుంటున్నారని, వయస్సు మార్చు చేసుకోని ప్రభుత్వ పథకాలకు దూరం కావద్దన్నారు. మెప్మా ద్వారా విద్యార్థులకు అందుతున్న స్కాలర్ షిప్‌లను, చంద్రన్న బీమా బాండ్లను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్ పర్సన్ పరిమి దయామణి, కమిషనర్ డివిఎస్ నారాయణరావు, వైస్ ఛైర్మన్ చిన్ని శ్రీనివాసరావు, కౌన్సిలర్ రంగిశెట్టి సుభాషిణి, గార్లపాటి శ్రీనివాస రావు, ప్రత్యేక అధికారి ఎంవి. సుబ్బారావు, హౌసింగ్ డీఈ ఎన్.వెంకట స్వామి, హౌసింగ్ ఏఈ కోటేశ్వరరావు, టీపీఎస్‌వో సాంబశివరావు, డిప్యూటీ తహసీల్దార్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని కలవకూరు, ఉప్పలపాడు గ్రామాలలో శుక్రవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా కొత్తగా మంజూరు అయిన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. పలు సమస్యలపై 83 అర్జీలు వచ్చాయని ఎంపీడీవో హేమాద్రి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో తహసీల్ధార్ పాలపర్తి బ్రహ్మయ్య, కలవకూరు గ్రామ సర్పంచ్ కాలువ వకీలా, ఉప్పలపాడు సర్పంచ్ కొమ్మతోటి యలమందమ్మ, ఎంఈవో విజయకుమార్, ఎపీయం వెంకటేశ్వర్లు, ఏఎస్‌వో అమర్‌నాధ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంగులూరు, జనవరి 5: మండలంలోని బూదవాడ, చిన్నమల్లవరం గ్రామాల్లో శు క్రవారం సర్పంచులు మల్లే వెంకటేశ్వర్లు, కొండ్రగుంట గోవిందమ్మ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మండల ప్రత్యేకాధికారి సింగయ్య, తహసీల్దార్ పి.పార్వతి, ఏఈలు ఆచారి, రామ్‌కుమార్, బ్రహ్మయ్య, ఈమని సుబ్బారావు, ఏపిఎం అనూరాధ, ఆర్ఐ రామకృష్ణ, రమణ, స్థానిక నాయకులు కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు అలవల రామి రెడ్డి, కెవిఆర్ తదితరులు పాల్గొన్నారు.



ఉపకారవేతనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

మేదరమెట్ల, జనవరి 5: జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే విద్యేతోనే సాధ్యమని తహసీల్దార్ శివ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని బొడ్డువానిపాలెం, పి గుడిపాడు గ్రామాలలో జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామ సభల్లో అధికారులు విద్య వికాసం గురించి వివరించారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందాలంటే పిల్లలకు విద్యాబుద్దులు నేర్పించాలన్నారు. చంద్రన్న బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో బొడ్డువానిపాలెం, పిగుడిపాడు సర్పంచ్‌లు ఆ రుమూళ్ల సంతోషం శామ్యూల్, శానం వెంకటేశ్వర్లు లు, వ్యవసాయాధికారి ప్రసాదరావు, ఏఈలు ప్రసాద్, హరిత, దీపక్ రెడ్డి, ఏపీఎం దేవరాజ్, ఏపీవో గాయత్రి లక్ష్మి, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

బల్లికురవ, జనవరి 5: ప్రజలు తమ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ తహసీల్దార్ సింగారావు అన్నారు. శుక్రవారం మండలంలోని పెదఅంబడిపూడి, గుంటుపల్లి గ్రామాలలో జన్మభూమి మా ఊరు గ్రామ సభలు జరిగాయి. అంబడిపూడి బీసీ కాలనీవాసులు తమకు రక్షిత నీరు అందడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్. ఎపీవో మురళీ ఎంపీఎం సుబ్బారావు, ఇన్‌చార్జి ఎంఈవో వెంకటేశ్వరరావు వ్యవసాయాధికారిణి కుమారి, సర్పంచ్‌లు మందలపు శ్రీలక్ష్మి, కంభంపాటి కోటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు, జనవరి 5: జన్మబూమి-మాఊరు కార్యక్రమంలో బాగంగా శుక్రవారం మండలంలోని మిన్నెకల్లు, మక్కెనవారిపాలెం గ్రామాలలో సర్పంచ్‌లు ఏలూరి పద్మావతిశ్రీనివాసరావు, తన్నీరు గురువులు అధ్యక్షతన జన్మభూమి మాఊరు గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసకుమార్, తహసీల్దార్ సుధాకరరావు, ఏలూరి శ్రీనివాసరావు, తన్నీరు పుల్లయ్య, వసంతవేణు, ఏఈలు వెంకట్, శ్రీనివాసరావు, ప్రకాష్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

పురసేవా యాప్ ద్వారానే పట్టణాభివృద్ధి సాధ్యం

8 అసిస్టెంట్ డైరెక్టర్ చిట్టిబాబు

అద్దంకిటౌన్ , జనవరి 5: పటణాభివృద్ధి పురసేవా యాప్ ద్వారానే సాధ్యమని, ప్రతి ఒక్కరూ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, యాప్ గురించి అధికారులు, సిబ్బంది, విస్తృత ప్రచారం చేయాలని మున్సిపల్ శాఖ అసిస్టెంట్ డైరేక్టర్ డి.చిట్టిబాబు అన్నారు. శుక్రవారం నగర పంచాయతీ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ అద్దంకి నగర పంచాయతీలో వార్డుల వారీగా ఉన్న సమస్యల పరిష్కారానికి స్టార్స్ ఇ వ్వడం జరుగుతుం



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ శాఖ ఏడీ చిట్టిబాబు

దని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా నగర పంచాయితీలో త్వరలో సర్వే బృందం పర్యటించనున్నట్లు తెలిపారు. పురసేవా యాప్‌ల వినియోగంలో ఒంగోలు, చీరాల, మార్కాపురం, అద్దంకి ముందున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో అన్ని మున్సిపాలిటీలలో ఆధార్ అనుసంధానంతో కూడిన బయోమెట్రిక్ అమలు చేయడం జరుగుతుందని, తొలిసారి అద్దంకి నగర పంచాయతీలో రెండు రోజుల క్రితం బయోమెట్రిక్ విధానాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డివియస్ నారాయణరావు, మేనేజర్ సత్యనారాయణమూర్తి, ఏఈ శ్రీరామమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

ఒంగోలుకు తరలి వెళ్ళిన అర్చకులు

సంతమాగులూరు, జనవరి5: మండలంలోని ప్రధాన ఆలయాలలో అర్చకులుగా సేవలందిస్తున్న వేద పండితులు శుక్రవారం జిల్లా కేంద్రం ఒంగోలులో జరిగిన అర్చకుల సమావేశానికి తరలి వెళ్లారు. శుక్రవారం ఒంగోలులో అర్చకుల సమస్యలు వాటి పరిష్కారం కొరకు అర్చకుల జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆలయాలలో చాలిచాలని వేతనాలతో కొందరు అర్చకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, చిన్న చిన్న ఆలయాలలో హుండీలను ఎత్తేయాలని, అర్చకుల వేతనాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించి వాటి పరిష్కారం కొరకు అర్చక సంఘం చర్యలు చేపట్టాలని తీర్మాణం చేయడం జరిగిందని అర్చక సంఘం జిల్లా కార్యదర్శి కొండకావూరి సీతారాంప్రసాద్ తెలిపారు. త్వరలో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాచార్య తుర్లపాటి ఉమామహేశ్వర శర్మ, తుర్లపాటి శ్రీకాంత్ శర్మ, కె.సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా శ్రీనివాస కల్యాణం



చెన్నకేశవస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీనివాస కల్యాణం



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, జనవరి 5: మండలంలోని చందలూరు గ్రామంలో శ్రీ భూనీళ సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీనివాస కల్యాణాన్ని బ్రహ్మశ్రీ సద్గురు శివ కేశ జగన్నాధ భక్త సమాజం వారు వైభవోపేతంగా నిర్వహించారు. 15 మంది దంపతులు కల్యాణంలో పాల్గొన్నారు. శివ కేశవ జగన్నాధం భక్త సమాజం వారి కోలాటం భక్తులను అలరింపజేసింది. కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి కుమార్తె సుధారాణి పాల్గొన్నారు. ఈ కార్య క్రమాన్ని ఆలయ కమిటీ ఛైర్మన్ పల్లపోతు శ్యామ్ సుందరరావు, బెల్లం కొండ దశరధ రామయ్య పర్యవేక్షించారు.

ఎమ్మెల్యే రవికుమార్ ప్రత్యేక పూజలు

చెన్నకేశవ స్వామి ఆలయంలో స్థానిక శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలక మండలి సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికి పూజల అనంతరం సత్కరించారు. ఆలయ పునరుద్దరణకు భూరీ విరాళం అందజేసిన దివంగత నువ్వెల వెంకట సుబ్బయ్య, రాగమ్మ చిత్ర పటం వద్ద ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ మేనేజర్ సందిరెడ్డి రమేష్, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో లక్ష కుంకుమార్చన

వేటపాలెం, జనవరి 5: రావూరిపేటలోని శ్రీ చెన్నకేశస్వామి ఆలయంలో శ్రీరామసేవా సంఘం, శ్రీసీతారామ మహిళా సంఘం ఆధ్వర్యంలో రాజ్యలక్ష్మి అమ్మవారికి శుక్రవారం లక్షకుంకుమార్చనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమార్చనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.



సంక్షేమ పథకాలకు పెద్దపీట

స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత

చల్లారెడ్డిపాలెం(వేటపాలెం), జనవరి 5: టీడీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి అమలు చేస్తోందని స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి, బాపట్ల పార్ల మెంట్ నియోజక వర్గం ఇన్‌చార్జి పరిటాల సునీత పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెంలో జరిగిన జన్మ భూమి-మాఊరు గ్రామ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ముఖ్యమం త్రి సందేశాన్ని అధికారులు చదివి వినిపిం చారు. ఈ సందర్భంగా మంత్రి సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదో విడత జన్మభూమిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్నారని తెలిపారు. గ్రామాల్లో అధికారులు పది రోజుల పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించే ఏర్పాటు చేశారని తెలిపారు. కొత్తగా హిజ్రాలకు పింఛన్లు మంజూరు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు చంద్రన్న పెళ్లి కానుకలు, కిడ్నీ బాధితులకు పింఛన్లు వంటి అనేక సంక్షమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టారన్నారు. మహిళలకు చంద్రన్న పసుపు కుంకమ కింద రూ.4,900 కోట్లు అందించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రెండు నిర్దిష్టమైన లక్ష్యాలతో జన్మభూ మిని రూపొందించారన్నారు. గ్రామం అభివృద్ధి, అర్హులకు సంక్షేమ పథకాలు అమలు వంటివి గ్రామ స్థాయిలోని అధికారులు అందించేలా రూపొందించారన్నారు. నాయిన పల్లి ఎత్తిపోతల పథకం ద్వారా చల్లారెడ్డిపా లెంలోని రెండు వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. కలె క్టర్ వినయ్‌చంద్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, పింఛన్లు, లబ్ధిదారులకు అందించడం జరుగు తుందని తెలిపారు. మార్చి ఒకటో తేదీ నుంచి కొత్తగా మంజూరైన పింఛన్లకు నగదు అందించడం జరుగుతుందని తెలిపారు. ముగ్గుల పోటీల్లో మహిళలు వేసిన ముగ్గు లను మంత్రి పరిశీలించారు. మహిళలు ని ర్వహించిన కోలాటాన్ని తిలకించారు. స్త్రీశిశు సంక్షేమ శాఖ, వ్యవసాయశాఖ ఏర్పాటు చేసి న స్టాల్స్‌ని పరిశీలించారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ మురళీ, స్త్రీశిశు సంక్షేమ శాఖ పిడీ సరోజిని, ఎంపీపీ బండ్ల తిరుమాదేవి, సర్పంచి తుపాకుల నాగమ్మ, చీ రాల మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎంపీడీవో కే నేతాజీ, తహసీల్దార్ కేఎల్ మహేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు పృధ్వి చంద్రమో హన్, ఎంపీటీసీ, జన్మభూమి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే ఆమంచి



ముగ్గులు పరిశీలిస్తున్న మంత్రి సునీత

సానుకూల ఆలోచనతో ఒత్తిడి దూరం

డీఎస్పీ ప్రేమ్ కాజల్



మాట్లాడుతున్న డీఎస్పీ ప్రేమ్ కాజల్

చీరాల, జనవరి 5: సానుకూల ఆలోచ నా విధానం(పాజిటివ్ థింకింగ్)తో ఒత్తిడిని తొలగించవచ్చని డీఎస్పీ డాక్టర్ ప్రేమ్‌కాజల్ అన్నారు. విజ్ఞాన భారతి జూనియర్ కళాశా లలో శుక్రవారం స్ట్రెస్‌మేనేజ్‌మెంట్‌పై వివిధ విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహిం చారు. కళాశాల డైరక్టర్ మేజర్ తోటరోశయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు డీఎస్పీ ప్రేమ్‌కాజల్, సైకాలజిస్ట్ డాక్టర్ సందీప్, సీఐ సూర్యనారాయణలు హాజరయ్యారు.

మహాసభలను జయప్రదం చేయాలి

చీరాల, జనవరి 5: ఈ నెల 8, 9, 10 తేదీలలో కనిగిరిలో జరగనున్న సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సీపీఎం నాయకులు శుక్ర వారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి ఎన్.బాబూరావు, డి.నాగేశ్వరరావు, ఎం.వస ంతరావు, కె.యలమంద పాల్గొన్నారు.

గర్భిణి మృతి కేసులో నిందితుల అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ప్రేమ్ కాజల్

చీరాల, జనవరి 5: చిన గంజాం మండలం కడవకుదురుకు చెందిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ వెంకటేష్ భార్య మంజువైష్ణవి(22) అనుమానాస్పద మృతి కేసులో నిందితులను కడవకుదురులో శుక్ర వారం చినగంజాం ఎస్ఐ సురేష్ అరెస్టు చేశారు. చీరాల డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ప్రేమ్ కాజల్ వివరాలు వెల్లడించారు. ఒంగోలు స త్యనారాయణపురంకు చెందిన పాపిన సు బ్బారావు, పద్మల కుమార్తె మంజు వైష్ణవిని కడవకుదురుకు చెందిన సీఆర్‌పీఎఫ్ కానిస్టే బుల్ వెంకటేష్ మంజు వైష్ణవిని 2016 మే 26న ప్రేమ వివాహం చేసుకున్నాడు. అదనపు కట్నం కోసం వెంకటేష్ కుటుంబసభ్యులు తరచూ వేధించేవారు. ఈ క్రమంలో గత శని వారం ఐదు నెలల గర్భిణీ అయిన మంజువై ష్ణవి అనుమానాస్పదస్థితిలో మృతి చెందింది. వెంకటేష్ తల్లి రమాదేవి తన కోడలు ఉరివే సుకుని ఆత్మహత్య చేసుకుందని పోలీసులకు తెలిపింది. అయితే స్థానికులు వైష్ణవి, వెంకటే ష్‌లు గొడవపడ్డారని పోలీసుల విచారణలోతె లిపారు. ఈ నేపథ్యంలో మృతురాలి తల్లిదం డ్రులు పద్మ, సుబ్బారావు తమ కుమార్తె వైష్ణ విని అదనపు కట్నం కోసం నిరంతరం హింసి స్తుడేవారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు శుక్రవారం కడవకుదురులో నిందితుడు వెంక టేష్, అతని సోదరుడు కృష్ణారావు, తల్లి రమా దేవిలను అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపర చనున్నట్లు తెలిపారు. సమావేశంలో చిన గంజాం ఎస్ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతోనే సమాజం అభివృద్ధి

చీరాల, జనవరి 5: చదువుతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ అడ్డగడ వేణుగోపాల్ అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బుర్లవారిపాలెంలో శుక్ర వారం విద్యావికాసంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వ హించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. స్థానిక సెయింట్‌మార్క్స్ లూథ రన్ కళాశాలలో విద్యావికాసంపై అవగాహన కల్పించారు. మండలంలోని తోటవారిపాలెంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేకాధికారిణి, ఏడీఏ రాజకుమారి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, వైస్ ఎంపీపీ పాల్గొన్నారు. మున్సి పల్‌పరిధిలోని 13, 14, 15 వార్డులలో జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభలలో వైఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పేదలకు ఉచిత న్యాయ సహాయం

చీరాల, జనవరి 5: వార్షికాదాయం రూ.లక్ష లోపు ఉన్న వారు ఉచిత న్యాయస హాయం పొందవచ్చని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాస్ పేర్కొన్నారు. మున్సి పల్ పరిధిలోని 26వ వార్డు వినాయకుడి గుడి వద్ద శుక్రవారం రాత్రి మండల న్యాయ సేవాధికారసంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. జూనియర్ సివిల్‌జడ్జి ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి శనివారం జరిగే లోక్‌అదాలత్, జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకో వటం మంచి మార్గమన్నారు.

న్యాప్కిన్ డిస్ట్రాయిర్ అందజేత



న్యాప్‌కిన్ డిస్ట్రాయిర్‌తో ఉపాధ్యాయినులు

చీరాల, జనవరి 5: విద్యార్థినులకు ఉప యోగపడే న్యాప్కిన్‌డిస్ట్రాయిర్‌ను ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులు శుక్రవారం 15వ వార్డులో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో కస్తూర్బా బాలికలకు అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సేవా కార్యక్రమా లలో భాగంగా తమ వంతు సహకారం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ మురళి, మున్సిపల్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, ఇన్నర్‌వీల్‌క్లబ్ ప్రతినిధులు ఝాన్సీరాణి, నళిని పాల్గొన్నారు.

సంక్షిప్తం

విద్యార్థినులకు సైకిళ్ళు ఎంతో ఉపయోగం

చీరాల, జనవరి 5: విద్యార్థినులకు సైకిళ్ళు ఎంతో ఉపయోగకరమైనవని కస్తూర్బా పాఠశాల హెచ్‌ఎం బాబు అ న్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యావికాసం అనే అంశంలో భాగంగా స్కూల్ విద్యార్థినులు తమ సైకిళ్ళతో హారంగా ఏర్పడ్డారు.

ఈవ్‌టీజింగ్‌పై అవగాహన



మాట్లాడుతున్న ఏఎస్సై రాంబాబు

చీరాల, జనవరి 5: స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం ఈవ్‌టీజింగ్‌పై షీటీమ్ ఏఎస్ఐ రాంబాబు అవగాహన కల్పిం చారు. ఎవరైనా ఈవ్‌టీజర్‌గా పోలీసు రికార్డులలో ఎక్కితే భవిష్యత్‌లో వారు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగానికి అర్హులు కాకుండా పోతారని తెలిపారు. కార్యక్ర మంలో షీటీం కానిస్టేబుళ్ళు అనూష, మాణిక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

కొత్తపేట(చీరాల), జనవరి 5: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక ఏకెపీ జూనియర్ కళా శాలలో శుక్రవారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం కళా శాల అధ్యాపకులు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి కొత్తపేట పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు.

సినిమాలు

చీరాల

మోహన్	- హలో
సంగం	- ఎంసీఏ
సాయిప్యాలెస్	- ఒక్కక్షణం
శాంతి	- 2 కంట్రీస్

దర్శి



చిన్నారులకు అన్నప్రాసన

ముండ్లమూరు, జనవరి 5 : పెద ఉల్లగల్లు హరిజనవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అన్నప్రాసన జరిగింది. సర్పంచ్ జిల్లెలమూడి పార్వతీచౌదరి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కుసుమకు మారి, అంగన్‌వాడీ టీచర్లు మరియమ్మ, రాధాప్రియ, సావిత్రిదేవి, విజయలక్ష్మి, చైతన్యభారతి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి

కురిచేడులో పాలిటెక్నిక్ కళాశాల

జన్మభూమి గ్రామసభలో మంత్రి శిద్దా రాఘవరావు హామీ

కురిచేడు, జనవరి5: విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవ రావు అన్నారు. బయ్యవరంలో సర్పంచ్ బొల్లేపల్లి ఆంజనేయులు అధ్యక్షతన శుక్రవారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శిద్దా రాఘవ రావు మాట్లాడారు. అంతకుముందు కురిచేడులో ప్రమాదవశాత్తూ మృతిచెందిన అల్లూరి వెంకటేశ్వర్లు భార్య నాగలక్ష్మికి చంద్రన్న బీమా కింద మంజూరైన రు.5 లక్షల చెక్కును అందించారు. బయ్యవరంలో అగ్ని ప్రమాద బాధితుడు నూనె ప్రసన్నకు రు.10వేల రూపాయలు అందజేశారు. తహసీల్దార్ ద్వారా మరింత సాయం అందేలా చూస్తానన్నారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. పావలా వడ్డీ రుణాలు రు.6 లక్షల వరకు అందించారు. అనంతరం గ్రామసభకు హాజరైన గ్రామస్థులతో మాట్లాడారు. కురిచేడు మండలంలో రు.30 కోట్లతో సాంఘిక సంక్షేమ పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. త్వరలో నిర్మాణం పూర్తిచేసుకుని 1600మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. త్వరలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. పెద్దవరం గ్రామం రోడ్డునుంచి భూమాయపాలెం వరకు 4.4కి.మీ దూరంలో రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.పాఠశాలకు బల్లలు అందజేసిన రామమోహనరావు ను మంత్రి సత్కరించారు. జన్మభూమి రాష్ట్ర పరిశీలకులు ఏకె ఝా, దర్శి నియోజక వర్గ ప్రత్యేకాధికారి రవి, ఎంపీడీవె శ్రీనివాస రావు, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంఈవో వస్రాం నాయక్, సీడీపీవో పద్మావతి, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుసెట్టి పాపారావు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న మంత్రి శిద్దా రాఘవరావు

సంక్షిప్తం



నాగిరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న ప్రముఖులు

వార్డు సభ్యుడి మృతికి సంతాపం

తాళ్లూరు జనవరి 5: తాళ్లూరు పంచాయతీ ఒకటో వార్డు మాజీ సభ్యులు లోకిరెడ్డి(బొబ్బిలిపులి) మృతి పట్ల శుక్రవారం పలువురు సంతాపం వ్యక్తం చేశారు. నాగిరెడ్డి మృతి దేహాన్ని ఎంపీపీ జి.మోషే, జెడ్పీటీసీ సభ్యుడు మారం వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ ఐ.పెద్దిరెడ్డి, టీడీపీ మాజీ అధ్యక్షుడు షేక్ కాలే షావళి, టీడీపీ అధికారప్రతినిధి మన్నేపల్లి సమర తదితరులు సందర్శించి నివాలు అర్పించారు.

సమస్యల పరిష్కారానికి కృషి



బీమా పత్రాన్ని అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

తాళ్లూరు, జనవరి 5 : ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి దోహదపడుతుందని తహసీల్దార్ కేవీ కృష్ణారావు చెప్పారు. విఠలాపురంలో శుక్రవారం తహసీల్దార్ కేవీ కృష్ణారావు, తురకపాలెంలో ఎంపీడీవో ఎం. రాజేష్‌బాబు ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడగా, తురకపాలెం సభలో ఎంపీడీవోఎం.రాజేష్‌బాబు మాట్లాడారు. విఠలాపురం గ్రామంలో చంద్రన్న బీమా నగదు మంజూరు అనుమతి పత్రాన్ని ఎంపీపీ జి.మోషే, జెడ్పీటీసీ సభ్యుడు మారం వెంకటరెడ్డి, తదితరులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు విజయకుమారి, పంబానాగేశ్వరరావు, బి.ఓబులరెడ్డి,శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

ముండ్లమూరు, జనవరి 5 : స్థానిక ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయురాలు వైకేఎల్ జాస్మిన్ రూ.10వేలను పాఠశాలకు విరాళం అందజేశారు.విద్యార్థుల అల్పాహారం కోసం ఆ మొత్తాన్ని హెచ్‌ఎం పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి అందించారు.

దర్శి సినిమాలు

వెంకటేశ్వర : హలో
శ్రీనివాస : ప్రాజెక్టు జెడ్
శివశంకర్ : మిడిల్ క్లాస్ అబ్బాయి
భాస్కర్ : ఒక్క క్షణం



చంద్రన్న బీమా చెక్కు అందిస్తున్న మంత్రి రాఘవరావు

మంత్రి దృష్టికి బయ్యవరం సమస్యలు

కురిచేడు , జనవరి 5: తమ గ్రామాభివృద్ధికి సహకరించాలని బయ్యవరం గ్రామానికి చెందిన బొల్లేపల్లి ఆదినారాయణ మంత్రి శిద్దా రాఘవరావును కోరారు. జన్మభూమి గ్రామసభ నిర్వహణకు వచ్చిన మంత్రికి ఆయన వినతి అందజేశారు పెద్దవరం తారురోడ్డు నుంచి భూమాయపాలెం వరకు 4.4కి.మీ మేర రోడ్డు నిర్మిస్తే బయ్యవరం గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా సదుపాయం మెరుగుపడుతుందన్నారు. గ్రామంలో 30 మందికి పింఛన్లు, గృహాలు మంజూరు చేయాలని అభ్యర్థించారు. సాగర్ కాలువపై బ్రిడ్జి నిర్మించాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు.

రసం పీల్చే పురుగు నివారణకు సూచనలు

ముండ్లమూరు, జనవరి 5 : మిరప పంటలో రసం పీల్చు పురుగు ఉండడంతో రైతులకు ఎక్కువగా నష్టం కలుగుతుందని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త జాహ్నవి చెప్పారు. దాని నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని, పోలానికి రక్షణగా జొన్నపైరు వేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలని పేర్కొన్నారు.

గ్రామసభలకు 187 వినతులు

కురిచేడు , జనవరి 5: దేకనకొండ, బయ్యవరం గ్రామాలలో ఆయా సర్పంచ్‌ల అధ్యక్షతన శుక్రవారం శుక్రవారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించగా, 187 వినతులు అందినట్టు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. దేకపకొండలో 127 అర్జీలు, బయ్యవరంలో 60 అర్జీలు అందినట్టు ఆయన వివరించారు. వాటన్నంటినీ పరిష్కరిస్తామని అభయమిచ్చారు. జన్మభూమి కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాస రావు, ఎంఈవో వస్రాంనాయ్‌లు పాల్గొన్నారు.

దళితవాడలో ఇల్లు దగ్ధం

కురిచేడు, జనవరి 5 : స్థానిక దళిత వాడలో గురువారం సాయంత్రం నూనె సాయన్న ఇల్లు దగ్ధమయింది. ఈ అగ్ని ప్రమాదంలో రు.15 వేల నగదు, బియ్యం, దుస్తులు, ధ్రువపత్రాలు కాలిపోయినట్టు సాయన్న తెలిపారు. వినుకొండ అగ్నిమాపక దళం వచ్చి మంటలను పూర్తిగా అదుపు చేసింది.

విద్యా వికాసంపై ర్యాలీ

ముండ్లమూరు, జనవరి 5 : అందరూ చదవాలి-అందరూ ఎదగాలి అనే నినాదంతో పెద ఉల్లగల్లు విద్యార్థులు, ఉపాధ్యా యులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎస్‌కె మస్తాన్ వలి మాట్లాడుతూ విద్య,వికాసం పేరుతో ర్యాలీలు నిర్వ హిస్తున్నట్టు చెప్పారు.ఇంటందరూ చదువుకుంటే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిప్పిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు బి లింగారావు, కామిశెట్టి శంకరరావు, శ్రీనివాసరావు, రామిరెడ్డి, అబ్దుల్లా, సునీత పాల్గొన్నారు.

నేడు విద్యుత్ నిలిపివేత

ముండ్లమూరు, జనవరి 5 : స్థానిక సబ్‌స్టేషన్‌కు మరమ్మతులు నిర్వహించనున్న దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్టు ఏఈ టి అశోక్‌కుమార్ తెలిపారు.



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న పాపారావు

ఆటల పోటీలు ప్రారంభం

దర్శి, జనవరి 5 : విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు ఎంతో అవసరమని మాజీ ఎంఎల్‌ఏ నారపుశెట్టి పాపారావు పేర్కొన్నారు. స్థానిక సంస్కృతి విద్యాలయంలో ఒంగోలు డివిజన్ స్థాయి కస్తూర్బా పాఠశాలల విద్యార్థునులకు నిర్వహించిన ఆటల పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. అసూయ, ద్వేషాలు విడనాడి స్ఫూర్తిదాయకంగా మెలగాలని సూచించారు. ఒంగోలు డివిజన్‌లోని 10 కస్తూర్బా పాఠశాలకు చెందిన 200 మందికి విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. దర్శి, ముండ్లమూరు, కొత్తపట్నం, కస్తూర్బా పాఠశాలల ప్రత్యేక అధికారులు వై అరుణకుమారి, ఏ సునీత, వి అరుణ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ సూరె చినసుబ్బారావు, దర్శి ఎంపీపీ పూసల సంజీవయ్య, పొట్టిశ్రీరాములు కళాశాల డైరెక్టర్ వైవీ సుబ్బయ్య, ఎంఈవో కె రఘురామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎం నేతల శ్రమదానం

ముండ్లమూరు, జనవరి 5 : స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం మండల సీపీఎం నాయకులు శ్రమదానం నిర్వహించారు. ఆస్పత్రి ఆవరణలో చిల్లచెట్లు తొలగించడంతో పాటు చెత్త చెదారాన్ని తొలగించారు. పరిశుభ్రత పాటించాలని సీపీఎం పార్టీ ముండ్లమూరు, తాళ్ళూరు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ వెల్లంపల్లి ఆంజనేయులు అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించకపోవడంతో శోచనీయమన్నారు. బి హనుమంతరావు, మేడికొండ శేషగిరి, పాలపర్తి యాకోబు, కత్తి తిరుపతమ్మ, మల్లేశ్వరి, కృష్ణ, సుబ్బారావు, మీరావలి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కృషి

ముండ్లమూరు, జనవరి 5 : పేదల అభ్యున్నతే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ సభ్యుడు కొక్కెర నాగరాజు అన్నారు. పెద ఉల్లగల్లులో శుక్రవారం జన్మభూమి గ్రామసభ జరిగింది. సర్పంచ్ జిల్లెలమూడి పార్వతీ చౌదరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాలలోని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం తదితర సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఈ మాలకొండారెడ్డి, తహసీల్దార్ బి గంగాధరరావు, ఈఓఆర్‌డీ బి చూడామణి, పంచాయితీరాజ్ ఏఈ ఎం వెంకటేశ్వర్లు, ఎంఈవో ఇండ్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు నాగరాజు

క్యాలెండర్ ఆవిష్కరణ

దొనకొండ, జనవరి5 : స్థానిక విశ్వభారతి పాఠశాల యాజమాన్యం రూపొందించిన క్యాలెండర్‌ను తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లు శుక్రవారం ఆవిష్కరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆయన సూచించారు.అందించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ మల్లెల. రామిరెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.



దొనకొండలో పరిశ్రమలు

రెండు మూడు నెలల్లో ఏర్పాటు చేస్తాం : మంత్రి శిద్దా రాఘవరావు

దొనకొండ 5 : రెండు మూడు నెలల్లో దొనకొండలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపడతామని రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు చెప్పారు. వెంకటాపురంలో శుక్రవారం దర్శి నియోజకవర్గం ప్రత్యేకాధికారి బి.రవి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి సభకు మంత్రి మాట్లాడారు. దొనకొండలో ఎయిర్ పోర్టు ఏర్పాటుకు కూడా చర్యలు చేపడుతున్నామన్నారు. దొనకొండ చుట్టుపక్కలా 50 కిలోమీటర్ల దూరంలో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాపారావు, దర్శి ఏఎంసీ చైర్మన్ సూరె సుబ్బారావు, జన్మభూమి రాష్ట్ర పరిశీలకులు ఆనంద్ కిశోర్‌జా, జెడ్పీకో ఆప్షన్ సభ్యుడు షేక్.మగ్బూల్‌అహ్మద్, మండల నోడల్ అధికారి బాష తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో అనుమల్ల రాజేందర్, గ్రామ సర్పంచ్ తోటా రాజేశ్వరి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి ఘన సత్కారం : వెంకటాపురం చేరిన మంత్రి శిద్దా రాఘవరావును ఎంపీపీ నాగులపాటి గాలెమ్మ, శివకోటేశ్వరరావు, వెంకటాపురం సర్పంచ్ తోటా రాజేశ్వరి తదితరులు సత్కరించారు.

అలరించిన నృత్యాలు : జన్మభూమిలో విద్యా వికాసం కార్యక్రమం నిర్వాహణలో ఎంఈవో సాంబశివరావు ఆధ్వర్యంలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు సభలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు.



మంత్రిని సన్మానిస్తున్న సర్పంచ్ దంపతులు



బసిరెడ్డిపల్లిలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సంజీవయ్య

పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

ఎంపీపీ పూసల సంజీవయ్య

దర్శి, జనవరి 5 : పేదల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని దర్శి ఎంపీపీ పూసల సంజీవయ్య తెలిపారు. బసిరెడ్డిపల్లి, బొట్లపాలెం, రామచంద్రాపురంలో శుక్రవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. బసిరెడ్డిపల్లిలో తహసీల్దార్ బి సత్యనారాయణ, రామచంద్రాపురంలో వ్యవసాయాధికారి సంగమేశ్వరరెడ్డి, బొట్లపాలెంలో పంచాయితీరాజ్ ఏఈ ప్రసాద్ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంజీవయ్య మాట్లాడుతూ అర్హులందికీ రేషన్‌కార్డులు, పక్కాగృహాలు, పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. టీడీపీ అధికారంలోనికి వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధిని గుర్తించి ప్రజలు సంపూర్ణ మద్దతు అందించాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బసిరెడ్డిపల్లి ఎంపీటీసీ సభ్యుడు కేసరి శ్రీనివాసరెడ్డి, బొట్లపాలెం, బసిరెడ్డిపల్లి, రామచంద్రాపురం సర్పంచులు శాగం అంజిరెడ్డి, పాశం నాగమ్మ, ఆదిలక్ష్మి, రాష్ట్ర కనీస వేతన సవరణ సంఘం డైరెక్టర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

ముండ్లమూరు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మందలపు వెంకట్రావు అన్నారు. పులిపాడులో శుక్రవారం సర్పంచ్ వి రామనాయక్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించగా, ఎంపీపీ మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం వెంకటరెడ్డి, పశువైద్యాధికారి దేవారెడ్డినాయక్, ఎస్ఐ ఎం శివనాంచారయ్య, పీఎం జ్యోతి ప్రసాద్‌బాబు, ఏఈలు హనుమాన్‌బాబు, అశోక్‌కుమార్, రవిశంకర్ శ్రీనివాసరావు, సర్పంచ్ రామానాయక్, ఎంపీటీసీ సభ్యులు భూక్యా బుజ్జి తులసీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్లేట్ల పంపిణీ

ముండ్లమూరు, జనవరి 5 : పాఠశాలలు దాతల సహకారంతోనే అభివృద్ధి చెందుతాయని పెద ఉల్లగల్లు యూపీ పాఠశాల హెచ్‌ఎం తిప్పిశెట్టి శ్రీనివాసులు అన్నారు. మోతుకూరి సుబ్బారావు జ్ఞాపకార్థం వారి కుమార్తెలు మాగులూరి సుబ్బమ్మ, సంపూర్ణ విద్యార్థులకు శుక్రవారం ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కామిశెట్టి శంకరరావు, మందలపు సునీత, సుగుణవతి ఉన్నారు.



ప్లేట్లు అందజేస్తున్న నిర్వాహకులు

జిల్లా స్థాయి పోటీలకు దొనకొండ విద్యార్థినులు



ఆటల పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

దొనకొండ, జనవరి 5 : స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థినులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రత్యేకాధికారిణి పద్మావతి తెలిపారు. దర్శిలో జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో వారు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని చెప్పారు. పరుగు పందెంలో డి.సుజాత, తిరుపతమ్మ, యమున, ఖోఖోలో తిరుపతమ్మ, సుప్రియ, గాయత్రి, కబడ్డీలో డి సుకన్య ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన బాలికలను, వారికి తర్ఫీదు అందించిన పీయిటీ ఉపాధ్యాయిని గీతాకల్యాణిని ప్రత్యేకాధికారి అభినందించారు. క్రీడా రంగంలో విద్యార్థులు మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పలువురు అభినందించారు.

ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రమణయ్య

దర్శి, జనవరి 5 : ధర్మాన్ని కాపడడం అందరి బాధ్యతని సీనియర్ సివిల్ జడ్జి ఎస్ రమణయ్య పేర్కొన్నారు. జముకులదిన్నెలో శుక్రవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ చట్టాలు ధర్మ సూత్రాలతో ముడిపడి ఉన్నాయని చెప్పారు. ప్రజలంతా స్వేచ్ఛగా జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. కక్షలు, విద్వేషాలు విడిచిపెట్టి ప్రశాంత జీవనం సాగించాలని సూచించారు. ప్రస్తుతం విడాకుల కేసులు అధికంగా వస్తున్నాయని చెప్పారు. వివాహం జరిగిన ఏడాదిలోపు విడాకుల కోసం కేసు వేయకూడదని సూచించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మాగం సుబ్బారావు, న్యాయవాదులు పరిటాల సురేష్, బి చెన్నకేశవులు, బసవేశ్వరరావు, స్టానిలీ పాల్, సంఘసేవకుడు జీవీ రత్నం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



మాట్లాడుతున్న మంత్రి రాఘవరావు

15 వేల మందికి అన్నదానం

కురిచేడు, జనవరి 5 : అన్నిదానాల్లో కల్లా అన్నదానం గొప్పదని రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. పొట్లపాడు గుత్తికొండ రామయోగి స్వామి తిరునాళ్ళు గురువారం వైభవంగా జరిగాయి. కాకతీయ కమ్మ సత్రంలో నిర్వహించిన అన్నదానంలో 15 వేలమంది పాల్గొన్నారు. కుల మతాలకు అతీతంగా అన్నదానం చేయాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు బొల్లేపల్లి ఆదినారాయణ, వీరగంధం కోటయ్య, పావులూరి కోటిలింగయ్య, కిలారి కొండయ్య, యాదగిరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యా వికాసం



అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్

దొనకొండ, జనవరి 5 :ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్స్‌పల్ కె.వెంకటేశ్వరరావు సూచించారు. జన్మభూమిలో భాగంగా శుక్రవారం నిర్వహించిన విద్యా వికాసం కార్యక్రమంలో భాగంగా దొనకొండ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో పోటీతత్వం నెలకొల్పాలని, విలువైన సమయాన్ని వృథా చేయకుండా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని ఆయన సలహా ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం వివిధ చర్యలు చేపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్‌ఎం రంగయ్య, అధ్యాపకులు మహలక్ష్మీదేవి, ఖాదర్, నాగబ్రహ్మం పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

దర్శి, జనవరి 5 : మండల ఏఐటీయూసీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా వై జగన్, ఉపాధ్యక్షుడిగా ఎస్ సుబ్బారెడ్డి, కోశాధికారిగా ఎ సుబ్బారెడ్డి, గౌరవ సలహాదారునిగా ఎ వెంకటరెడ్డి, కార్య దర్శిగా మురళి, ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా జె నాగేశ్వరరావు, కార్యదర్శులుగా చాంద్‌బాషా, జి కోటిరెడ్డి, వి సుబ్బారెడ్డి, ఆఫీస్ కార్యదర్శిగా సోమశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కె జీవరత్నం ఆధ్వర్యంలో కార్యవర్గ ఎన్నికలు జరిగాయి.

సీపీఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

గుడ్లూరు, జనవరి 5: గుడ్లూరులో సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 8,9,10 తేదీలలో కనిగిరిలో జరగనున్న పార్టీ 12వ మహాసభలు జయప్రదం చేయాలని స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమీపం నుండి శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గంటెనపల్లి వెంకటేశ్వర్లు ర్యాలీని ప్రారంభించారు. మండల స్థాయి పార్టీ నాయకులు, సానుభూతి పరులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు హాజరై జయప్రదం చేయాలని నాయకులు కోరారు.

పెదపవని ఎస్టీ కాలనీలో మౌలిక వసతులు కరువు

- రెండేళ్లుగా తాగునీటికి అగచాట్లు
- అంతర్గత మట్టిరోడ్లతో ఇక్కట్లు
- పూరిల్లు, గుడిసెలలో నివాసాలు

లింగసముద్రం, డిసెంబర్ 30: మండలంలోని పెదపవని ఎస్టీ కాలనీలో కనీస మౌలిక వసతులు కరువవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. సుమారు 250 కుటుంబాల వారు నివశించే ఈ కాలనీలో ము ఖ్యంగా తాగునీరు, పక్కా గృహాలు, సరైన రహదారి సౌకర్యాలు లేక పోవడంతో కాలనీవాసులు పలు ఇబ్బందులు పడుతున్నారు. పెదపవనిలోని మంచినీటి ట్యాంకు నుండి ఎస్టీ కాలనీకి తాగునీరందించేందుకు గడిచిన కొన్ని సంవత్సరాల క్రితం అంతర్గత మంచినీటి పైపులు, కుళాయిలు ఏర్పాటు చేశారు. అయితే గత రెండు సంవత్సరాల క్రితం నుండి మంచినీటి ట్యాంకు నుండి నీటి సరఫరా జరగడం లేదు. ఎస్టీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల ఎగువ భాగాన ఉన్న మంచినీటి పైప్‌లైన్‌లను డమ్మీ చేయడంతో నీటి సరఫరా కావడం లేదు. దీంతో అప్పటి నుండి కాలనీవాసులు తాగునీటికి నానా అగచాట్లు పడుతున్నారు. దీంతో తాగునీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయిలు తుప్పుపట్టి పోయాయి. అలాగే కాలనీకి మంచినీటిని అందించేందుకు ఉన్న నాలుగు బోర్లలో రెండు మరమ్మత్తులకు గురికాగా మరో రెండు బోర్ల నుండి మంచి నీరు అరకొరగా సరఫరా అవుతున్నాయి. అంతేగాక కాలనీలో ఉండే ఏకైక సేదబావి కూడా ఎండిపోయింది. దీంతో కాలనీవాసులు మంచినీటి కోసం నానా అగచాట్లు పడుతున్నారు. అయితే తాగునీటి కోసం కాలనీలోని ప్రతి ఇంటికి చెందిన వారు ప్రతి రోజూ 20 రూపాయలు వెచ్చించి రెండు బబుల్స్‌ను కొని దాహార్తిని తీర్చుకుంటున్నారు. ఇంకా ఇతర అవసరాల కోసం ఒక డ్రమ్ము నీటిని 20 రూపాయలకు కొని వినియోగించుకుంటున్నారు. అలాగే కాలనీలో కొందరికి పక్కా గృహాలు లేకపోవడంతో పూరిళ్ళలో, ప్లాస్టిక్ పరదాలతో వేసుకున్న గుడిసెలలో నివాసముంటున్నారు.

అంతేగాక కాలనీలో ఇటీవల మరుగుదొడ్లు నిర్మించగా వాటికి తలుపులు ఏర్పాటు చేయలేదు. అయితే తలుపులు ఏర్పాటు చేసిన తరువాత దీనిని వాడాలన్నా మంచినీరు కావాల్సి ఉంటుందని కాలనీ వాసులు చెప్పారు. కాలనీలో అంతర్గత మ ట్టిరోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని అయితే కాలనీలోని కొన్ని వీధులకు సిమెంటు రోడ్లు ఏర్పాటు చేశారని వారు తెలిపారు. ముఖ్యంగా మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అధికారులు కాలనీలో మంచినీటి ట్యాంకును నిర్మించడంతో పాటు కాలనీ పక్కనే ఉన్న వాగులో బోరు ఏర్పాటు చేసి మంచినీరు అందించాలని కాలనీవాసులు పేరం లక్షమ్మ, రవి, రమణమ్మ, శ్రీను, వెంకటేశ్వర్లు, దొడ్ల సరోజనమ్మ, లక్కె లక్షమ్మ తదితరులు చెప్పారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి తమ కాలనీలో కనీస మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.


తాగునీటిని కొనుగోలు చేసుకుంటున్న కాలనీలోని మహిళ


ప్లాస్టిక్ పట్టల డేరాలో నివాసముంటున్న రవి


ఒట్టిపోయిన చేదబావి


మరమ్మతులకు గురైన బోరు


తలుపులు లేని మరుగుదొడ్లు

గ్రామసభలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

ఉలవపాడు (కందుకూరు), జనవరి 5: బద్దిపూడి, కృష్ణాపురం గ్రామాలలో జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ సెక్రెటరీ నాగభూషణశర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని రేషన్‌కార్డులు, పింఛన్‌లు లేనివారు అర్జీలు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాల న్నారు. ఇళ్ళ స్థలాలు ఉండి ఇళ్ళు లేనివారు అర్జీలు పెట్టుకుంటే వెంటనే మంజూరు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకుం టారన్నారు. తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో ప్రభాకర్‌బాబు, బద్దిపూడి సర్పంచ్ రవి, తేదేపా నాయకులు వైస్ ఎంపీపీ గొత్తుల బ్రహ్మయ్య, చౌడబోయిన హరిబాబు, మానం శ్రీనివాసరావు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం, జనవరి5:సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మండల జన్మభూమి కమిటీ సభ్యులు ఘట్టమనేని సుబ్బారావు, బండారు సోమరాజులు తెలిపారు. మండలంలోని నలదలపూరు, కొండారెడ్డిపాలెం, కళవళ్ల గ్రామాలలో శుక్రవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్యమంత్రి సందేశంలో అధికారులు చదివి వినిపించారు. తదనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉన్నం వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ విజయ్‌శేఖర్, తహసీల్దార్ ఎస్‌వి సుబ్బారావు, ఏపిఎం లాజరు, ఏపిఓ సమీర్‌బాషా, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఏఈ ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, వెటర్నరీ ఏడి బ్రహ్మయ్య, పోకూరు పశువైద్యాధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం, జనవరి5: మండలంలోని తిమ్మారెడ్డిపాలెం గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు అధికారులను ప్రశ్నించారు. మండలంలోని తిమ్మారెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో గ్రామస్థులు తిమ్మారెడ్డి తదితరులు గ్రామంలోని పలు మంచినీటి బోర్లు మరమ్మత్తులకు గురై మంచినీటికి ఇబ్బందులు పడుతున్నామని అధికారుల దృష్టికి తెచ్చారు. తాము వెంటనే చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహసీల్దార్ టి వెంకటేశ్వరరావు చెప్పారు.

గుడ్లూరు, జనవరి5: మండలంలోని బసిరెడ్డిపాలెం, వెంకంపేట, మొగుళ్లూరు గ్రామాలలో జన్మభూమి-మా ఊరు సభలను శుక్రవారం వివిధ శాఖల అధికారులు ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. బసిరెడ్డిపాలెంలో 120 మంది విద్యార్థులకు సంబంధించి ఉపకారవేతనం కింద 1,45,000ల రూపాయల విలువ గల చెక్కులను ఈ విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. గ్రామసభల ద్వారా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నోడల్ ఆఫీసర్ నాగభూషణశర్మ అన్నారు. తహసీల్దార్ ఇందిరాదేవి, ఎంపిడిఓ శ్రీనివాసులు అధ్యక్షతన మూడు గ్రామాలలో జన్మభూమి-మా ఊరు సభలు శుక్రవారం జరిగాయి. ప్రభుత్వ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్‌కార్డులు, వృద్ధాప్య పింఛన్‌లు, పక్కా గృహాల నిర్మాణానికి వివిధ సమస్యలపై మూడు గ్రామాలలో 71అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పిండి పదార్థాల టాల్స్‌ను ఏర్పాటు చేసి కొంతమంది లబ్దిదారులకు సరుకులు అందజేశారు. వెంకంపేటలో ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు.


బద్దిపూడిలో మాట్లాడుతున్న నాగభూషణశర్మ


తిమ్మారెడ్డిపాలెంలో తాగునీటి సమస్యపై ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

సంక్షిప్తంగా



ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

లింగసముద్రం, జనవరి 4: లింగసముద్రంలోని కేఆర్ జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. శుక్రవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను గ్రామ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు అభినందించారు. ఈ సందర్భంగా హైస్కూల్‌లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి సర్పంచ్ నాగేశ్వరరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.సూర్యప్రకాశరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల అమలు చంద్రబాబుతోనే సాధ్యం

లింగసముద్రం, జనవరి5: పేద ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాల అమలు చేసేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్ డా. నూకసాని బాలాజీ చెప్పారు. మండలంలోని యర్రారెడ్డిపాలెంలో శుక్రవారం జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లింగసముద్రం ఎంపిడిఓ వై మహలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఓ కార్యక్రమంలో బాలాజీ మాట్లాడుతూ పేదల కోసం నిరంతరం పాటుపడేది చంద్రబాబేనని అన్నారు. అనంతరం రేషన్‌కా ర్డులు, రుణమాఫీ పత్రాలు, విద్యార్థులకు ఉపకారవేతనాలను పంపిణీ చేశారు. సర్పంచ్ కె.బాలచెన్నయ్య, టీడీపీ నాయకులు వేణుగోపాల్, బి ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కందుకూరు, జనవరి 5: పట్టణంలోని ప్రధాన 11కెవి లైన్ల పాత తీగలు మార్పుచేసి వాటిస్థానంలో ఇన్సులేటెడ్ కండక్టర్ వైర్లు ఏర్పాటుచేస్తున్నందున శనివారం పట్టణంలోని ఆది ఆంధ్రకాలనీ, కోటారెడ్డి నగర్, తూర్పు కమ్మపాలెం, మారెమ్మమిట్ట, ఖాజీపాలెం ప్రాంతాలలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పట్టణ ఏఈ టి.మధుబాబు ప్రకటనలో తెలిపారు.

నేడు చినలాటరపి, నాయుడుపాలెం గ్రామాలలో జన్మభూమి-మా ఊరు సభలు

గుడ్లూరు, జనవరి5: మండలంలోని చినలాటరపి, నాయుడుపాలెం రెండు గ్రామాలలో శనివారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో జన్మభూమి-మా ఊరు సభలను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ ఇందిరాదేవి, ఇఓఆర్‌డి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు సభలకు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే త్వరితగతిన ఆ సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు చేపడతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

విద్యతోనే సామాజిక, ఆర్థికాభివృద్ధి సాధ్యం

జన్మభూమి సభలలో ఎమ్మెల్యే పోతుల రామారావు

కందుకూరు, జనవరి 5 : విద్యతోనే వికాసం వస్తుందని, విద్యతో విజ్ఞానం పొందటంతో పాటు దాని ద్వారా సామాజిక, ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 13,14,15,16 వార్డులలో శుక్రవారం జరిగిన సభలలో ఆయన పాల్గొన్నారు. ఆయా వార్డులలో ప్రజల సమస్యలు ఆలకించటంతో పాటు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ప్రజలకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా స్కాలర్‌షిప్‌లు, చిన్నారులకు బాలామృతం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో ఏడాది లోపు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా చేయించారు. నాలుగు వార్డులలోను హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికాన్ని రూపు మాపగల శక్తి విద్యకు మాత్రమే ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ తమ పిల్లలను శ్రద్ధగా చదివించాలని కోరారు. శ్రీరామ్‌నగర్ ప్రాథమిక పాఠశాల, ఖాజీపాలెం ఉర్దూ పాఠశాల, శ్రీప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామసభలకు హాజరై ఆటలపోటీలలో పాల్గొని విద్యాభివృద్ధికి అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కాలేజీ నుంచి భారీ ప్రదర్శన నిర్వహించి పోస్టాఫీసు సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. విద్య యొక్క ప్రాధాన్యత, స్వచ్ఛ సర్వేక్షణ్- 2018, పారిశుధ్య కార్యక్రమాలపై ప్రచారం నిర్వహించటంతో పాటు కళాశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మున్సిపల్ మాజీవైస్ ఛైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, జన్మభూమి కమిటీ సభ్యుడు పిడికిటి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, మున్సిపల్ కమీషనర్ సిహెచ్.శ్రీనివాసన్, మున్సిపల్ ప్రత్యేకాధికారి కె.బ్రహ్మయ్య, మంగపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



15వ వార్డు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోతుల



పోస్టాఫీసు సెంటర్‌లో విద్యార్థుల మానవహారం

సంక్షిప్తంగా

జూపూడిని విమర్శిస్తే సహించం : మాలమహానాడు

కందుకూరు, జనవరి 5 : రాష్ట్రంలోని కోట్లాదిమంది దళితుల ప్రయోజనం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎస్‌సి కార్పోరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకరరావుని విమర్శించే అర్హత ఎవ్వరికీ లేదని మాల మహానాడు నాయకులు బొట్లగుంట శ్రీనివాసులు, గెంటెనపల్లి సూర్యనారాయణ, నల్లపు మధు, టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు మట్టిగుంట శ్రీనివాసరావు, జంగాల మాల్యాద్రి, మెండెం రమేష్, అండ్రా వెంకటేశ్వర్లు తదితరులు వేర్వేరు ప్రకటనల్లో విమర్శించారు. కొందరు స్వార్థపరులు ఆయనను విమర్శించటం ద్వారా పాపులారిటీ పొందాలని ప్రయత్నిస్తున్నారని అటువంటి వారికి దళితులు తగినబుద్ధి చెబుతారని వారు పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వంలో దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం జరుగుతున్న కృషిని చూసి ఓర్వలేక త్వరలో విజయవాడలో జరగబోయే సభకు 2 లక్షల మంది దళితులు హాజరుకానున్నారని జూపూడి చేసిన ప్రకటనతో వైసిపి నాయకులు తట్టుకోలేక కువిమర్శలు చేయిస్తున్నారని వారు ఆరోపించారు.



మాట్లాడుతున్న రామచంద్రరావు

విక్కిరాలపేట, జిల్లెలమూడిలలో జన్మభూమి - మా ఊరు

కందుకూరు, జనవరి 5 : మండలంలోని విక్కిరాలపేట, జిల్లెలమూడి గ్రామాలలో శుక్రవారం జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. జిల్లెలమూడిలో ఎంపీపీ గుళ్లా అనూరాధ, మండల ప్రత్యేకాధికారి బి. రామచం ద్రరావు, ఎంపిడిఓ జి. హనుమంతరావులు పాల్గొని గ్రామసభ నిర్వహించగా విక్కిరాలపేటలో జడ్‌పిటిసి కంచర్ల శ్రీకాంత్, తహసిల్దార్ నాగభూ షణం, ఇఓఆర్‌డి ఎం. అంజలీదేవిలు గ్రామసభ నిర్వహించారు. రేషన్‌కా ర్డులు, ఫించన్లు, చంద్రన్న కానుకలు, స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజా ప్రతినిధులు మేదరమిట్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

కందుకూరు

రాజ్	- ఒక్కక్షణం
యువరాజ్	- హేయ్ పిల్లగాడా
ప్రశాంతి	- 2కంట్రీస్
కోటేశ్వర	- ఖాకి
రాఘవ స్క్రీన్-1	- హలో
రాఘవ స్క్రీన్-2	- ఎంసీఏ

కందుకూరులో పీడీసీసీ బ్యాంక్ ఏటీఎం ప్రారంభం

కందుకూరు, జనవరి 5 : జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కందుకూరు బ్రాంచి ఎటిఎంను ఎమ్మెల్యే పోతుల రామారావు శుక్రవారం ప్రారంభించారు. పట్టణంలోని పామూరు రోడ్డులో ఉన్న పిడిసిసి బ్యాంక్ బ్రాంచి కింది అంతస్తులో ఎటిఎంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన రైతులు, ఖాతాదారులనుద్దేశించి ఎమ్మెల్యే పోతుల రామారావు మాట్లాడుతూ బ్యాంక్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. ఇకముందు నగదు డ్రా చేసుకునేందుకు బ్యాంకులో వేచి చూడాల్సిన అవసరం లేకుండా రైతులు కందు కూరులో పనులు చూసుకుని వెళ్తూ వెళ్తూ ఒక్క నిమిషంలో నగదు తీసుకెళ్లవచ్చునని ఆయన పేర్కొన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు బ్యాంకు సిబ్బంది కృషి చేయాలని ఆయన కోరారు. భవిష్యత్తులో హౌసింగ్ శాఖ ద్వారా గృహాలు మంజూరు చేసే లబ్దిదారులకు బిల్లుల చెల్లింపు, రుణలావాదేవీలు పీడీసీసీ బ్యాంకు ద్వారా జరిగేలా చూడాలని సూచించారు. పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ కండే శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బ్రాంచిలకు ఏటీఎం సౌకర్యం కల్పిస్తున్నామని, సంఘ సిఇఓలకు త్వరలో మైక్రో ఏటీఎంలు అందజేసి రైతులకు సత్వర సేవలు అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. సంఘాల ప్రెసిడెంట్లు, సిఇఓలు వారికి కేటాయించిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక అప్పులను తక్షణమే బట్వాడా చేస్తే సంక్రాంతి తర్వాత కొత్త అప్పులు మంజూరు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. బ్యాంక్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎన్.రాజయ్య మాట్లాడుతూ కందుకూరు బ్రాంచికి అన్ని సౌకర్యాలు సమకూర్చినందున సిబ్బంది, సంఘాల సిఇఓలు అవగాహనతో పనిచేసి బ్యాంకు అభివృద్ధికి పాటుపడాలని కోరారు. రైతులు టెక్నాలజీని అందిపుచ్చుకునేలా సంఘాల సిఇఓలు ప్రోత్సహించాలని, వారంతా రూపే కార్డులు ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పిడిసిసి బ్యాంక్ డైరక్టర్ పూసపాటి సుబ్బరాజు, పిఏ సిఎస్‌ల అధ్యక్షులు సిహెచ్ వీరబాబు, దామా మల్లేశ్వ రరావు, గట్టమనేని నరసింహ్మాం, గంగినేని మధు, చౌడూరి చెంచురామయ్య, జి.వి.రమణయ్య, ఈదర రమేష్‌బాబు, ముప్పా ప్రసాదు, బ్రాంచి మేనేజరు వై.మోహనరావు, సూపర్ వైజరు టిసిహెచ్ కొండపనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండోలో పతకాలు

కందుకూరు, జనవరి 5 : కేరళ రాష్ట్రంలోని పెయ్యనూరు పట్టణంలో జరిగిన 32వ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో కందుకూరు నుంచి తైక్వాండో క్రీడాకారులు పాల్గొని పలు పతకాలు సాధించటంతో పాటు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో నాల్గవ స్థానాన్ని కైవసం చేసుకున్నారని కోచ్ ఎండి హఫీజ్ తెలిపారు. ఎండి రమీజ్, బి. విజయకుమార్, డివిఎం సంజయ్ ఆదిత్, డి. హరిణిలు బంగారు పతకాలు సాధించగా బి. కార్తీక్‌శివకుమార్, సయ్యద్ అబ్దుల్ రహిమాన్, డి. భవ్యతేజ, ఎస్. హేమంత్‌రెడ్డిలు రజిత పతకాలు సాధించారని తెలిపారు. ఎస్‌కె అఫ్రోజ్, ఎస్‌కె సమీవుల్లాలు కాంశ్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను, వారిని ప్రోత్సహించిన కోచ్ హఫీజ్‌ను శుక్రవారం కందుకూరులో ఎమ్మెల్యే పోతుల రామారావు, మున్సిపల్ మాజీవైస్ ఛైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు తదితరులు అభినందించారు.



అభినందిస్తున్న ఎమ్మెల్యే పోతుల

ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులకు క్రీడాపోటీలు

కందుకూరు, జనవరి 5 : పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం క్రీడాపోటీలు నిర్వహించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులను రెడ్, బ్లూ, గ్రీన్, ఎల్లో క్లబ్‌లుగా విభజించి మూడు రోజులపాటు పోటీల నిర్వహ ణకు ఏర్పాట్లు చేయగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠ శాల ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బాలభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ వెంకట్

ప్రత్యేక నైపుణ్యం పెంచుకుంటేనే మనుగడ

కందుకూరు, జనవరి 5 : విద్యార్థులు తమతమ ప్రాధాన్య రంగాలలో ప్రత్యేక నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ రంగంలో మనుగడ సాగించగలుగుతారని అమెరికాలోని హాస్టన్ విశ్వవిద్యాలయ కంప్యూటర్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎన్.వెంకట్ విద్యార్థులకు ఉద్బోధించారు. శుక్రవారం స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ఆఖరు సంవత్సర విద్యార్థులకు విదేశీ విద్య - అవకాశాలు అనే అంశంపై అవగాహన కల్పించారు. డా. ఎన్.వెంకట్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో ప్రాథమికాంశాలపై పట్టు సాధిస్తే విదేశాలలో ఎంఎస్ సులువుగా పూర్తి చేయగలుగుతారని, విద్యార్థులు స్వతహాగా అకడమిక్ ప్రాజెక్టులను సమర్పించగలిగితే నూతన ఆలోచనలకు పునాది ఏర్పడుతుందన్నారు. కళాశాల ట్రెజరర్ కంచర్ల శ్రీకాంత్, ప్లేస్‌మెంట్ విభాగ ప్రతినిధులు బి.మురళి, ఆర్. గిరిప్రసాద్, పూర్వ విద్యార్థి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా మహాసభల జయప్రదానికై ర్యాలీ

కందుకూరు, జనవరి 5 : కనిగిరి పట్టణంలో ఈనెల 8న జరగనున్న సీపీఎం 12వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం కందుకూరు పట్టణంలో సీపీఎం నాయకులు స్కూటర్ ర్యాలీని స్థానిక ఆ పార్టీ కార్యాలయం వద్ద నుంచి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎస్‌ఏ గౌస్, డా.మువ్వాకొండయ్య, ఓ.రామకోటయ్య, డి.రామమూర్తి, ఎం.మల్లిఖార్జున, టి.వెంకటరావు, ఎస్.పవన్‌కుమార్, జి.శ్రీను పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

కొండపి

ఇసుక ట్రాక్టరు ఢీకొని వ్యక్తికి గాయాలు



కట్టావారిపాలెం (కొండపి), జనవరి 5: కామేపల్లి వైపు నుంచి కొండపి వస్తున్న ఇసుక ట్రాక్టర్ కట్టావారిపాలెం గ్రామానికి చెందిన ఆరికట్ల నరసింహం (57)ను వెనుక నుంచి ఢీ కొట్టడంతో గాయాలయ్యాయి. నరిసింహం సైకిల్‌పై మేత మోపు పెట్టుకుని వస్తుండగా శుక్రవారం రాత్రి కట్టావారిపాలెం సమీపంలో ఘటనజరిగింది. డ్రైవర్ పరారయ్యాడు. క్షత గాత్రుడిని 108 ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

సంక్షిప్తం



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచాలి

మర్రిపూడి, జనవరి 5 : పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచాలని ప్రవాసభారతీయుడు పాతూరి వెంకట్ కోరారు. శుక్రవారం చిలంకూరు ప్రాథమికోన్నత పాఠశాలలో తన సొంత నిధులు రూ.1లక్షతో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిని ఆయన ప్రారంభించారు. పాఠశాల పూర్వవిద్యార్థిగా జన్మభూమి స్ఫూర్తితో గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో డిజిటల్ తరగతి గదిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరచుకోవాలని కోరారు. అమెరికాలో స్థిరపడిన వెంకట్ తాను చదివిన పాఠశాలపై మమకారంతో సహకారం అందించినందుకు గ్రామస్తులు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ తానికొండ రమణమ్మ, నాయకులు తానికొండ రమేష్, కాంప్లెక్స్‌చైర్మన్ ఎం.రమేష్, ఉపాధ్యాయులు మమత, శ్రీనివాసరావు, జ్యోతిర్మయి, సంధ్యారాణి, సీఆర్‌పీ ఖాదర్ బాషా, గ్రామస్తులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వైజ్ఞానిక ప్రదర్శన

ఇలవర (కొండపి), జనవరి 5: మండలంలోని ఇలవర (నేతివారిపాలెం) గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవార జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు వైజ్ఞానిక అంశాలపై అవగాహన నిర్వహించారు. సాంకేతిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ప్రభుత్వ పాఠశాలలో బోధన తీరు విద్యార్థుల్లో మానసిక వికాసానికి ఉపరరిస్తుందని ఈ సందర్భంగా పలువురు అన్నారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం అనుపమ, ఉపాధ్యాయులు, హెల్త్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

8 లేక 9 తేదీల్లో ముసికి సాగరు నీరు

ఎమ్మెల్యే స్వామి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

కొండపి, జనవరి 5: ఈనెల 8 లేక 9వ తేదీలలో ఏదో ఒకరోజు ముసికి సాగరు నీరు విడులవుతుందని ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. శుక్రవారం రాత్రి కొండపిలోని మండల పరిషత్ అతిథి గృహంలో ఆయన రైతులు, నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను, సంతనూతలపాడు టీడీపీ ఇన్‌చార్జి బి.ఎన్. విజయకుమార్ విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు నాయుడు, ఇరిగేషన్ శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు సానుకూలంగా స్పందించడంతో ముసికి సాగరు నీరు వస్తున్నదన్నారు. సానుకూలంగా స్పందించిన వారందరికీ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించడం తోపాటు ఈ విషయంలో రైతు సంఘాలు, నాయకులు కూడా సకాలంలో స్పందించి ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి కూడా దోహదపడిందన్నారు. సీఈ తనతో శుక్రవారం మాట్లాడారని శనివారం సాయంత్రం ఇరిగేషన్ అధికారులు, తాను కొద్ది మంది రైతులు సాగరు కాల్వ వద్దకు పరిశీలించనున్నామని ఎమ్మెల్యే వివరించారు. గతంలో దివంగత దామచర్ల ఆంజనేయులు హయాంలో ముసికి సాగరు నీరిచ్చారని, తిరిగి టీడీపీ హయాంలోనే ముసికి సాగరు నీరు ఇస్తున్నారన్నారు. తాగు నీటి అవసరాల దృష్ట్యా ప్రభుత్వం స్పందించిందన్నారు. వీలైనంత వరకు 8 వ తేదీన, లేదా 9న ముసికి సాగరు నీరు వస్తుందన్నారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, మండల టీడీపీ అధ్యక్షుడు బొడ్డపాటి యల్లమందనాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల నారాయణస్వామి, గుండపనేని రామ్మూర్తి నాయుడు, చాగంరెడ్డి నరసారెడ్డి, తిప్పారెడ్డి క్రిష్ణారెడ్డి, రైతు నాయకులు వెజేండ్ల రవీంద్ర, రావిపాటి వెంకట్రావు, మిట్టపాలెం బాలయ్య పాల్గొన్నారు.

గర్భిణులకు ప్రయోజనకారి పీఎంఎంవీవై

డీఎంహెచ్‌వో రాజ్యలక్ష్మి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రాజ్యలక్ష్మి

ముప్పవరం (కొండపి) జనవరి 5: త్వరలో ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం మొదటిసారి గర్భం దాల్చే మహిళకు ఎంతో ఉపయోగ కరమని డీఎంఅండ్‌హెచ్‌వో రాజ్యలక్ష్మి అన్నారు.

శుక్రవారం మండలంలోని ముప్పవరం గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ అంబటి పావని అధ్యక్షతన జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామసభలో డీఎంహెచ్‌వో మాట్లాడుతూ మొదటిసారి గర్భం ధరించిన మహిళకు ఈ పథకంలో ప్రభుత్వం ఉచితంగా 5 వేల రూపాయలు అందిస్తుందన్నారు. గ్రామాల్లోని ప్రజలు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది సేవలను వినియోగించుకుని ఆరోగ్యంగా జీవించాలని ఆమె పిలుపునిచ్చారు. సభలో ఏఎంసీ చైర్మన్ రామయ్య చౌదరి మాట్లాడుతూ ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ రహితంగా సాగుతున్నాయన్నారు. ముప్పవరం గ్రామం కూడా ఎమ్మెల్యేకు చూపిన ఆదరణ మరువలేనిదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవూరి రత్తమ్మ, వైస్ ఎంపీపీ రావిపాటి మధుసూదనరావు, జన్మభూమి గ్రామ కమిటీ సభ్యుడు బత్తుల నారాయణస్వామి, మండల ప్రత్యేకాధికారి భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో ఎ. ప్రభాకరరావు, తహసీల్దార్ శ్రీశిల్ప, ఎంఈవో కె. సురేఖ, ఏవో వి. రాము, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో ధనుంజయవర్మ, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, పీఆర్ ఏఈ ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముప్పవరం హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. హైస్కూల్ పీఈటీ రవికిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులు యోగా చేసి అబ్బుర పరిచారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుశీలాదేవి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చిన్నారులకు బోగిపళ్లు పోశారు. మధ్యాహ్నం మిట్టపాలెం గ్రామంలో జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని అధికారులు హామీనిచ్చారు. కార్యక్రమంలో చిన్నం వీరాస్వామి పాల్గొన్నారు.

ప్రపంచ బ్యాంకు ఏజెంటుగా టీడీపీ ప్రభుత్వం

పొన్నలూరు, జనవరి 5 : టీడీపీ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుకు ఏజెంటుగా వ్యవహరిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ చంద్రన్న విలేజ్ మాల్స్ తీసుకురావడం వెనుక చాలా కుట్ర దాగి వుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావుల వెంకయ్య అన్నారు.

మండల కేంద్రమైన పొన్నలూరులో చౌడరెడ్డి భవన్‌లో నరసింగరావు అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ మండల నాల్గవ మహాసభలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్ లాంటి మతోన్మాదశక్తులు ఈ దేశంలో ప్రశ్నించేవారిని హత్యలు చేస్తూ భయభ్రాంతులు సృష్టిస్తున్నాయన్నారు. ఈ మహాసభలో మండల నూ తన కార్యదర్శిగా వెంకట శేషారెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి అరుణ, మండల నాయకులు ఎన్ గురవయ్య, కాట్రగడ్డ నరసింగరావు, ఎం లక్ష్మీనారాయణ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీ మూలగుంటపాడు

8 వరుసగా నాలుగోసారి



సిమెంటు రోడ్లను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ చుక్కా కిరణ్

సింగరాయకొండ రూరల్, జనవరి 5: మేజర్ పంచాయతీ మూలగుంటపాడు, కలికివాయి ఉత్తమ పంచాయతీ స్థానాలలో నిలవడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మూలగుంటపాడు పంచాయతీ వరుసగా నాలుగోసారి ఉత్తమ పంచాయతీగా ఎంపికవడం పట్ల సర్పంచ్ చుక్కా కిరణ్‌కుమార్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలు అభివృద్ధి పనులు, మహిళా సంఘాలు అభివృద్ధి బాట పట్టి ఆదర్శంగా నిలవడంతో ఈ గ్రామం ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. ఈ పంచాయతీలో సుమారు 7,145 మంది జనాభా, 1650 కుటుంబాలు ఉన్నాయి. పలు వీధులలో సిమెంటు రోడ్లు నిర్మించారు. ప్రస్తుతం రూ.2 కోట్లతో వేస్తున్న సీసీ రోడ్లు చివరి దశకు చేరుకున్నాయి. 150 కి పైగా పబ్లిక్ కుళాయిలు ఏర్పాటు చేసి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామంలో ప్రధాన రోడ్డుతో పాటు వీధులలో వందల సంఖ్యల్లో ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేశారు. కళాశాలలు, స్కూళ్లు అనేకం ఉన్నాయి. గ్రామంలో రూ.5లక్షలతో తడి, పొడి చెత్త కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్మికుల ద్వారా పారిశుధ్య పనుల సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రత చేశారు. గ్రామంలో డ్వాక్రా గ్రూపు సభ్యులు ఉన్నారు. వీరికి లక్షల రూపాయల రుణాలు అందించి సీఐఎఫ్ పథకంలో స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు పొందారు. చంద్రన్న బీమాలో అత్యధికంగా పేర్లు నమోదు చేసుకున్నారు. అభివృద్ధిని చూసి జిల్లా, రాష్ట్రాధికారులు నాలుగోసారి ఉత్తమ పంచాయతీ సర్పంచ్‌గా చుక్కా కిరణ్‌ను ఎంపిక చేయడంపట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటడం, ప్రజలకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించి వారి ఆదరణను పొందిన ఘనత చుక్కా సొంతం.



చాలా ఆనందంగా ఉంది

మండలంలోని మేజర్ పంచాయతీ అయిన మూలగుంటపాడుకు వరుసగా నాలుగోసారి ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. ప్రజాప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు. సమష్టి కృషితో పంచాయతీలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. దాని ఫలితమే ఉత్తమ పంచాయతీ పురస్కారం.

- చుక్కా కిరణ్, సర్పంచ్



చెంబుకు శవయాత్ర

ఇలవర (కొండపి), జనవరి 5 : బహిరంగ మల విసర్జన కార్యక్రమం నిషేధమని తెలియపరుస్తూ శుక్రవారం నాడు మండలంలోని ఇలవర (నేతివారిపాలెం) గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, హెల్త్ సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ భారత్ కోసం నినదించారు. కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం అనుపమ, గ్రామ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

సమాజ వికాసమే అభివృద్ధికి మూలం : స్వామి

మర్రిపూడి : సమాజ వికాసంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని శాసనసభ్యులు డాక్టర్ బాలవీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం వేమవరం గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతికోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ముఖ్యంగా విద్య, వికాసం కోసం కోట్లాదిరూపాయలు ఖర్చు పెడుతుందని పేర్కొన్నారు. విద్యోన్నతిపథకం ద్వారా సమాజంలోని అణగారిన వర్గాలకు విదేశీ విద్యను అందిస్తోందని చెప్పారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వివరించారు. గ్రామాలలో మౌలిక వసతులు మెరుగుపరిచి నియోజకవర్గాన్ని ఆదర్శంగా నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కూచిపూడి, గార్లపేట పంచాయితీరాజ్ రహదారిని ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలోకి మార్పినట్లు వెల్లడించారు. ధ్వంసమైన రహదారి అభివృద్ధికి త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్ళుగా తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న గ్రామప్రజలకు నాలుగురోజులలోగా రామతీర్థం జలాశయం నుండి నీటిని అందించనున్నట్లు ఎమ్మెల్యే స్వామి చెప్పారు. అందుకోసం జరుగుతున్న పనులను అంతకు ముందు ఆయన పరిశీలించారు. గ్రామస్తులు ఐకమత్యంతో వ్యవహరించి గ్రామాభివృద్ధికి బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం చంద్రన్నకానుకలను, విద్యార్థులు ఉపకారవేతనాలను, రేషన్‌కార్డులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు, జడ్పీటీసీ సభ్యులు తుళ్ళూరి నరసింహారావు, సర్పంచ్‌లు కె.కోటిలింగం, కొండారెడ్డి, ఎంపీటీసీ గడ్డం సుబ్బులు, కూచిపూడి సర్పంచ్ సీ.హెచ్.మహలక్ష్మమ్మ, టీడీపీ నాయకులు రేగుల వీరనారాయణ, చెరెడ్డి నరసారెడ్డి, బొంతు హనుమారెడ్డి, కిలారు ఆంజనేయులు, తహసీల్దార్ సుబ్బారావు, ఈవోఆర్డీ కె.రాజశేఖర్, ఏఈలు డి.దాసు, విశ్వనాథ్, వెంకటేశ్వర్లు, రామలింగయ్య, మోహన్ రెడ్డి, పశువైద్యాధికారి సురేశ్, ఏపీవో వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

పొన్నలూరు : పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మీ ఆశీస్సులివ్వండని ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం మండలంలో సుంకిరెడ్డిపాలెం, ముప్పాళ్ల మూరివారిపాలెం, చెరుకూరు గ్రామాలలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. సుంకిరెడ్డిపాలెం గ్రామసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలు ముందు వారికి సేవ చేయాలనే లక్ష్యంతో అధికారులను మీ గ్రామాలకు పంపుతున్నానని అర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్‌లు, గృహాలు ఇవ్వాలనే ఉద్దేశంతో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తరువాత సుంకిరెడ్డిపాలెం గ్రామానికి 2కోట్ల 93 లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. విద్యావికాసానికి కూడా ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. బాలికలకు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు బడికొస్తా పథకం కింద 9వ తర గతి చదువుతున్న బాలికలకు సైకిళ్ళ పంపిణీ, బాలికలలో ఆత్మవిశ్వాసం నింపడానికి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇవ్వడం, ఆడపిల్లలు మధ్యలో బడి మానివేయకుండా ఉండడానికి వారి చదువులు కొనసాగించడానికి కేజీబీవీ పాఠశాలను ఏర్పాటు చేయడం, పంచాయతీ రాజ్ సహకారంతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పిస్తున్నామని, దివ్యాంగులైన చిన్నారులకు ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన, అలాగే విద్యార్థులకు గుణాత్మక విద్యా కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. అనంతరం గ్రామంలోని అర్హులకు చంద్రన్న కానుకలు, చంద్రన్న బీమా చెక్కులు అలాగే అంగన్‌వాడీ పిల్లలకు అమృతహస్తం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మండవ వీరకుమారి, మండల పార్టీ కన్వీనర్ కొండ్రగుంట శ్రీనివాసరావు, స్పెషల్ అధికారి ఉమాదేవి, ఎంపిడిఓ పద్మజ, తహసీల్దార్ అహ్మద్ హుస్సేన్, జన్మభూమి కమిటీ సభ్యులు మండవ ప్రసాదు, డిఎస్‌పి ప్రకాష్‌రావు, కర్లా కోటిరెడ్డి, చెరుకూరి క్రిష్ణయ్య, చెరుకూరి సర్పంచ్, ముప్పాళ్ల మూరివారిపాలెం సర్పంచ్, అన్ని శాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


టంగుటూరులో శ్మశాన స్థలదాతను సత్కరిస్తున్న ఎంపీపీ చంద్రశేఖర్

జరుగుమల్లి : ప్రజా సమస్యలు పరిష్కారానికే జన్మభూమి గ్రామ సభ అని ఎంపీపీ పోటు పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం చింతలపాలెం, నర్సింగోలులో జరిగిన గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చదలవాడ బ్రహ్మేంద్రం, మేడికొండ ఈశ్వరమ్మ, ఎంపీటీసీలు మిడసల సరస్వతి, గొడసకొండ వరప్రసాద్, జన్మభూమి కమిటీ సభ్యులు నలమోతు వెంకటేశ్వర్లు, మాజీ మార్కెటింగ్ ఛైర్మన్ బెల్లం సత్యన్నారాయణ, కొనూరి యానాదిరావు, పోటు పెదబాబు, పోకూరి రవీంద్రబాబు, నరాల సోమయ్య, దామచర్ల శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

జమ్ములపాలెం(టంగుటూరు) : గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్ కోరారు. కాకుటూరివారిపాలెం, జమ్ములపాలెంలలో శుక్రవారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి జమ్ములపాలెం పెద్దలు అందిస్తున్న సహకారం ఇతరులకు ఆదర్శం కావాలన్నారు. ప్రభుత్వం అభివృద్ధి పనులలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు కృషి చేస్తుందని, అందుకే అభివృద్ధి పనులకు 70శాతం నిధులు అందిస్తున్న ప్రభుత్వం ప్రజల నుంచి 30 శాతం నిధులకు తోడ్పాటు కోరుతుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని, ఇందుకు గ్రామంలోని ఆర్థికంగా స్థితిమంతులైన వారు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా జమ్ములపాలెంలో హిందూ శ్మశానానికి కావలసిన ఎకరం భూమి దానం చేసేందుకు స్థానికుడు పులిపర్తి రాఘవేంద్రరావు ముందుకొచ్చారు. ఆయనకు సభ కృతజ్ఞతలు తెలిపింది. రాఘవేంద్రరావును అదే వేదికపై అందరూ ఘనంగా సన్మానించారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు రావూరి అయ్యవారయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సహకరించడం లేదంటూ పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు కావలసిన పనులు సక్రమంగా చేయాలని కార్యదర్శిని కోరారు. కాకుటూరివారిపాలెంలో జరిగిన సభలో మంచినీటి సమస్య పరిష్కారించాలని స్థానికులు కోరారు.

కమ్యూనిటీ హాల్ కావాలని స్థానిక ఎస్సీ కాలనీ ప్రజలు అడిగారు.జన్మభూమి కార్యక్రమం సందర్భంగా రెండు గ్రామాల్లో వైద్య శిబిరం,పశువైద్య శిబిరం,ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటుచేసి వైద్య సేవలు అందించారు.కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు పంపిణీ చేస్తూ వారందరికీ చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో జడ్పీటీసీ పటాపంజుల కోటేశ్వర మ్మ,తహశీల్దార్ ఎం రాజ్యలక్ష్మి, ఎంపీడీవో హనుమంతురావు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు కామని విజయకుమార్, బెజవాడ వెంకటేశ్వర్లు, జమ్ములపాలెం జన్మభూమి కమిటీ సభ్యుడు మక్కెన వెంకట్రావు, ఏపీఎం రాఘవరాసు, ఏపీఎం తూమాటి రాజారావు, వైద్యాధికారులు డాక్టర్ హరిబాబు, డాక్టర్ సుధీర్‌బాబు, డాక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

ఎస్సై కొట్టాడని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ఒంగోలు క్రైం, జనవరి 5 : ఓ కేసు విషయంలో పోలీసు స్టేషన్‌కు పిలిపించి ఎస్ఐ చేయిచేసుకోవడంతో మనస్తాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన శుక్రవారం రాత్రి ఉలవపాడులో జరిగింది. ఆటో ఫైనాన్స్ నిర్వహిస్తున్న బుర్రా ప్రభాకర్‌పై నిరంజన్ అనే వ్యక్తి ఉలవపాడు పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారు. దీంతో ప్రభాకర్‌ను ఎస్సై స్టేషన్‌కు పిలిచి దుర్భాషలాడడంతో పురుగు మందు తాగాడు. రిమ్స్ ఔట్‌పోస్టు పోలీసులకు ప్రభాకర్ ఫిర్యాదు చేశారు.

సంగమేశ్వరప్రాజెక్టు నీటిని పొన్నలూరు చెరువుకు కలపాలి

పొన్నలూరు, జనవరి 4: మండల కేంద్రమైన పొన్నలూరు చెరువుకు పాలేరు-మాకేరు నదులపై నిర్మిస్తున్న సంగమేశ్వర ప్రాజెక్టు నీటిపారుదలను కలపాలని కోరుతూ పొన్నలూరు నీటి సంఘం అధ్యక్షులు పల్లపోతు శింగయ్య ఆధ్వర్యంలో పొన్నలూరు, నాగిరెడ్డిపాలెం, రావులకొల్లు, చెరుకూరు, షైరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన ప్రజలు, శాసనసభ్యులు డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ ఇరిగేషన్ ఎస్ఈతో టి మాట్లాడి స మస్యను పరి ష్కరిస్తా మని ఈ సందర్భంగా హమీ ఇచ్చారు.


వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ఈ కార్యక్రమంలో ఎం పీపీ వీరకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాసరావు, మండవ ప్రసాదు, పల్లపోతు వెంకట్రావు, మండవ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంక్షిప్తం



వసంతమ్మ సేవలు మరువలేనివి

సింగరాయకొండ రూరల్, జనవరి 5: అంగన్‌వాడీ ఆయమ్మ సేవలు మరువలేనివని సర్పంచ్ గాలి బొల్లయ్య అన్నారు. మండలంలోని పాత సింగరాయకొండలో ఎన్నో ఏళ్ళుగా పని చేస్తున్న ఆమె పదవీ విరమణ చేయడం అందరికీ బాధాకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. వసంతమ్మ అంగన్‌వాడీకేంద్రం-1లో పనిచేస్తూ ఆమె ఊరిలో పిల్లల తల్లిదండ్రులకు అత్యంత సన్నిహితంగా ఉండి నేను ఆయా బడికి వెళ్తామని అనే విధంగా ఆమె సేవలు అందించిందని ఆమెను కొనియాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుభాషిణి, ఎంపీడీవో ఎస్‌కె జమీవుల్లా, తహసీల్దార్ కామేశ్వరరావు, జన్మభూమి కమిటీ సభ్యులు గాలి బొల్లయ్య, కార్లర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్య మీది.. పరిష్కారం మాది

సింగరాయకొండ రూరల్, జనవరి 5: సమస్యలు మీవి.. పరిష్కరించే బాధ్యత మాదని సర్పంచ్ గాలి బొల్లయ్య అన్నారు. శుక్రవారం పాత సింగరాయకొండ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మెన్ నూకసాని బాలాజీ, ఎంపిపి యాటగిరి శోభారాణి పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఎంఈవో శివన్నారాయణ ఆధ్వర్యంలో విద్యార్థుల నృత్యాలు, నాటికలు, కబడ్డీ పోటీలు అలరించాయి. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి జెన్నెమ్మ, ఎంపీడీవో ఎస్‌కె జమీవుల్లా, తహసీల్దార్ కామేశ్వరరావు, ఏఈ కోట శ్రీహరి, దేవాదాయ శాఖ అధికారి శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యుడు రమాదేవి, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

మర్లపాడు(టంగుటూరు) జనవరి 5: మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఆళ్ల సాయి సాత్విక్ పుట్టిన రోజు సందర్భంగా అతని తండ్రి ఆళ్ల రామలింగారెడ్డి పాఠశాల అభివృద్ధికి రూ10వేలు విరాణం అందించారు.ఈనిధులను 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తోపాటుగా పాఠశాల్లో వంటగది ముందు షెడ్డు నిర్మాణానికి కేటాయించారు.

కనిగిరి



ఎమ్మెల్యేకు, చైర్మన్‌కు సత్కారం

కనిగిరి, జనవరి 5 : జన్మభూమి గ్రామసభల్లో ఎమ్మెల్యే కదిరి బాబూరావును, లిడ్‌క్యాప్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్‌బాబును గజ మాలతో శుక్రవారం సత్కరించారు. వెలిగండ్ల మండలం మొగు ళ్ళూరులో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొనడంతో జన్మభూమి సభ విజయవంతం అయ్యింది.

సంక్షిప్తం

పెదగొల్లపల్లిలో విషాద ఛాయలు

కనిగిరి, జనవరి 5 : హనుమంతుని పాడు మండలం పెద గొల్లపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పెద గొల్ల పల్లకి చెందిన దేవిరెడ్డి రాజేష్‌రెడ్డి, సౌమ్య దంపతులు, ఇద్దరు పిల్లలు ఆర్థిక సమస్యలు భరించలేక విశాఖలో ఆత్మహత్యకు పాల్పడడంతో వారి కుటుంబ సభ్యులు శోకసంద్రంలో చిక్కుకున్నారు. రాజేష్‌రెడ్డి తన తల్లిదండ్రులు, సోదరుడికి దూరంగా ఉంటున్నారు. 20 నెలల కింద రాజేష్‌రెడ్డి తన అన్న శ్రీనివాసరెడ్డి కూతురు సహస్రను కిడ్నాప్ చేసినప్పటి నుంచి ఈ పరిస్థితి ఏర్పడింది. కాగా, రాజేష్‌రెడ్డి తండ్రి అనంతారెడ్డి, సోదరులు శ్రీనివాసరెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు విశాఖ వెళ్లి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు.

పాటల పోటీలు

పామూరు, జనవరి 5 : స్థానిక పంచాయతీలో పాఠశాల విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ఈనెల 11న జరగనున్న జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే కదిరి బాబూరావు చేతులుమీదుగా బహుమతులు అందజేయనున్నట్టు సర్పంచ్ డీవీ మనోహర్ తెలిపారు.

కాశీనాయన భక్తుడు అనంత గురవయ్య మృతి

వెలిగండ్ల, జనవరి 5 : జాళ్ళపాలెంలో కాశీనాయన భక్తుడు అనంత గురవయ్య శుక్రవారం మృతి చెందారు. ఎమ్మెల్యే కదిరి బాబూరావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మండల టీడీపీ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, ఎంపీపీ ముక్కు జయరామిరెడ్డి ఉన్నారు.

చిల్లర కోసం అల్లరి

కనిగిరి టౌన్, జనవరి 5 : ఆర్టీసీ బస్సు కండక్టర్‌పై శుక్రవారం దాడికి యత్నం జరిగింది దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. ఎస్‌ఐ ఉప్పు శ్రీనివాసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒంగోలు నుంచి కనిగిరికి వస్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఉస్తుం అజయ్‌కుమార్, వెంకటరెడ్డి, అలీలు చిల్లర ఇచ్చే క్రమంలో ఆర్టీసీ కండక్టర్‌తో వాగ్వాదానికి తలపడ్డారు. ఈ నేపథ్యంలో తనపై దాడికి యత్నించారని కండెక్టర్ పోతులూరయ్య ఫిర్యాదు చేశారు.

సినిమాలు

కనిగిరి

శ్రీనివాస - మిడిల్ క్లాస్ అబ్బాయి
సుదర్శన్ - 2 కంట్రీస్



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు



మాట్లాడుతున్న చైర్మన్ చిన మస్తాన్

సమస్యల పరిష్కారానికి కృషి

- నగర పంచాయతీ చైర్మన్ షేక్ చినమస్తాన్

కనిగిరి టౌన్, జనవరి 5 : ప్రజా సమస్యలు పరిష్కారానికి జన్మభూమి ద్వారా చర్యలు చేపడుతున్నట్టు చైర్మన్ షేక్ చినమస్తాన్ చెప్పారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పట్టణంలోని 5, 7 వార్డులకు చెందిన సమస్యలను స్థానికులు 83 అర్జీలు రూపంలో అధికారులకు అందజేశారు. 87 రేషన్ కార్డులు, 1115 చంద్రన్నభీమా బాండ్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో కమిషనర్ కేవీ పద్మావతి, వైస్‌చైర్మన్ చిరంజీవి, కౌన్సిలర్లు రాచమల్ల శ్రీనువాసులురెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, ఎర్రబల్లి జార్జి, తమ్మినేని నాగేంద్రం, కళాశాల ప్రిన్సిపాల్ రామబ్రహ్మం, కో ఆప్షన్ సభ్యుడు బుజ్జా, పీర మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమితో గ్రామాభివృద్ధి

కనిగిరి, జనవరి 5 : గ్రామాభివృద్ధికి జన్మభూమి గ్రామసభలు దోహదపడతాయని ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు అన్నారు. జమ్మలమడకలో శుక్రవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా పేద వర్గాలు ఆర్థికాభివృద్ధి చెందుతున్నాయని, తద్వారా ఆర్థిక అసమానతలు తొలగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పీ. కోదండరామయ్య, కదిరి రమణయ్య, ఎన్నికల డీటీ నసరుద్దిన్, డిప్యూటీ డీఈవో సుబ్బరత్నమ్మ, ఆర్ డబ్ల్యూస్ ఏఈ ప్రతాప్‌రెడ్డి, సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పంటల సంరక్షణకు వినూత్న పద్ధతులు



పొలం చుట్టూ ఏర్పాటు చేసిన చీరెలు

పీసీపల్లి, జనవరి 5 : పంటల సంరక్షణకు రైతులు నానా పాట్లు పడుతున్నారు. అడవిపందులు, కోతులు భారీ నుంచి వాటిని రక్షించుకోవడానికి వినూత్న పద్ధతులను అవలంబిస్తున్నారు. పంట చేతికి వస్తున్న దశలో అడవిపందులు, కోతులు ధ్వంసం చేస్తున్నాయి. ఈ ఏడాది మండలంలోని 18 పంచాయతీల్లో 3558 హెక్టారులో కంది, 358 హెక్టారులో వరి పంటలను రైతులు సాగుచేశారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా పంటలు ఎండిపోతుంటే అందుబాటులో ఉన్న బోర్ల నుంచి వంద కొద్ది పైపులు వేసి వాటిని కాపాడుకున్నారు. ప్రస్తుతం కంది, వరి కోత దశకు వచ్చాయి. ఈ సమయంలో రాత్రివేళల్లో అడవిపందులు, పగటి వేళల్లో కోతులు వాటిని ధ్వంసం చేస్తున్నాయి. ఎకరాకు రూ. 15 నుంచి 20 వేలు రైతులు పెట్టుబడులు పెట్టారు. రైతులు కంటిమీద కునుకు లేకుండా కాపాలా కాసినా అన్నదాతలకు ఎదురు తిరిగి భయాందోళనకు గురిచేస్తున్నాయి. పంటలను రక్షించుకునేందుకు పొలాల చుట్టూ చీరెలు చుట్టడం, విద్యుత్ లైన్‌లు ఏర్పాటు చేస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. పొలం చుట్టూ వలలు ఏర్పాటు చేసి అడవి జంతువుల బారినుంచి వాటిని రక్షించుకుంటున్నారు. అందుకోసం ఎకరాకు ఆరు వేల వరకూ ఖర్చు చేస్తున్నారు.

వాగ్దానాల అమలులో బీజేపీ, టీడీపీ విఫలం

- సీపీఎం జిల్లా నాయకులు కొండారెడ్డి

కనిగిరి టౌన్, జనవరి 5 : వాగ్దానాల అమలులో టీడీపీ, బీజేపీ విఫలమయ్యాయని సీపీఎం జిల్లా నాయకులు కొండారెడ్డి అన్నారు. కల్లుబొల్లి కబర్లతో కాలయాపన చేస్తున్నాయని ధ్వజమెత్తారు. స్థానిక సుందరయ్య భవనంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన సమయంలో విభజన హామీల్లో ప్రధానమైన ప్రత్యేక హోదా అంశాన్ని తొక్కిపెడుతున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టి సీఎం చంద్రబాబు తప్పించుకొనే ధోరణితో ఉన్నా ప్రజలు క్షమించిరని అన్నారు. పశ్చిమ ప్రాంతం ప్రజల చిరకాల స్వప్నమైన వెలిగొండ ప్రాజెక్టు తరచూ నిలిచిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెలిగొండ టన్నెల్ పనులు ప్రాథమిక దశలోనే ప్రారంభించాల్సిందన్నారు. ప్రాజెక్టు పేరుతో కాంట్రాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తున్నారని ఆక్షేపించారు. పశ్చిమ ప్రాంతంలోని వెలిగొండ పరివాహక ప్రాంతానికి చెందిన అధికార పార్టీ శాసనసభ్యులు సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లడంలో వైఫల్యం చెందారని చెప్పారు. సమావేశంలో సీపీఎం నాయకులు హనీఫ్, పిల్లి తిప్పారెడ్డి, పీసీ కేశవరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా నాయకులు కొండారెడ్డి

విద్యార్థులకు ఆటల పోటీలు

సీఎస్‌పురం(పామూరు), జనవరి 5 : జన్మభూమి కార్యక్రమాలు సందర్భంగా విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించినట్టు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం దశరధ్ తెలిపారు. బాలురకు కరాటే, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, బాలికలకు ఖోఖో క్రీడలు నిర్వహించారు. కార్యక్రమంలో పీడీ కోటేశ్వరరావు, పీఈటీ ఖాజామస్తాన్, ఉపాధ్యాయులు రమేష్, నీరజా పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

సీఎస్‌పురం(పామూరు), జనవరి 5 : సమస్యల పరిష్కారానికి జన్మభూమి గ్రామసభలు దోహదపడతాయని ఎంపీడీవో కె. శ్రీనివాసులు చెప్పారు. బోయమడుగుల, గుంతచెన్నంపల్లిలో శుక్రవారం జన్మభూమి గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్యశిబిరంలో 127 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో డాక్టర్ గద్దే ఏడుకొండలు, డాక్టర్ మహబూబ్ అలీ, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

రేపు 5కె రన్

పామూరు, జనవరి 5 : జన్మభూమి కార్యక్రమం సందర్భంగా ఆదివారం 5కె రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సర్పంచ్ డీవీ మనోహర్ తెలిపారు.యువతీ, యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

టీచర్ ఖాతాలో సొమ్ము మాయం

కురిచేడు : ఓ ఉపాధ్యాయరాలు ఖాతాలో సొమ్ము మాయమైంది. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. స్థానిక ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న సీహెచ్ భాగ్యలక్ష్మికి స్టేట్ బ్యాంకులో ఖాతా ఉంది. ఇటీవల ఆమె ఖాతా నుంచి 4 దఫాలుగా రు.32,070.80లు డ్రా చేసినట్టు చరవాణి ద్వారా సందేశం వచ్చింది. ఏటీయం కార్డు తనవద్దే ఉన్నప్పటికీ, నగదు మాయమవ్వడం ఏమిటని ఆమె ఆందోళన చెందింది. గుర్తు తెలియని వ్యక్తులు తన కార్డు వివరాలు తెలుసుకుని కార్డు క్లోనింగ్ చేసి దానికి ద్వారా నగదు తీసుకుని ఉంటారని భావించారు. తన కార్డును బ్యాంకు సిబ్బందిచే బ్లాక్ చేయించినట్లు ఆమె తెలిపింది. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

పామూరు, జనవరి 5 : పట్టణంలోని డీవీ పార్కు వద్ద ఉన్న స్టేట్ బ్యాంకు వద్ద స్పీడ్ బ్రేకర్లు నియమించాలని పలువురు కోరుతున్నారు. బ్యాంకులో లావాదేవీలు నిర్వ హించడానికి నిత్యమూ వందలాది మంది ఖాతాదారులు ద్విచక్రవాహనాలపై వస్తుంటారు. అర్‌ఆండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసి మిద్దెపై ఉన్న బ్యాంకుకు వెళ్తుంటారు. కందుకూరు నుంచి పామూరు మెయిన్ రోడ్డుకు వాహనాల తాకిడి అధికంగా ఉండడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. తక్షణం స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడానికి అధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యుతోనే గ్రామాభివృద్ధి



పీసీపల్లి, జనవరి 5 : విద్యుతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తహసీల్దార్ షేక్ మౌలాసాహెబ్ అన్నారు. తలకొండపాడు, మరికుంటపల్లిలో శుక్రవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. పింఛన్లు, కనిగిరి నుంచి వచ్చే పడమటపల్లి బస్సును పీసీపల్లి వరకూ పొడిగించాలని పలువురు కోరారు.

పందెం కోళ్లు



పశ్చిమ ప్రాంతంలో ముమ్మరంగా ఏర్పాట్లు : వాగులు, వంకలే స్థావరాలు

కనిగిరి, జనవరి 5 : సంక్రాంతి సమీపించడంతో కోడి పందాలకు రంగం సిద్ధమవుతోంది. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో ఈ పోటీలు ఎక్కువగా జరగడం ఆనవాయితీ. కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం,వైపాలెం ప్రాంతాల్లో పండుగ మూడు రోజులూ పోటీలు నిర్వహిస్తుంటారు.

పందాలు నిర్వహిస్తే చర్యలు

ఎస్ఐ ఉప్పు శ్రీనివాసులు



కోడి పందేలాను ఎట్టి పరిస్థితిల్లోనూ సహించేది లేదు. గతంలో కోడి పందాలు నిర్వహించిన వారిని పోలీసు స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చాం. సంక్రాంతి సందర్భంగా పోలీసు నిఘా తీవ్రంగా ఉంటుంది. కోడిపందాలు కొనసాగిస్తే చర్యలు తప్పవు.

పందాల కోసం పుంజుల పెంపకం

సంక్రాంతి సమయంలో జరిగే పందాలకు కోడి పుంజులు ఏడాది పొడవునా పందెపు రాయుళ్ళు పెంచుతుంటారు. డేగా, నెమలి డేగా, కాకి, మట్టి నెమలి, కోడే నెమలి, ఈత నెమలి, కక్కెర, మైలా తదితర రకాల పేర్లతో పిలిచే కోడి పుంజులను పందెపు రాయుళ్ళు పెంచుతున్నారు. పందెంలో గెలుపొందడానికి బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నారు. వాటికి ఆరోగ్యసమస్య తలెత్తితే వెంటనే పశువైద్యాధికారులను పిలిపించి మందులు ఇప్పిస్తున్నారు. డేగా, నెమలి డేగా తదితర రకాలకు 10 వేల నుంచి 50వేల వరకూ వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు.

వాగులు, వంకల్లో పందాలు

కోడి పందాలపై పోలీసులు దాడులు జరుపుతున్నా పందెపు రాయుళ్ళు మాత్రం యథేచ్ఛగా పందాలను నిర్వహిస్తున్నారు. అందుకోసం వాగులు, వంకలు ఎంచుకుంటున్నారు. కనిగిరి ప్రాంతంలోని కోటతిప్పల, లింగారెడ్డిపల్లి, దాసరిపల్లి, వేములపాడు, నందనవనం, వీర రామపురం, కూటగుళ్ళ, లక్ష్మక్కపల్లి, యడవల్లి, అడ్డరోడ్డు, బల్లిపల్లి, కృష్ణాపురం, వంగపాడు, నాగిరెడ్డిపల్లి, గన్నవరం, తాళ్ళూరు, చౌటగోగులపల్లి, మురుగొమ్మి, ఇర్లపాడు, గంగగుడి వద్ద కోడిపందాలు నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నట్టు సమాచారం. ఈ పందాలు లక్షల్లో జరగడానికి ఏర్పాట్లు సిద్ధమయ్యాయి.

జూదరుల అరెస్ట్

పీసీపల్లి, జనవరి 5 : పొలాల్లో పేకాట అడుతున్న ఇద్దరి వ్యక్తులకు ఎస్ఐ దుడుకు రామకృష్ణ శుక్రవారం అరెస్ట్ చేశారు. వేపగుంపల్లి గ్రామ సమీప పొలాల్లో పేకాట అడుతున్నట్టు అందిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో కలసి దాడులు చేశారు. జూదరులను అదుపులోకి తీసుకొని వారినుంచి రూ. 4,860లను నగదు స్వాధీనం చేసుకున్నారు.

సంక్షిప్తం



సంక్రాంతి కానుక అందజేస్తున్న చైర్మన్ దారపనేని చంద్రశేఖర్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పామూరు, జనవరి 5 : అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తామని ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ చెప్పారు. లక్ష్మీనర్సాపురం, తూర్పుకట్టకిందపల్లిలో శుక్రవారం జన్మభూమి గ్రామసభలు సర్పంచ్‌లు వై. ఏసేబు, నీరుకట్టు ఆదిలక్ష్మమ్మ అధ్యక్షతన జరిగాయి. ఏఎంసీ చైర్మన్ దారపనేని మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభల్లో వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం పలువురికి చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ గోగు వెంకటేశ్వర్లు,ఎంపీడీవో ఎం. నాగభూషణరావు, ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమితోనే అభివృద్ధి

హనుమంతునిపాడు, జనవరి 5 : జన్మభూమితోనే అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతాయని జన్మభూమి ప్రత్యేకాధికారి రాములు అన్నారు. లింగంగుంట్ల, ఉమ్మన్నపల్లిలో శుక్రవారం ఆయన జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. జన్మభూమిలో వచ్చిన వినతులపై అక్కడికక్కడే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, తహసీల్దార్ సావిత్రీదేవి, ఎంపీడీవో మల్లికార్జునరావు,జన్మభూమి కమిటీ సభ్యులు దేవిరెడ్డి రఘునాథకాశిరెడ్డి, కోడిపిల్ల అంజనేయులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం

కనిగిరి, జనవరి 5 : పర్యారణ పరీరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే కదిరి బాబూరావు కోరారు. సీఎస్ పురంమండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో శుక్రవారం కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల హార్టికల్చర్ కళాశాలలో శివశక్తిలీలా ఫౌండేషన్ అంజన్ ఆధ్వర్యంలో టేకు, జామాయిల్, నేరేడు,కానుగ మొక్కలు నాటారు. వాతావరణం కాలుష్యంకారణంగా ఓజోన్ పొర దెబ్బతిని ఎండలు ఎక్కువగా ఉన్నాయని, వర్షాలు సకాలంలో పడక కరువుకాటకాలు నెలకొంటున్నాయన్నారు. ప్రతి ఒక్కరు తమ గృహాల్లో వీధుల్లో మొక్కలు నాటి పరీరక్షించాలన్నారు. జడ్పీ సీఈవో కైలాష్ గిరీశ్వర్ మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల అవరణ పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో లిడ్‌క్యాప్ చైర్మన్ ఎరిక్షన్‌బాబు, ఎంపీపీ టి. పెద అల్లూరయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి, జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు చల్లా రాఘవులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ముగ్గుల పోటీలకు ఏర్పాట్లు

కనిగిరి, జనవరి 5 : ఏబీఎన్-ఆంధ్రజ్యోతి , టాటా జెమినీ టీ, గోల్డ్‌డ్రాప్, డిగ్‌సెల్, అమృతబిందు సంయుక్త ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే కదిరి బాబూరావు సహకారంతో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో ఆదివారం నిర్వహించనున్న సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఉన్నత పాఠశాల ఆవరణనను చదును చేసి ట్యాంకర్ల ద్వారా నీటిని చల్లి గ్రౌండ్‌ను మహిళలు ముగ్గులు వేయడానికి అనువైన ఏర్పాట్లు చేస్తున్నారు. పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న వారిలో కమిషనర్, వైస్ చైర్మన్ కేవీ పద్మావతి, వీవీఆర్ మనోహర్‌రావు, ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ఫయాజ్, ఎమ్మెల్యే ప్రతినిధి కర్రా రాంబాబు, బద్రి, షరీఫ్, కొండా కృష్ణారెడ్డి, బాలిరెడ్డి, వేంపాటి మధు, ఏబీఎన్-ఆంధ్రజ్యోతి సిబ్బంది ఉన్నారు.

జీవ నైపుణ్యాలపై శిక్షణ



కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులతో వ్యక్తిత్వ వికాస నిపుణులు

పామూరు, జనవరి 5 : జీవన నైపుణ్యాలను అలవర్చుకుంటే ఆనందకరమైన జీవితాన్ని అనుభవించవచ్చునని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు వెల్‌వీషర్ శంకర్ అన్నారు. స్థానిక సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జీవన నైపుణ్యాలతో లెవల్ 1,2,3 సర్టిఫికెట్ కోర్సులో చేరిన రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. వివిధ వర్గాల్లో జీవన నైపుణ్యాలను సర్టిఫికెట్ కోర్సు నిర్వహిస్తున్నట్టు కరస్పాడెంట్ ఎం. జయకుమార్ తెలిపారు.

ఉద్యమంలా జన్మభూమి నిర్వహణ



రుణాల చెక్కుఅందజేస్తున్న ఎమ్మెల్యే కదిరి, చైర్మన్ఎరిక్షన్‌బాబు, ఆర్డీవో మల్లికార్జున

8 ఎమ్మెల్యే కదిరి బాబూరావు

వెలిగండ్ల, జనవరి 5 : జన్మభూమి కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగుతుందని ఎమ్మెల్యే కదిరి బాబూరావు బాబూరావు అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్లాలన్నదే తన ధ్యేయమన్నారు.మొగుళ్ళూరు ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యమన్నారు. మొగుళ్ళూరులో నెలనెల రూ. 3.50లక్షలు పింఛన్లుపంపిణీ చేస్తున్నామని, రైతులకు ట్రాక్టర్లు, ప్రభుత్వ సంస్థలకు పక్కా భవనాలు గ్రామంలో రూ. 65లక్షలతో సీసీరోడ్లు,డ్రైనేజీలు నిర్మిం చామని చెప్పారు. లిడ్‌క్యాప్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ తాను ఏ స్థాయిలో ఉన్నా, స్వగ్రామమైన మొగుళ్ళూరును మరిచే ప్రసక్తే లేదన్నారు. తన రాజకీయ ఎదుగుదలకు స్వగ్రామమే దోహదపడిందన్నారు. ఎమ్మెల్యే కదిరి బాబూరావు నాయకత్వంలో నియోజకవర్గంలో రూ. 1459 కోట్లతో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు జరిగాయన్నారు. ఎమ్మెల్యే కదిరి కుటుంబం సొంత నిధులు వెచ్చించి ఈ మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి, జెడ్పీ సీఈవో కైలాష్‌గిరీశ్వర్, ఆర్డీవో ఎం. మల్లికార్జున, తహసీల్దార్ ఈ. చంద్రావతి,ఎంపీపీ ముక్కు జయరామిరెడ్డి, ఎంపీడీవో యజ్ఞేశ్వరరావు, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచ్ పల్నాటి కోటయ్య, మల్లెబోయిన మీరాకుమారి, ఒంగోలు శ్రీను, గోనా ప్రతాప్, సీడీపీవో బీ. లక్ష్మీ ప్రసన్న, ఏడీఏ చల్లా సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత

పామూరు, జనవరి 5 : నుచ్చుపొద గ్రామానికి చెందిన కోలా రోశయ్య(51) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. చంద్రన్న బీమా సభ్యత్వం ఉండడంతో ఆయన భార్య కొండమ్మకు మట్టి ఖర్చుకోసం రూ. 5వేల నగదును సర్పంచ్ మల్లెబోయిన గురుబ్రహ్మం శుక్రవారం అందజేశారు. వార్డుమెంబర్ వీ. తిరుపతివాసులు, ఎస్ఎంసీ చైర్మన్ కౌలూరి హనీఫ్ తదితరు పాల్గొన్నారు.

పర్చూరు



కిట్టును అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

పాఠశాలకు ఆట వస్తువుల అందజేత

ఇంకొల్లు, జనవరి 5: ఇంకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవసరమైన క్రికెట్ కిట్‌ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుక్రవారం హెచ్‌ఎం పట్టాభిదానయ్యకు అందజేశారు. అవసరమైన ఆటవస్తువుల కొనుగోలు చేసుకొనేందుకు మరో రూ.10వేలు అందజేశారు. వ్యాయామోపాధ్యాయుడు మధు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోలాహలంగా ముత్యాల ముగ్గుల పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఆంధ్రజ్యోతి బీఎం ఐవీ.సుబ్బారావు

ఇంకొల్లు, జనవరి 5: ఇంకొల్లులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో సంయుక్తంగా టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు శుక్రవారం కోలాహలంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి మహిళలు తరలివచ్చి ఉత్సాహంగా ముగ్గులు వేశారు. సుమారు 154 మంది పాల్గొని అందమైన రంగులతో తీర్చిదిద్దారు. పాఠశాల విద్యార్థినులతో పాటు వృద్ధ మహిళలు సైతం పోటీపడి వేసిన వివిధ రకాల ముగ్గులు చూపరులను అలరించాయి. పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళ వేసిన ముగ్గును ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరిశీలించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా గంగవరం హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి.



ముగ్గులపోటీలో పాల్గొన్న మహిళలు

సంక్షిప్తం



అరెస్టు చేసిన ముగ్గురు దొంగలతో సీఐ శేషగిరిరావు

ముగ్గురు నిందితుల అరెస్టు

మార్టూరు, జనవరి 5: యద్దనపూడి మండలం గన్నవరం గ్రామానికి చెందిన దేవరకుంట నాగేశ్వరరావు అనే వ్యక్తిని ఈ నెల 5వ తేదీన మార్టూరులోని ద్రోణాదుల వెళ్లే రోడ్డులో ఆర్టీవో అధికారులమని చెప్పి 1000 రూపాయలు కాజేసిన ముగ్గురు వ్యక్తులను మార్టూరు ఎస్ఐ వి నాగమల్లేశ్వరరావు రాజుపాలెంసెంటర్ వద్ద అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన నిందితులు గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన స్వర్ణ దిలీప్, మత్రిపూడి లింగయ్య, మత్రిపూడి రవికుమార్‌లను అరెస్టు చేసి వారి వద్ద రూ.450నగదు, కారును స్వాధీనం చేసుకున్నట్లుగా సీఐ శేషగిరిరావు తెలిపారు.

ట్రాక్టర్ చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

మార్టూరు, జనవరి 5: మార్టూరు మండలంలోని జంగమహేశ్వరపురంలో ఈ నెల 4వ తేదీన శ్రీ శ్రీనివాస స్టోర్ క్రషర్‌లో ట్రాక్టర్ దొంగతనానికి గురయ్యిందని స్టోర్‌క్రషర్ యజమాని గరికపాటి జానకిరామయ్య మార్టూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసుకు సంబంధించి గుంటూరు జిల్లా పిడుగురాళ్ల మండలం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన ఇందూరి నాగిరెడ్డి అలియాస్ బత్తుల వీరాంజనేయులు అలియాస్ అంజి అనే వ్యక్తిని శుక్రవారం రాత్రి మార్టూరులోని గన్నవరం రోడ్డులో అరెస్టు చేసి ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు.

సుమలతకు అవార్డు ప్రదానం



మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సుమలత

గంగవరం(ఇంకొల్లు), జనవరి 5: గంగవరం శ్రీవలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాలలో పనిచేసే మేడికొండ సుమలతకు రాష్ట్రస్థాయిలో సావిత్రిబాయిఫులే అవార్డు మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదగా ఇటీవల వైజాగ్‌లో అందుకున్నారు. అవార్డు కింద రూ.10వేల నగదు, ట్యాబ్, గోల్డ్‌మెడల్‌తో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. సుమలతకు అవార్డు రావడం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఎంఈవోలు సుబ్రహ్మణ్యేశ్వరరావు, కెజె జయరాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరి కమలేశ్వరావు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు. గంగవరంలో జన్మభూమి గ్రామసభలో సుమలతను గ్రామం పక్షాన సత్కరించారు.

రూ.16.59కోట్లతో పాఠశాలల అభివృద్ధి : ఎమ్మెల్యే ఏలూరి

ఇంకొల్లు, జనవరి 5: నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.16.59 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. శుక్రవారం ఇంకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గత పదేళ్లలో నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి రూ.5 కోట్లు మాత్రమే మంజూరు చేశారని విమర్శించారు. ఇంకొల్లు మండలంలోని పావులూరు, వంకాయలపాడు, నాగండ్ల, దుద్దుకూరు, ఇంకొల్లులోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.1.66కోట్లు మంజూరైనట్లు చెప్పారు. ఈ నిధులతో పాఠశాలల చుట్టూ ప్రహరీలు, అదనపు తరగతి గదుల నిర్మాణం, తాగునీరు, ల్యాబ్, గ్రంథాలయం తదితర పనులు వేసవి సెలవుల అనంతరం తిరిగి పాఠశాలలు ప్రారంభం సమయానికి పూర్తి చేస్తామన్నారు. విద్యార్థుల కోసం కొత్తగా 3,940 రాత బల్లలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అధిక మొత్తంలో నిధుల మంజూరు పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

డిజిటల్ తరగతుల ప్రారంభం

యద్దనపూడి : రాష్ట్రంలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని, అందరూ ఇటు వైపే చూస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం జొన్నతాళి స్కూలులో డిజిటల్ తరగతులను ఆయన ప్రారంభించారు. జడ్పీటీసీ శివరాత్రి ఈశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్షలాదిరూపాయల వ్యయంతో డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో సుబ్బారావు, ఎంఈవో వస్రంనాయక్, సర్పంచ్ సుబ్బరత్నమ్మ, శివరాత్రి శ్రీను, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



జొన్నతాళిలో డిజిటల్ క్లాసులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

టాలెంట్ టెస్టుకు విశేష స్పందన

పర్చూరు, జనవరి 5: విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, మానసిక అభివృద్ధికి పోటీపరీక్షలు ఎంతగానో దోహదపడతాయని నాగార్జున యూనివర్శిటీ ప్రొఫెసర్ వి.అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం పర్చూరులోని భవనం అంజిరెడ్డి తులాబందుల అర్జునయ్య జూనియర్ కళాశాలలో నియోజకవర్గ స్థాయిలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్టుకు విశేష స్పందన లభించింది. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ భవనం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజేతలకు ప్రోత్సాహక నగదుతోపాటు, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నకుమారి, రిటైర్డు ప్రిన్సిపాల్ ఎం.రామ్మోహన్‌రావు, రోటరీ ప్రతినిధులు పోలిశెట్టి చంద్రశేఖరరావు, పాబోలు వెంకటేశ్వర్లు, కొల్లా నరేంద్రకుమార్, పాబోలు ఉదయ భాస్కర్, బాలికల పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ క్రిష్ణంశెట్టి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రభుత్వమే వృద్ధాశ్రమం నడపాలి

చినగంజాం, జనవరి 5 : వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వమే వృద్ధాశ్రమాలు నడపాలని సీపీఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జి.ప్రతాప్‌కుమార్ డిమాండ్ చేశారు. చినగంజాం చుండిబజారులోని వాల్మీకి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ నెల 8, 9 తేదీలలో కనిగిరిలో సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యకర్తలు సుబ్బారావు, రామయ్య, నాగేశ్వరరావు, నాంచారయ్య, శ్రీనివాసరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

బొబ్బేపల్లిలో 'తల్లికి వందనం'

యద్దనపూడి, జనవరి 5 : జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బొబ్బేపల్లి హైస్కూల్‌లో విద్యార్థినులు తమ తల్లులకు పాదాభివందనం చేశారు. తల్లులను పాఠశాలకు పిలిపించి పాదాలను కడిగించి ఘనంగా సత్కరించారు. అనంతరం వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శేఖర్‌బాబు, పాల్గొన్నారు. వలపర్ల హైస్కూల్‌లో హెచ్‌ఎం నిర్మల ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కోలలపూడి హైస్కూల్ హెచ్‌ఎం హనుమంతరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం : జడ్పీ చైర్మన్

యద్దనపూడి, జనవరి 5 : ప్రతి మనిషి విద్యతోనే అభివృద్ధి చెందుతాడని జడ్పీచైర్మన్ ఈదర హరిబాబు అన్నారు. శుక్రవారం గన్నవరంలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ వీరమ్మ అధ్యక్షతన జరిగిన సభలో మౌనవ్రతం చేస్తున్న చైర్మన్ హరిబాబు తన ప్రసంగాన్ని, ప్రజలు అడిగిన ప్రశ్నలకు జడ్పీటీసీ ఇంటూరి సౌజన్యకు కాగితంపై రాసిచ్చి చదివించారు. బడిఈడు పిల్లలను స్కూలులో చేర్పించి విద్యలో రాణించేలా తల్లిదండ్రులు ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. గన్నవరం హైస్కూల్‌లోని క్లాసులకు ఫ్లోరింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. యద్దనపూడి, పూనూరు, గన్నవరం హైస్కూల్స్‌లో సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించేందుకు ప్లాట్ నిర్మాణంకు నిధులు మంజూరు చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలకు క్రీడాసామగ్రి, ప్రహరీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాలింతలకు బాలామృతాన్ని పంపిణీ చేశారు. గర్భిణీస్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. జన్మభూమి ప్రతిజ్ఞను ఎంఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు చేయించారు. నూతనంగా మంజూరైన పెన్షన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను జడ్పీచైర్మన్ ఈదర హరిబాబు, జడ్పీటీసీ సౌజన్య, సర్పంచ్ వీరమ్మలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ దేవమ్మ, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో రాంబాబు, రంగయ్యచౌదరి, మురళి, నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతవరం హైస్కూల్‌లో హెచ్‌ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జడ్పీటీసీ శివరాత్రి ఈశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో జడ్పీచైర్మన్ ఈదర హరిబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెంట్యాల శ్రీను, ఎంపీటీసీ శిరీష, శివరాత్రి శ్రీను, జానకి రామయ్య, డీఈవో సుబ్బారావు పాల్గొన్నారు.



రేషన్‌కార్డులు అందజేస్తున్న చైర్మన్ హరిబాబు

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

చినగంజాం : మత్స్యకారులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని ఒంగోలు మత్స్యశాఖ జేడీ ఎం.బలరాం అన్నారు. పెదగంజాం, నీలాయిపాలెం గ్రామాల్లో శుక్రవారం సర్పంచ్‌లు కె.కటాక్షమ్మ, యు.భద్రమ్మల అధ్యక్షతన జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభలు జరిగాయి. మండల ప్రత్యేకాధికారి గణేష్ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. చినగంజాం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మండల జన్మభూమి కమిటీ సభ్యులు పొద వీరయ్య, యార్లగడ్డ లక్ష్మి, ఆనోది సుబ్బారెడ్డి, వి.సత్యనారాయణ, తహసీల్దార్ నిర్మల, ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప, గ్రామకార్యదర్శి సూర్యనారాయణ, ఏతలు దుర్గారమేష్, రామచంద్రుడు, వెంకటేశ్వర్లు, ఏపీఎం కామేశ్వరి, ఏపీవో సంతోషం, ఏవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

ఇంకొల్లు: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధనను సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి జిల్లా ప్రత్యేకాధికారి చక్రవర్తి పేర్కొన్నారు. ఇడుపులపాడులో సర్పంచ్ అంబటి పార్వతమ్మ అధ్యతన శుక్రవారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రభాకర్‌కు ప్రజలు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో అప్రత్యేకాధికారిఅబ్దుల్‌సత్తార్, ఎంఈవో జయరాజ్, ఎంఆర్‌వో లక్ష్మీకుమారి, ఎంపీడీవో స్వరూపారాణి, ఏపీఎం శ్రీనివాసరావు, పేర్ని బాపారావు, గోరంట్ల అచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు



యోగాతో ఒత్తిడి మటుమాయం

చీమకుర్తి, జనవరి 5 : యోగా వల్ల విద్యార్థుల్లో ఒత్తిడి మటుమాయం అవుతుందని రామచంద్రా మిషన్ ధ్యానకేంద్రం నిర్వాహకులు నేలభట్ల రామకృష్ణశాస్త్రి తెలిపారు. స్థానిక ఎంఎస్ఆర్ కళాశాల ఆవరణలో విద్యార్థులకు శుక్రవారం ప్రత్యేక ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు.

సంక్షిప్తం

సీపీఎస్‌ను రద్దు చేయాలి

మద్దిపాడు , జనవరి 5 : ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న పెన్షన్ విధానాన్ని లేకుండా చేయటం దారుణమని వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం రాష్ట్ర నాయకుడు పాటిబండ్ల శేషారావు అన్నారు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులకు సామాజిక భద్రత కల్పించాలన్నారు. ఇందుకోసం ఉద్యోగులు చేసే పోరాటానికి తాము మద్దతు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, శ్రీను, కేజియా, అజయ్‌కీర్తి తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీవర్గీకరణ పోరాటానికి సిద్ధం కావాలి

మద్దిపాడు , జనవరి 5 : ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లానాయకులు అన్నంగి వెంకట్రావు అన్నారు. శుక్రవారం మద్దిపాడు బీజేపీ కార్యాలయం సమీపంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ పార్లమెంటులో చట్టబద్దత కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి వర్గీకరణ గురించి ప్రస్తావించలేదన్నారు. కావూరి జయరావు, దుడ్డుఅనిల్, కావూరి విజయ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

చదువుతో విజ్ఞానం

మద్దిపాడు , జనవరి 5 : చదువు విద్యార్థులకు విజ్ఞానంతో పాటు వివేకాన్ని అందిస్తుందని ప్రధానోపాధ్యాయురాలు శైలజ అన్నారు. శుక్రవారం మద్దిపాడు పైపాలెం పాఠశాలలో చిన్నారులకు ముగ్గుల పోటీల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఉపాధ్యాయులు కనకారెడ్డి, శారద, బాషా, కోటిరెడ్డి, సుజానమ్మ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అర్చక సమాఖ్య కార్యవర్గ సమావేశం

ఒంగోలు కల్చరల్, జనవరి 5: ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ అర్చక సంఘ సమావేశం శుక్రవారం స్థానిక గాయత్రీ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘ రాష్ట్ర నాయకులు యనమండ సత్య సీతారామశర్మ పాల్గొన్నారు. సమావేశంలో పలుతీర్మానాలను ఆమోదించారు. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పణతుల మాధవశర్మను ఎన్నుకున్నారు.

విద్యతోనే సమాజ వికాసం

జన్మభూమి ప్రత్యేకాధికారి సుందర్

చీమకుర్తి, జనవరి 5 : విద్యతోనే సమాజ వికాసం జరుగుతుందని జన్మభూమి నియోజకవర్గ ప్రత్యేకాధికారి సుందర్ తెలిపారు. ఐదో విడత జన్మభూమిలో భాగంగా నాల్గవ రోజు పులికొండ, కె.వి.పాలెం , ఏలూరి వారిపాలెం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సభల్లో జన్మభూమి నియోజకవర్గ ప్రత్యేకాధికారి సుందర్ , ఎస్.ఎన్.పాడు నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపీపీ మేదరమెట్ల ఈశ్వరమ్మలు పాల్గొన్నారు. స్కాలర్‌షిప్‌లు , రేషన్‌కార్డులు అందజేశారు తహసీల్దార్ అశోక్‌వర్ధన్, సర్పంచ్‌లు బెల్లంపేరమ్మ, గోగినేని చంద్రశేఖరరావు, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ పరిధిలో

నగర పంచాయతీ పరిధిలో 7,8 వార్డుల్లో శుక్రవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. మున్సిపల్ జేడీ గోపాల కృష్ణారెడ్డి పాల్గొని ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. చైర్మన్ కొత్తవ రామువరావు, కమిషనర్ బి. శ్రీనివాసులు, వైస్‌చైర్మన్ కందిమళ్ళ గంగాధరరావు, కౌన్సిలర్లు, జన్మభూమి కమిటీసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఉప్పుగుండూరులో..

నాగులుప్పలపాడు , జనవరి 5 : ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీలో జరిగిన జన్మభూమి సభలో ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి, టీడీపీ ఇన్‌చార్జి బి.ఎన్ విజయకుమార్ మాట్లాడారు. ఎస్టీ కాలనీ ,దిన్నెమీద ఏరియాలో రోడ్లు , సైడుడ్రైన్లు వేయాలని సభ దృష్టికి తెచ్చారు. అనంతరం రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి సరుకులను ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ , ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇఓఆర్‌డీ బి.సుబ్బారావు , తహసీల్దార్ జి.సుజాత, ఉపసర్పంచ్ మక్కెన బాబు , గ్రామ టీడీపీ అధ్యక్షుడు కనగాల శ్రీను, మండలస్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



ఉప్పుగుండూరు జన్మభూమి సభలో చంద్రన్న సంక్రాంతి సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ కరణం, మాజీఎమ్మెల్యే బీఎన్



చీమకుర్తి జన్మభూమి సభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సుందర్

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి

మద్దిపాడు , జనవరి 5 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు కోరారు. ఐదో విడత జన్మభూమి - మాఊరు సందర్భంగా నాగన్నపాలెం గండ్లాపల్లి గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి ఎన్నికలలో ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో సంక్షేమపథకాలు ప్రవేశపెట్టారని, పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పింఛన్లు అందజేస్తున్నారని తెలిపారు. ఇన్‌చార్జి తహసీల్దార్ ఎల్. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జన్మభూమి - మాఊరు సమస్యలు పరిష్కారం తక్షణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపీడీవో సి.హెచ్.కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరగంధం రఘురామయ్య, ఎంపీటీసీ వేమిరెడ్డి సంపూర్ణమ్మ, ఎంఈఓ ఎంవీఆర్ ఆంజనేయులు, వ్యవసాయాధికారి జి.స్వర్ణలత, నాగన్నపాలెం సర్పంచ్ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.



మద్దిపాడులో మాట్లాడుతున్న మండవ జయంతిబాబు

బయోమెట్రిక్ తప్పనిసరి

జేడీ గోపాల కృష్ణారెడ్డి

నగర పంచాయతీ తనిఖీ

చీమకుర్తి, జనవరి 5 : నగర పంచాయతీ పరిధిలోని ఉద్యోగులందరికి బయోమెట్రిక్ హాజరుతప్పనిసరి అని సీడీఎంఎ జాయింట్ డైరెక్టర్ గోపాల కృష్ణారెడ్డి అన్నారు. నగర పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఉద్యోగుల పనితీరును సమీక్షించారు. బయోమెట్రిక్ హాజరు విధానం అమలులో లేకపోవడాన్ని గమనించి తక్షణమే ఆమలు చేయాల్సిందిగా ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణపై సర్వే నిర్వహణకు త్వరలో ఢిల్లీ నుంచి ప్రత్యేక బృందం వస్తుందని, ఆలోపు పూర్తి సన్నద్ధత కావాలని కమిషనర్ బి.శ్రీనివాసరావుకు సూచించారు. నగర పంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ జేడీ గోపాలకృష్ణారెడ్డి

క్రీడాసామగ్రి అందజేత

నాగులుప్పలపాడు, జనవరి 5 : బి.నిడమానూరులోని కూనం శ్రీరామిరెడ్డి జడ్పీ హైస్కూలులో పూర్వ విద్యార్థి డాకా వెంకట కృష్ణారెడ్డి రూ. 25 వేల విలువ గల క్రీడా సామగ్రిని శుక్రవారం క్రీడాకారులకు అందజేశారు. అదేవిధంగా 10 వతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్‌నుంచి ఐఏఎస్‌వరకు చదివే ఖర్చున అందజేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఈదర దేవసేన, రిటైర్డుపీడీ మొగిలిచర్ల సుబ్బారావు, తెలుగు పండిట్ వెంకటప్పయ్య, పీడీ గడ్డం వెంకట్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సోలార్ ఎనర్జీపై మాట్లాడుతున్న రామచందర్

సోలార్ ఎనర్జీపై బీవీఎస్ఆర్‌లో వర్కుషాప్

చీమకుర్తి, జనవరి 5 : సోలార్ ఎనర్జీపై ఈఈఈ ఇంజనీరింగ్ విద్యార్థులకు రెండు రోజుల వర్కుషాపు శుక్రవారం బి.వి.ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభించారు. సోలార్ ఎనర్జీ కన్సల్టెంట్ రామచందర్ ఆధునిక దోహదాలపై అవగాహన కల్పించారు. కళాశాల చైర్మన్ బూచేపల్లి సుబ్బారెడ్డి, చైర్మన్‌పర్సన్ వెంకాయమ్మ ,సెక్రటరీ శివప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాసరావు , ఏఓ కోటిరెడ్డి, విభాగాధిపతులు ,అధ్యాపకులు పాల్గొన్నారు.

డిజిటల్ తరగతుల ప్రారంభం

నాగులుప్పలపాడు, జనవరి 5 : స్థానిక ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతులను శుక్రవారం ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి ప్రారంభించారు. పాఠశాల పూర్వవిద్యార్థి అమెరికాలో ఉన్న ముప్పనేని సుబ్బారావు డిజిటల్ క్లాసులకు లక్ష రూపాయల నిధులు అందజేశారు. తరగతులను ప్రారంభించినఎంపీపీ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచే డిజిటల్ క్లాసులు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సాంకేతిక విద్యపట్ల ఉత్సాహం కలుగుతుందన్నారు. ఎం.ఇ.ఓ జి.శేషయ్య ,సొసైటీ అధ్యక్షుడు మారెళ్ల శాంత, హెచ్ఎం మాధవీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



డిజిటల్ తరగతులు బోధిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మద్దిపాడు , జనవరి 5 : ఏడుగుండ్లపాడు సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలయ్యాయి. మేదరమెట్లకు నుం చి ఒంగోలు వెళుతున్న మోటారు సైకిలిస్టు ఏడుగుండ్లపాడు సమీపంలో లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మేదరమెట్లకు చెందిన పద్ద వెంకట్రావు కు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

ఒంగోలు

డీఎల్‌డీఏ చైర్మన్‌గా సురేంద్రప్రసాదు ఎన్నిక

ఒంగోలు నగరం : జిల్లా పశుగాణాభివృద్ధి సంఘం నూతన అధ్యక్షునిగా డాక్టర్ సురేంద్ర ప్రసాదు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం సర్వసభ్య సమావేశం శుక్రవారం రంగారాయుడుచెరువు సమీపంలోని డీఎల్‌డీఏ కార్యాలయంలో జరిగింది. పశుసంవర్ధకశాఖ చీమకుర్తి ఏడీ సురేంద్రప్రసాదును అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ డీడీ మురళీకృష్ణ, పీపీసీ డీడీ డాక్టర్ పద్మావతి, డీఎల్‌డీఏ ఈవో ప్రసాదు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసుల నమోదు

ఒంగోలు క్రైం, జనవరి 5 : నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకొనేందుకు వెనుకాడబోమని ట్రాఫిక్ డీఎస్పీ కె. వేణుగోపాల్ హెచ్చరించారు. ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపడుతున్నామన్నారు. శుక్రవారమిక్కడ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిబంధనలు ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు త్యాగరాజ ఆరాధనోత్సవం

ఒంగోలు కల్చరల్, జనవరి 5 : ప్రముఖ వాగ్గేయకారులు, నాదబ్రహ్మ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవం శనివారం ఉదయం జరుగుతుందని త్యాగరాజ మందిరం మేనేజింగ్ ట్రస్టీ పరమాత్ముని రామచంద్రమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు లాయర్‌పేటలోని త్యాగరాజ కుటీర్ వద్ద నుంచి సీతారాములు విగ్రహాలు, త్యాగరాజ స్వామి చిత్రపటంతో నగరోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా కేశవస్వామిపేట శ్రీ ప్రసన్న చెన్న కేశవస్వామి దేవస్థాన ప్రాంగణంలో ఉన్న త్యాగరాజస్వామి విగ్రహం వద్ద నివాళి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు లలిత కళా అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు తెలియజేశారు. ఉదయం 11 గంటలకు సంగీత విద్యార్థులచే, కళాకారులచే త్యాగరాజస్వామికి పుష్పమాలాలంకరణ, నివాళి కార్యక్రమం ఉంటుందని, సంగీతాభిమానులు, కళాకారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని త్యాగరాజస్వామికి నివాళులర్పిచాలని కోరారు.

ఉపాధి కల్పిస్తున్న జన్మభూమి సభలు

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 5 : నగరంలో నాలుగు రోజులుగా జరుగుతున్న జన్మభూమి-మా ఊరు గ్రామసభలు కొందరికి ఉపాధిగా కల్పిస్తున్నాయి. మామూలు రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల వద్ద అర్జీలు రాసుకుని పొట్టనింపుకునే పలువురు జన్మభూమి సభలతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అధిక శాతం దరఖాస్తుదారులు వృద్ధులు, మహిళలు కావడంతో సభల్లో సమర్పించేందుకు దరఖాస్తులు రాయించుకోవడానికి అవస్థలు పడుతున్నారు. ప్రజల అవసరాలను గుర్తించిన పలువురు సభల పుణ్యామా అని అర్జీలు పూర్తి చేసి ఇస్తూ జీవనం సాగిస్తున్నారు. ఒక్కో దరఖాస్తుకు రూ. 10 నుంచి 20 వరకు తీసుకుంటుండగా, కొందరైతే ఏకంగా రేషన్ కార్డులు, పెన్షన్, ఇళ్ల స్థలాల కోసం దరకాస్తులను సైతం అమ్మకాలు చేపడుతూ అక్కడి ప్రజలకు సహకారంగా నిలుస్తున్నారు.



అర్జీలు రాయించుకుంటున్న ప్రజలు

కోట్లతో నగర అభివృద్ధి

- ఎమ్మెల్యే దామచర్ల ఎమ్మెల్సీ మాగుంట
- జన్మభూమిల్లో వెల్లువెత్తిన దరఖాస్తులు

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 5 : నగరంలోని అన్ని డివిజన్లలో కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు పూర్తిచేయగా, మరికొన్ని జరుగుతున్నాయని శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ చెప్పారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బాలాజీనగర్, హౌసింగ్ బోర్డు కాలనీ, సెయింట్ జేవియర్స్ స్కూలు, పెళ్లూరు, చెరువుకొమ్ముపాలెంలో నిర్వహించిన కార్యక్రమానికి శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరి ఇల్లు, రేషన్ కార్డు, పింఛన్‌లు, వ్యక్తిగత మరుగుదొడ్లు, నిరుపేద యువతకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి వీధిలోనూ మొక్కలను పెంచి, అందమైన నగరంగా తీర్చిదిద్దుతున్నామని, రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరిచి, ప్రతి కాలనీలో అభివృద్ధి శ్రీకారం పలికామని చెప్పారు. ఎమ్మెల్సీ మాగుంట మాట్లాడుతూ అభివృద్ధికి టీడీపీ చిరునామా అన్నారు. సభకు అధ్యక్షత వహించిన నగర కమిషనరు సంకురాత్రి వెంకటకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకు సాధనకు నగర ప్రజలు కృషి చేయాలని కోరారు. చెంబు చేత పట్టి ఆరుబయటకు వెళ్లే విధానం మారాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్డి లేని వారికి ప్రతి ఇంటికీ ప్రభుత్వమే నిర్మించి ఇచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, శాఖ, అధికారుల పాల్గొని తమ శాఖల ద్వారా చేపడుతున్న పౌర సేవలను వివరించారు. కార్యక్రమంలో పెళ్లూరు చిన వెంకటేశ్వర్లు, టీపీవో సుధాకర్, మునిసిపల్ యంత్రాంగం వేణు, కళ్యాణి, పిచ్చయ్య, టీడీపీ నాయకులు తాతా ప్రసాదు, ఆయా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులతోపాటు నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఆ తర్వాత కులాంతర వివాహం చేసుకున్న జంటలకు జనార్దన్ ప్రోత్సాహక నగదు అందజేయడంతో పాటు, గర్భిణులకు సీమంతం చేశారు.



రేషన్ కార్డు పంపిణీ చేస్తున్న జనార్దన్, మాగుంట

పెళ్లూరు, చెరువుకొమ్ముపాలెంలో...

ఒంగోలు రూరల్, జనవరి 5 : రూరల్ మండలం పెళ్లూరు, చెరువుకొమ్ముపాలేల్లో జరిగిన జన్మబూమి-మాఊరు గ్రామసభలో ఎమ్మెల్యే జనార్దన్, ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. సమ్మర్‌స్టోరేజి ట్యాంకు నుంచి పైపులైన్ ద్వారా 6 నెలలో తాగునీరు సరఫరా చేయిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. పెళ్లూరు గ్రామంలో రూ.10 లక్షలతో మరమ్మతులు చేసిన గ్రంథాలయాన్ని వారు ప్రారంభించారు. అనంతరం పెళ్లూరులో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. పశువైద్యశిబిరంలో దూడలకు నట్టల నివారణ మందును తాగించారు. రేషన్‌కార్డులు, పెన్షన్లు పంపిణీ చేశారు. చెరువుకొమ్ముపాలెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో నగర కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి అన్నపూర్ణ, ఎంఈఓ సుందరరామిరెడ్డి, నగర టీడీపీ అధ్యక్షుడు కొటారి నాగేశ్వరరావు, కార్యదర్శి దాయినేని ధర్మా, టి. అరుణ, అయినాబత్తిన ఘనశ్యామ్, శ్రీనివాసులు, వెంకట్రావు, రోశయ్య పాల్గొన్నారు. చెరుకొమ్ముపాలెంలోనూ గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

కొమ్మమూరు నుంచి ఉలిచి చెక్‌డ్యామ్‌కు నీరు నింపాలి

కొమ్మమూరు కాలువ నుంచి ఉలిచి చెక్‌డ్యామ్‌కు పూర్తి స్థాయిలో పైపులైన్ నిర్మించి నీరు నింపే ఏర్పాట్లు చేయించాలని ఆ గ్రామ రైతులు కోరారు. ఒంగోలు మండలంలోని ఉలిచి, దశరాజుపల్లి గ్రామాలలో జన్మబూమి - మాఊరు గ్రామసభలు జరిగాయి. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ చుంచు శేషయ్య, దశరాజుపల్లి సర్పంచ్ పాలేటి శ్రీనివాసరావు మాట్లాడారు. దశరాజుపల్లి గ్రామంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమాలను పరిశీలకులు విజయమోహన్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.బాలచెన్నయ్య, తహసీల్దార్ కె.చిరంజీవి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి అన్నపూర్ణ, జడ్పీటీసీ సభ్యురాలు వై.అన్నపూర్ణ, మాజీ సర్పంచ్ యర్రంనేని నరసింహారావు, యర్రంనేని వెంకటశేషయ్య, ఏవో పి.వేణుగోపాల్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కామేపల్లి శ్రీనివాసరావు, పిల్లుట్ల సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

ఒంగోలు కల్చరల్, జనవరి 5 : ధనుర్మాస ఉత్సవాలు నగరంలోని పలుదేవాలయాల్లో వైభవంగా జరుగుతున్నాయి. దిబ్బల రోడ్డులోని శ్రీ అనంత కోదండరామాలయంలో ప్రధాన అర్చకులు భరద్వాజ ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక అలంకరణ చేసి ఊంజల్ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వేమూరి శ్రీనివాసరావు, పాలపర్తి లక్ష్మీనారాయణ, మన్నం వెంకటనారాయణ, డి.సుందరరావు, చల్లా బాలకొండయ్య, నాగేశ్వరమ్మ పాల్గొన్నారు. అటు నగరంలోని వివిధ దేవస్థానాల్లో ధనుర్మాసం సందర్భంగా తిరుప్పావై ప్రవచన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో లాయర్‌పేట సాయిబాబా మందిరం, గడియారం వారి వీధి శ్రీ అనంతకోదండరామ స్వామి దేవస్థానంలో రమేష్‌కృష్ణచే, మంగమూరురోడ్డు గాయత్రి మందిరంలో పొన్నూరు వెంకట శ్రీనివాసులు, సంతపేట సాయిబాబా మందిరంలో నేలభొట్ల భరత్‌శాస్త్రి, మంగమూరు రోడ్డు సదారామనామ క్షేత్రంలో నెమ్మాని శీతారామమూర్తిలచే ప్రతి నిత్యం తిరుప్పావై ప్రవచనాలు కొనసాగుతున్నాయి. దక్షిణం బజారు శ్రీ కోదండరామస్వామి దేవస్థానం, గాంధీరోడ్ లోని రామాలయంలోను ప్రతి నిత్యం భక్తులు తిరుప్పావై పారాయణలో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఈ తిరుప్పావై ప్రవచనాలు, పారాయణలు జనవరి 14వ తేదీ వరకు కొనసాగుతాయి.

రైల్వే సమస్యలను పరిష్కరించాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 5 : జిల్లాలో రైల్వే సమస్యలు అధికంగా ఉన్నాయని, ఆయా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కోరారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి షియూష్ గోయల్‌ను కలిసి సమస్యను వివరించారు. సింగరాయకొండ రైల్వే సమీపంలో గేటు దాటేందుకు పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అక్కడ రైల్వే ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గిద్దలూరు పట్టణంలోని రాచర్ల గేటు సమీపంలో గేటు దాటేందుకు ప్రయాణికులు, వాహనాలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అందువల్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి కోరారు. రైల్వేస్టేషన్‌లో తూర్పు వైపున ఎంట్రెన్స్ ఏర్పాటుతో పాటు రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్. అగ్రహం గేటు వద్ద ఆర్‌ఓబీ మంజూరు చేశారని, ప్రజల అభీష్టం మేరకు రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేసే విధంగా చూడాలని కేంద్రమంత్రిని కోరారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ అలైన్‌మెంట్ సర్వే ప్రారంభమైనందున పొదిలిలో ఆర్‌ఓబీ ఏర్పాటు చేసి మోడల్ రైల్వేస్టేషన్ మైక్రో స్టేషన్ కింద ప్రతిపాదించాలని కోరారు.

ఒంగోలులో కేంద్రీయ విద్యాలయం-2 ఏర్పాటు చేయాలి

ఒంగోలులో కేంద్రీయ విద్యాలయం-2ను త్వరగా ఏర్పాటు చేసే విధంగా ఉండాలని ఎంపీ వైవీ కోరారు. కేంద్రమంత్రి ప్రకాష్ జవదేకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఎక్స్‌సర్వీస్‌మెన్లు, వెనుకబడిన వర్గాలు, పేదలు ఎక్కువగా ఉన్నారని తెలిపారు.

ఎలాంటి రిమార్కులు లేకుండా రిటైర్ అవడం గొప్పవరం

- ఈఈ గోపీనాథ్ సేవలు మరులేనివి
- పీఆర్ డిప్యూటీ ఈఎన్‌సీ

పురుషోత్తమరావు వెల్లడి

ఒంగోలు కర్నూల్‌రోడ్డు, జనవరి 5 : ఎలాంటి రిమార్కు లేకుండా రిటైర్ అవడం గొప్ప వరమని పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఇంజనీరింగ్- ఇన్- చీఫ్ పురుషోత్తమరావు పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ రాజ్‌శాఖకు ఈఈ నెల్లూరు గోపినాథ్ సేవలు మరువలేనివి రిటైర్డు ఎస్‌ఈ చంద్రశేఖరయ్య పేర్కొన్నారు. ప్రాజెక్టు డివిజన్ ఈఈ నెల్లూరు గోపినాథ్ గత నెల 31న ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా శాఖ ఇంజనీరింగ్ అధికారులు, ఉద్యోగులు శుక్రవారం స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశం హాలులో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత గోపినాథ్, ఆయన సతీమణి రాజ్యలక్ష్మిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు డిప్యూటీ - ఇంజనీరింగ్ -ఇన్- చీఫ్ శివరామకృష్ణ, పీఆర్ ఎస్‌ఈ త్రిమూర్తినాయుడు, రిటైర్డు క్వాలిటీ కంట్రోలు ఈఈ రంగవిఠల్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రతన్‌బాబు, రిటైర్డు ఎస్‌ఈ సుబ్రమణ్యం, మార్కాపురం డివిజన్ ఈఈ జయరామ్‌దాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మర్ధన్‌ఆలీ, ఉపాధక్షుడు టి.రమణయ్య, ఒంగోలు పీఐయు డివిజన్ ఈఈ రమణారావులు కూడా గోపినాద్ సేవల గురించి కొనియాడారు. కార్యక్రమంలో ఉలవపాడు డీఈఈ టి. రమణయ్య పాల్గొన్నారు.



గోపీనాథ్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

నేడు జన్మభూమి గ్రామ సభలు

డివిజన్	వేదిక
20	పాత రామకృష్ణ స్కూలు, భాగ్యనగర్
21	ఇందిరా కాలనీ, అంబేద్కర్ భవనం
22	1టౌన్ పోలీసు స్టేషన్ ఎదురు, కృష్ణ మందిరం వద్ద
23	కోటవీధి, ఎలిమెంటరీ స్కూలు
24	పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల

ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు గ్రామసభ జరుగుతుంది.

ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా దయచూపేవారేరీ!

- గ్రామ సభల్లో వెల్లువెత్తుతున్న అర్జీలు

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 5 : 'ఇప్పటికి నాలుగు విడతలుగా జన్మభూమి జరిగాయి. జరిగిన ప్రతిసారీ దరఖాస్తు చేసుకున్నాం. అయినా కరుణించేవారు కరువు' అంటూ పలువురు బాధితులు వాపోతున్నారు. నగరంలో జరుగుతున్న జన్మభూమి-మా ఊరు గ్రామసభల్లో రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతుండగా, పలువురు సొంతింటి నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. వీరిలో అధిక శాతం రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం బారులు తీరుతున్నారు. ఆశ చావక, పదే పదే దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని వాపోయారు. శుక్రవారం జరిగిన గ్రామ సభల్లో పలువురు మహిళలు, వృద్ధులు అర్జీలు సమర్పించేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఐదుసార్లు అర్జీ ఇచ్చినా పెన్షన్‌రాలేదు

- కోనేటి లక్ష్మమ్మ



వయస్సు మీదపడింది. మందులకైనా వస్తాయని ఆశ. ప్రభుత్వం అందించే వృద్ధాప్య పెన్షన్ కోసం ఇప్పటికి రెండుసార్లు జన్మభూమిలో, మామూలు రోజుల్లో చాలాసార్లు అర్జీ ఇచ్చా. అయినా ఎవరూ కరుణించలేదు. రాజకీయ పలుకుబడి ఉన్నవారికే అన్నీ అందుతున్నాయి. కానీ మాబోటి వారిని పట్టించుకోవడం లేదు. కేవలం దరకాస్తులకే పరిమితం అవుతున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయం చేయాలి

20 ఏళ్లుగా రేషన్ కార్డు ఇవ్వడం లేదు

- చలమచర్ల రాధ



ఇరవై సంవత్సరాలుగా ఒంగోలులోనే ఉంటున్నాం. రేషన్ కార్డు లేదు. చాలాసార్లు మునిసిపల్ ఆఫీసు, ఎమ్మార్వో ఆఫీసు చుట్టూ తిరిగాం. ఇలా జరిగిన గ్రామసభల్లో మూడుసార్లు రేషన్ కార్డు కోసం అప్లికేషన్ ఇచ్చాం. ఇంత వరకు మాగోడు పట్టించుకున్న నాధుడే లేడు. అధికారులు మా ఇళ్ల వద్దకు వచ్చి ఎంక్వయిరీ చేయలేదు. ఈసారైనా ఇస్తారేమో అని చిన్న ఆశ, మాబోటి పేద వారికి రేషన్ కార్డు అందించి ఆదుకోవాలి.

సంక్షిప్తం

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

ఒంగోలు క్రైం, జనవరి 5 : ఉద్యోగం ఇప్పిస్తానని ఓ నిరుద్యోగిని ప్రైవేటు కన్సల్టెన్సీ మోసం చేసింది. ఈ మేరకు బాధితులు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓ హెడ్‌కానిస్టేబుల్ కుమారుడికి ఆస్ట్రేలియాలో ఉద్యోగం ఇప్పిస్తానని హైదరాబాద్ హిమాయత్‌నగర్‌కు చెందిన పీపుల్ ఎమ్రాల్డ్ ఈనే కన్సల్టెన్సీ హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖర్ కుమారుడుకు ఫోన్ చేశారు. దీంతో రూ.2.5 లక్షలు మేనెలలో ఆన్‌లైన్ ద్వారా ట్రాన్సఫర్ చేశాడు. ఇప్పటికి ఉద్యోగం రాలేదు. తాము మోసపోయామని బాధితులు గ్రహించి టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా ఎస్పీకి ప్రశంసలు

ఒంగోలు క్రైం, జనవరి 5 : కిడ్నాప్ అయిన బాలుడ్ని క్షేమంగా ఇంటికి చేరేందుకు పోలీస్ తీసుకున్న చర్యలను జిల్లా ప్రజలతో పాటు పోలీసు ఉన్నతాధికారులు ఎస్పీ సత్యఏసుబాబును ప్రశంసిస్తున్నారు. అధునాతన సాంకేతిక పద్ధతులు అవలంబించి కిడ్నాప్ వ్యవహారాన్ని ఎస్పీ స్వీయపర్యవేక్షణలో ఛేదించారు. ఎస్పీని డీఐజీ గోపాలరావు అభినందించారు.

ఆర్టీసీ చార్జీలు పెంచొద్దు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 5 : సంక్రాంతి పండుగకు ఆర్టీసీ బస్సుల చార్జీలు పెంచకుండా సర్వీసులను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని వాలంటీర్ ఎన్విరాన్‌మెంట్ ఆర్గనైజేషన్ చైర్మన్ జి. వీరభద్రాచారి కోరారు. సంఘ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజానీకం రాకపోకలు సాగిస్తుంటారన్నారు. ప్రత్యేక బస్సుల పేరుతో ఆర్టీసీ ప్రజలను దోపిడీ చేస్తోందని చెప్పారు.

20న రాజ్యాధికార మహాసభ

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 5 : గుంటూరు జిల్లా పొన్నూరులో ఈనెల 20వ తేదీన జరగనున్న రాజ్యాధికార మహాసభను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ జిల్లా అధ్యక్షుడు దార్ల సింగయ్య పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో శుక్రవారంరాజ్యధికార సభ పోస్టర్లను ఆవిష్కరించారు. నవ్యాంధ్రపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు ఆధ్వర్యంలో జరిగే ఈ సభలో దళితులు, అంబేద్కర్ వాదులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పీకా ఏసురత్నం, నవ్యాంధ్ర పార్టీ ఆర్గనైజర్ పులిపాటి రాఘవులు, దాసరి కోటేశ్వరరావు, చప్పిడి కోటేశ్వరరావు, డప్ప చంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్థలాలు ఇవ్వాలని వినతి

కొత్తపట్నం : నివేశన స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని ఎస్సీ, ఎస్టీలు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. మండలంలోని అల్లూరు గ్రామంలో శుక్రవారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలో తహశీల్దార్ సుబ్బారావు, టీడీపీ జిల్లా నాయకులు గేనం సుబ్బారావు, ఈవోఆర్డీ అజిత పాల్గొన్నారు.

7న రౌండ్‌టేబుల్ సమావేశం

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 5 : సుపరిపాలన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ ఉదయం పది గంటలకు స్థానిక రంగా భవన్‌లో అవినీతి నిర్మూలన-సామాజిక బాధ్యత అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వేదిక అధ్యక్షుడు తాటిపర్తి గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అవినీతి నిరోధకశాఖ డిఎస్‌పీ తోట ప్రభాకరరావు పాల్గొంటారన్నారు. వేదిక సభ్యులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

అవార్డులకు దరఖాస్తులు చేసుకోవాలి

అంబేద్కర్- పూలే ఆశయ సాధన కోసం పనిచేసిన వారికి అంబేద్కర్- పూలే స్మారక అవార్డులను అందజేయనున్నట్లు డీబీఎం ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్ ధర్నాశి చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ సేవకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, దళిత ఉద్ధరణకు పనిచేసిన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.వివరాలకు 7095091228 నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

ఆ బిల్లును ఉపసంహరించుకోవాలి

రోడ్డు రవాణా భద్రత బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాసులు డిమాండ్‌చేశారు. ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ రోడ్డు రవాణా భద్రత బిల్లును సవరించి పార్లమెంట్‌లో పెట్టాలని చూస్తుందన్నారు. ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే వాహనాల ఖరీదు అనుహ్యంగా పెరగడంతో పాటు విడిభాగాలు కూడా చట్టం అనుమతించిన కంపెనీల వద్దనే తీసుకోవాల్సి వస్తుందని చెప్పారు. నగర అధ్యక్షుడు తంబి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డి. రమేష్, ఎం. సుబ్బారావు, ఎస్‌డి. మస్తాన్‌వలి, పి. శ్రీను, డి. మల్లికార్జున, జయరాజ్ పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి విద్య అవసరం

దేశాభివృద్ధికి విద్య ఎంతో అవసరమని, అందువల్ల ప్రతి ఒకరూ విద్యను నేర్చుకోవాలని నాగార్జున యూనివర్సిటీ ఒంగోలు క్యాంపస్ ప్రత్యేక అధికారి డాక్టర్ జి. సోమశేఖర్ పిలుపునిచ్చారు. ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో జరిగిన జన్మభూమి సభలో క్యాంపస్ విద్యార్థులు, అధ్యాపకులు ర్యాలీగా వచ్చి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో డాక్టర్ హర్షప్రీతమ దేవకుమార్, డాక్టర్ కృష్ణబాణానలు విద్యావికాసం, వ్యక్తిత్వ వికాసం, సమాజ వికాసం తదితర అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజీవరావు, డాక్టర్ ఓబులేసు, డాక్టర్ నిర్మలామణి, డాక్టర్ భారతీదేవి, డాక్టర్ రాజమోహన్, డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ పద్మజ, డాక్టర్ వనతి, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ రవీంద్రకుమార్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ దేవి వరప్రసాద్, డాక్టర్ హసన్, డాక్టర్ అమృతవల్లి, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ వెంకటరావుతో పాటు టీడీపీ నాయకులు ఈదర సురేష్ బాబు, తేళ్ల అరుణ పాల్గొన్నారు.

దళితులపై దాడులు హేయం

మహారాష్ట్రలో ఇటీవల దళితులపై దాడులు చేయడం దారుణమని నగర తెలుగు ఎస్సీ సెల్ నగర కో ఆర్డినేటర్ పావులూరి చిరంజీవి పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన సమావేశానికి నావూరి కుమార్ అధ్యక్షత వహించారు. సమావేశంలో కసుకుర్తి అంకరాజు, జేస్సీబాబు, రాంబాబు, దాట్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేటి నుంచి మెగా కారు లోన్‌మేళా

ఒంగోలు వ్యవసాయం : నగరంలో సిండికేట్ బ్యాంకు ఆధ్వర్యంలో స్థానిక ఎంఎస్ ఫంక్షన్ హాలులో ఈ నెల 6, 7వ తేదీల్లో మెగా కారు లోన్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ బ్యాంకు రీజనల్ మేనేజర్ హరీష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్ రుణ మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దామచర్ల ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అతి తక్కువ నెలసరి వాయిదాలతో ప్రముఖ కంపెనీల కార్లు ఒకే రుణ మేళాకు వస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ ఆఫర్ ఈ నెలాఖరు వరకు కొనసాగుతోందని పేర్కొన్నారు. డాక్యుమెంటేషన్, ప్రాసెసింగ్ చార్జీలు లేవని మార్కెట్ రేటుపై 95శాతం రుణ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు.

శివాని విద్యార్థికి బహుమతి



మంత్రి నారాయణ చేతుల మీదుగా అందుకుంటున్న సాయికుసుమ

ఒంగోలు విద్య, జనవరి 5 : దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు శివాని పబ్లిక్ స్కూలులో పదో తరగతి చదువుతున్న సాయికుసుమ ఎంపికైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ అధ్వర్యంలో నెల్లూరులో ఈనెల 3నుంచి 5వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో శివాని పబ్లిక్ స్కూలు విద్యార్థిని సాయికుసుమ ప్రదర్శించిన న్యాచురల్ వాటర్ ఫిల్టర్(డీ ఫ్లోరిడేషన్ ఫాట్) ఉత్తమ ప్రదర్శనగా గుర్తించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్‌లో కూడా సాయికుసుమ తన ప్రతిభను ప్రదర్శించి ప్రథమ బహుమతి సాధించింది. శుక్రవారం నెల్లూరులో జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ చేతుల మీదుగా సాయికుసుమ బహుమతిని అందుకున్నారు. ఈ విజయం సాధించిన సాయికుసుమకు ఆమెను ప్రోత్సహించిన గైడ్ టీచర్ ఎంవీ పవన్‌కుమార్‌కు శివాని అధినేత ఎం. నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.

యరజర్ల పాఠశాలలో టీఎల్‌ఎం మేళా

జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో శుక్రవారం నిర్వహించిన విద్య వికాసంలో రూరల్ మండలం యరజర్ల సిఈ పాఠశాలలో బోధనాభ్యసన సామగ్రి మేళా(టీఎంఎల్)లో గణితం, పరిసరాల విజ్ఞానం, సబ్జెక్టులపై ఉపాధ్యాయుడు సిహెచ్. కోటేశ్వరరావు తయారు చేసిన బోధనాభ్యస సామగ్రి, జాతీయ నాయకులు చిత్రపటాలతో పాటు విద్యార్థులు తయారు చేసిన బోధనపు కరణాలను కూడా ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు, సహోపాధ్యక్షుడు నరసింహరావులు విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

సివిల్ విద్యార్థులకు శిక్షణా తరగతులు

పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్రైమ్‌వీరా అనే సాఫ్ట్‌వేర్ టెక్నాలజీపై 20రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించారు. గుంటూరుకు చెందిన ఎస్‌ఆర్ క్యాడ్ సెంటర్ ఎస్. రవికుమార్ ఆధ్వర్యంలో శిక్షణ జరిగింది. ఈ కోర్సు వల్ల విద్యార్థులకు ఒక కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టును సకాలంలోఏ విధంగా పూర్తి చేయవచ్చో తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ సీవీ సుబ్బారావు, డాక్టర్ ఎం. శ్రీనివాసన్, సివిల్ విభాగాపతి. జి. గోపినాయుడు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గం ఎన్నిక

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 5 : ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చీరాలలో రెండు రోజుల పాటు జరిగిన ఫెడరేషన్ మహాసభ తీర్మానాలను, నూతన కార్యవర్గాన్ని శుక్రవారం పత్రికలకు విడుదల చేశారు. జిల్లా అధ్యక్షునిగా సిహెచ్. వినోద్, కార్యదర్శిగా సిహెచ్. సుధాకర్, ఉపాధ్యక్షులుగా ఆర్. చంద్రశేఖర్, కె. చిన్నపరెడ్డి, జి. ఆదిత్య, సహాయ కార్యదర్శులుగా ఎస్. ఓబుల్ రెడ్డి, పి. విజయ్, ఎం. రవిలతో పాటు మరో 15 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

అధిక ఫీజులను నియంత్రించాలి

జిల్లాలో నిరుద్యోగులకు ఆశలు చూపి వారికి ఉద్యోగాలు కల్పిస్తామని అధికంగా ఫీజులు వస్తున్న ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్. రాజశేఖర్ కోరారు. శుక్రవారం జేసీ-2 మార్కండేయులును కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి ఎం. ధనరాజ్, నగర అధ్యక్షుడు వి. జివన్, ఉపాధ్యక్షులు ఎ. అశోక్, ఎం. యోహేసుహ, కె. రాంబాబు, మధు, చిన్న, శ్రీను పాల్గొన్నారు.

యాదవుల అభివృద్ధి పట్టని ప్రభుత్వాలు

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు రామారావు



మాట్లాడుతున్న యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు రామారావు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 5: యాదవుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నాయని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బొట్లా రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కఠారి శంకర్‌లు ఆరోపించారు. స్థానిక సంఘ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలను అనేక పర్యాయాలు ప్రభుత్వం, ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్ళిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఈనెల 7వ తేదీన అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లాలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పీఎం కొండయ్య, పీకే రావులు పాల్గొంటారన్నారు. జిల్లాలో మహాసభ ప్రతినిధులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మహాసభ నాయకులు తానికొండ సురేష్, మట్టె రాఘవరావు, కఠారి ప్రసాద్, కిలారి శ్రీనివాస్, చావలి రామాంజనేయులు, పెయ్యల బాలకృష్ణ, కఠారి సంజీవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం ముట్టడి

ఎస్సీ వర్గీకరణకి ఎమ్మార్పీఎస్ డిమాండ్



ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 5: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి బి.నరసింహులు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోరుకున్న సామాజిక న్యాయం అందిస్తామని ప్రకటించిదని గుర్తు చేశారు. అయితే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు గడుస్తున్నా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు అంబేద్కర్ భవన్ నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు బీజేపీ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బీజేపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్మారావు, ఎం.మస్తాన్, చిరంజీవి, నరసయ్య, కృష్ణాఫర్, టి.ఆనంద్, కొమ్ము సుజన్, చంద్ర, తిరుమలరావు, పి.గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై కొట్టాడని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ఒంగోలు క్రైం : ఓ కేసు విషయంలో పోలీసు స్టేషన్‌కు పిలిపించి ఎస్సై చేయిచేసుకోవడంతో మనస్తాపానికి గురై ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి ఉలవపాడులో జరిగింది. ఆటో ఫైనాన్స్ నిర్వహిస్తున్న బుర్రా ప్రభాకర్‌పై నిరంజన్ అనే వ్యక్తి ఉలవపాడు పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారు. ఈ విషయమై ప్రభాకర్‌ను ఎస్సై స్టేషన్‌కు పిలిచాడు. ఈ సందర్భంగా ఆయనపై చేయి చేసుకోవడంతోపాటు, దుర్భాషలాడినట్లు చెప్తున్నారు. అక్కడి నుంచి బయటకు వచ్చిన ప్రభాకర్ పురుగు మందు తాగాడు. అతడిని చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు రిమ్స్ ఔట్‌పోస్టు పోలీసులకు ప్రభాకర్ ఫిర్యాదు చేశారు.

కళాసంస్థలకు ఆర్థిక సహకారం

- వృద్ధ కళాకారులకు పింఛన్లు మంజూరు
- రాష్ట్ర భాష, సాంస్కృతిక శాఖ సంచాలకులు విజయ భాస్కర్

ఒంగోలు కల్చరల్, జనవరి 5: జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే కళా సంస్థలకు ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు రాష్ట్ర తెలుగుభాష, సాంస్కృతిక శాఖ సంచాలకులు విజయభాస్కర్ హామీ ఇచ్చారు. ప్రకాశం జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన పలువురు కళాకారులు శుక్రవారం విజయవాడలో ఆయనను కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిలిపివేసిన వృద్ధ కళాకారుల పింఛన్లను తక్షణమే పునరుద్ధరిస్తామన్నారు. ఆయా సంస్థలు సాంస్కృతిక శాఖ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో అర్హులైన కళాకారులు దరఖాస్తులు చేసుకుంటే వారికి పింఛన్లు మంజూరు చేసేందుకు కృషిచేస్తామని విజయభాస్కర్ హామీ ఇచ్చినట్లు రంగభూమి కళాకారుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బేతంశెట్టి హరిబాబు, అంగలకుర్తి ప్రసాద్‌లు తెలిపారు. ఇందుకోసం కళాకారులు ఒంగోలు సీవీఎన్ రీడింగు రూములోని తమ కార్యాలయంలో సంప్రదిస్తే తగిన సహకారాన్ని అందజేస్తామన్నారు.

అంబేద్కర్-పూలే అవార్డులకు

దరఖాస్తు చేసుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 5: అంబేద్కర్-పూలే ఆశయ సాధన కోసం పనిచేసిన వారికి స్మారక అవార్డులను అందజేయనున్నట్లు డీబీఎం ఎడ్యుకేషనల్ ట్రస్టు ఛైర్మన్ ధర్నాశి చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ సేవకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, దళిత జనోద్ధరణకు పనిచేసిన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 7095091228 నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

సైనిక స్కూల్స్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

ఒంగోలు విద్య, జనవరి 5 : ఆల్ ఇండియా సైనిక స్కూల్స్ ఎంట్రెన్స్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో బీఎస్ సుబ్బారావు తెలిపారు. పరీక్ష ఆదివారం సెయింట్ జేవియర్స్ ఉన్నత పాఠశాలలో ఉదయం పది నుంచి 1 గంట వరకు జరుగుతుంది. సైనిక్ స్కూళ్లలో 6, 9 తరగతుల్లో ప్రవేశానికి ఈ పరీక్షను నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఈ పరీక్షకు మొత్తం 288 మంది విద్యార్థులు హాజరువుతున్నట్లు డీఈవో తెలిపారు. విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను అనుమతించరు. పాఠశాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. కేవలం పరీక్ష రాస్తున్న విద్యార్థులు తప్ప ఇతరులు పాఠశాల అవరణలోకి అనుమతించరు. ఈ పరీక్షకు హాజరువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా హాల్ టికెట్లు పొందవచ్చు. చీఫ్ సూపరిటెండెంట్లను సంప్రదించి హాల్ టికెట్లను పొందవచ్చునని డీఈవో తెలిపారు. పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని పరీక్షా నిర్వహకులను డీఈవో ఆదేశించారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జయరామ్

ఒంగోలు నగరం, జనవరి 5: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతున్న ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఇతర రుణాల కోసం దళారులను నమ్మి మోసపోవద్దని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జయరామ్ అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత ఉన్న వారికి రుణాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎన్ఎస్ఎఫ్‌డీసీ, వల్నరబుల్ గ్రూపు రుణాలను అందజేసేందుకు ఇప్పటికే ఇంటర్వ్యూలు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. జీవో నంబర్ 25 ప్రకారం ఉపకుల నిష్పత్తి, మహిళలు, వికలాంగుల కోటా మేరకు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ప్రస్తుతం అర్హుల ఎంపిక కసరత్తు జరుగుతుందన్నారు. త్వరలోనే ఎంపికైన వారి జాబితాను ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధురాలి మృతి

ఒంగోలు క్రైం, జనవరి 5: శుక్రవారం టంగుటూరు రైల్వే స్టేషన్‌లో రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందింది. 65 ఏళ్ళ వయసున్న వృద్ధురాలు మూడో నంబరు ప్లాట్‌ఫార్మ్ నుంచి ఒకటో నంబరు ప్లాట్‌ఫార్మ్‌కి వెళ్లే క్రమంలో రైలు ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. రోజ్‌కలర్ శారీ, బ్లూ కలర్ జాకెట్‌ను ధరించి ఉంది. ఆమె మెడలో ఎరుపు రంగు తాడుతో ఆంజనేయస్వామి వెండి లాకెట్టు ఉంది. మృతురాలి వివరాలు తెలియాల్సి ఉందని జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ ఎంజే కిషోర్‌బాబు తెలిపారు. మృతదేహాన్ని రిమ్స్ ఆసుపత్రికి చేర్చి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గిరిజన శంఖారావాన్ని జయప్రదం చేయాలి

గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసరావు



కరపత్రాలు విడుదల చేస్తున్న గిరిజన సంఘం నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 5: బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 29న గుంటూరులో గిరిజన మహాశంఖారావం నిర్వహించనున్నట్లు గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం శంఖారావం కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి పాటుపడాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ముడావత్ విష్ణునాయక్ మాట్లాడుతూ గిరిజనులకు అందాల్సిన రాజ్యాంగ పరమైన రిజర్వేషన్లను ఇతర కులాలకు కట్టబెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈనెల 29న జరిగే శంఖారావాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రాపూరి కొండయ్య, రాపూరి చెంచయ్య, కామయ్య, యాకసిరి అంజిబాబు, జాలయ్య, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణి మృతి కేసులో నిందితుల అరెస్ట్

చీరాల, జనవరి 5: చినగంజాం మండలం కడవకుదురుకు చెందిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ వెంకటేష్ భార్య మంజువైష్ణవి(22) అనుమానాస్పద మృతి కేసులో నిందితులను కడవకుదురులో శుక్రవారం చినగంజాం ఎస్ఐ సురేష్ అరెస్టు చేశారు. చీరాల డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డీఎస్పీ ప్రేమ్‌కాజల్ వివరాలు వెల్లడించారు. ఒంగోలు సత్యనారాయణపురంకు చెందిన పాపిన సుబ్బారావు, పద్మల కుమార్తె మంజు వైష్ణవిని కడవకుదురుకు చెందిన సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ వెంకటేష్ మంజు వైష్ణవిని 2016 మే 26న ప్రేమ వివాహం చేసుకున్నాడు. అదనపు కట్నం కోసం వెంకటేష్ కుటుంబసభ్యులు తరచూ వేధించేవారు. ఈ క్రమంలో గత శనివారం ఐదు నెలల గర్భిణీ అయిన మంజువైష్ణవి అనుమానాస్పదస్థితిలో మృతి చెందింది. వెంకటేష్ తల్లి రమాదేవి తన కోడలు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని పోలీసులకు తెలిపింది. అయితే స్థానికులు వైష్ణవి, వెంకటేష్‌లు గొడవపడ్డారని పోలీసుల విచారణలోతెలిపారు. దర్యాప్తు చేసిన పోలీసులు శుక్రవారం నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

రెండు మోటారు సైకిళ్ళు ఢీ

ఒంగోలు క్రైం, జనవరి 5: కొత్తపట్నం వెళ్ళే రోడ్డులో ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న రెండు మోటారు సైకిళ్ళు ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఇద్దరూ అపస్మారక స్థితిలో ఉండడంతో వారి వివరాలు తెలియాల్సి ఉంది.

తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నాం

8 ఎమ్మెల్యే రవికుమార్‌తో స్థానికులు

అద్దంకి, జనవరి 5: తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలు కాలనీల ప్రజలు ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అద్దంకి పట్టణంలోని 11వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్డు ప్రభుత్వ బాలికల పాఠశాల వెనుక ప్రాంతంలో, చిన్న గానుగపాలెం, తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకు రాగా వెంటనే నగర పంచాయతీ అధికారులు పిలిపించి నీటి సరఫరా విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రేషన్ షాపులలో వేలిముద్రలు పడక రేషన్ సరుకులు ఇవ్వడం లేదని పలువురు కార్డుదారులు ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకు రాగా వేలిము ద్రలు పడని కార్డుదారులకు ఐరీష్ ద్వారా పంపిణీ ప్రారంభించినప్పటికి దానిపై అధికారులు అవగాహన కల్పించకపోవడంతో కార్డుదారులు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే రవికుమార్ అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. రేషన్ సరుకులను ప్రతి ఒ క్కరికి అందే విధంగా అధికారులు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, పించన్‌లు, ఇల్లు, మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పొట్టి శ్రీరాములు, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ చిన్ని శ్రీనివాసరావు, గార్లపాటి శ్రీనివాసరావు, నాగినేని రామకృష్ణ, కరి పరమేష్, సందిరెడ్డి రమేష్, నర్రా నాగేశ్వరరావు, చుండూరి మురళీ సుధాకర్, అత్తులూరి రమేష్, చిన్ని హనుమ తదితరులు పాల్గొన్నారు.


హోటల్ నిర్వాహకుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 11 మందికి 23,39,700 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే రవికుమార్ శుక్రవారం అందజేశారు. అద్దంకికి చెందిన పఠాన్ ఖాజావలికి 60,300 రూపాయలు, చేబ్రోలు రామచంద్రరావుకు రూ.2,17,000 రూపాయలు, కొటికలపూడికి చెందిన కోటా శివయ్యకు 1,50,000 రూపాయలు, కట్టా కోటయ్యకు 50,400 రూపాయలు, సుంకేశ్వర జయంతికి 2,17,000 రూపాయలు, వెంపరాలకు చెందిన సంపంగుల దొరబాబుకు లక్ష రూపాయలు, దేనుకొండకు చెందిన తాళ్లూరి సుబ్బాయమ్మకు 2,50,000 రూపాయలు గుంజి కొండయ్యకు 1,95,000 రూపాయలు, మణికేశ్వరంకు చెందిన షేక్ మణీషాకు 5 లక్షలు, మేదరమెట్లకు చెందిన ఒంటెద్దు మీనాక్షికి 5,50,000 పమిడికి పాడుకు చెందిన విక్రం రామాదేవికి 50 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే రవికుమార్ అందజేశారు.

పార్క్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి

అద్దంకి, జనవరి 5: పట్టణంలో పార్క్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని రేణింగవరం రోడ్డులో పాత డంపింగ్ యార్డు ప్రాంతంలో పార్క్ ఏర్పాటుకు శుక్రవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. కొండాయ కుంట ప్రాంతాన్ని గతంలో డంపింగ్ యార్డుగా వినియోగించుకుంటుండగా నీరు చెట్టు కార్యక్రమంలో అభివృద్ధి చేశారు. ప్రస్తుతం అద్దంకి పట్టణానికి ఈ స్థలం అత్యంత సమీపంలో ఉండటంతో పార్కు ఏర్పాటు చేయాలని పరిశీలించారు. నిధులు మంజూరుకు కృషి చేయడం జరుగుతుంది ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు కమిషనర్ నారాయణరావు, వైస్ చైర్మన్ చిన్ని శ్రీనివాసరావు, 2వ వార్డు కౌన్సిలర్ కాకాని అమృత లక్ష్మి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు సందిరెడ్డి శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు సందిరెడ్డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.


పార్క్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, అధికారులు

డీఎల్‌డీఏ చైర్మన్‌గా

సురేంద్ర ప్రసాదు ఎన్నిక

ఒంగోలు నగరం, జనవరి 5: జిల్లా పశుగణాభివృద్ధి సంఘం నూతన అధ్యక్షుడిగా డాక్టర్ సురేంద్ర ప్రసాదు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక రంగారాయుడుచెరువు సమీపంలోని డిఎల్‌డిఏ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో నూతన అధ్యక్షుని ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పశుసంవర్ధకశాఖ చీమకుర్తి ఏడి సురేంద్రప్రసాదును అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ, పిపిసి డి డాక్టర్ పద్మావతి, డిఎల్‌డిఏ ఈవో ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్ చంద్రమౌళి

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు

ఎన్ఎస్ కళాశాల విద్యార్థి ఎంపిక

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 5: స్థానిక ఎన్ఎస్ హార్టికల్చర్ కళాశాల విద్యార్థి జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నాదెళ్ళ చంద్రమౌళి శుక్రవారం ఎంపికైన విద్యార్థి డి.వరవినోద్‌ను అభినందించి మాట్లాడుతూ తమ విద్యార్థి బెంగుళూరులో ఫిబ్రవరి 3న జరిగే వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు డాక్టర్ వైయస్ఆర్ ఉద్యాన యూనివర్శిటి తరుపున ఎంపికయ్యారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుబ్బిరెడ్డి, ఆర్. శ్రీనివాసులు, డీన్ యు. శ్రీనివాసరావు, పీడీ అశోక్ నాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జయరామ్

ఒంగోలు నగరం, జనవరి 5: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతున్న ఎన్ఎస్ఎఫ్‌డిసీ, ఇతర రుణాల కోసం దళారులను నమ్మి మోసపోవద్దని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జయరామ్ అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత ఉన్న వారికి రుణాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2017-18 ఆర్థిక సంవ త్సరానికి సంబంధించిన ఎన్ఎస్ఎఫ్‌డిసీ, వల్ల రబుల్ గ్రూపు రుణాలను అందజేసేందుకు ఇప్పటికే ఇంటర్వ్యూలు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. జీవో నంబర్ 25 ప్రకారం ఉప కుల నిష్పత్తి, మహిళలు, వికలాంగుల కోటా మేరకు లబ్ధిదారుల ఎంపిక జరుగు తుందన్నారు. ప్రస్తుతం అర్హుల ఎంపిక కస రత్తు జరుగుతుందన్నారు. త్వరలోనే ఎంపికైన వారి జాబితాను ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

పశువులకు వైద్యం కరువు

8 జన్మభూమికి పరిమితమైన డిప్యుటేషన్‌పై వచ్చిన డాక్టర్

8 బొమ్మనంపాడులో అటెండర్ వైద్యమే దిక్కు

అద్దంకి, జనవరి 5: ఏ ఉద్యోగి చేసే పని ఆ ఉద్యోగి చేయాలి, లేదంటే అసలు కే ముప్పు వచ్చే ప్రమాదం ఉంటుంది. కాని అ ద్దంకి మండలంలో మాత్రం పశువైద్యం అ టెండరే చేస్తున్నారు. మండలంలోని 26 గ్రా మ పంచాయతీలకు ఏకైక పశు వైద్యశాల బొమ్మనంపాడులో ఉంది. బొమ్మనంపాడు పశు వైద్యశాలలో ఒక డాక్టర్, ఒక వెటర్నరీ అసిస్టెంట్, ఒక అటెండర్ పోస్టులు ఉన్నాయి. గతంలో పనిచేసిన పశు వైద్యులు డాక్టర్ క్రాంతికుమార్ 7 నెలల క్రితం బదిలీ కావటంతో కొరిశపాడు నుంచి ఇంచార్జి వైద్యులుగా డాక్టర్ సుచిత్రను తాత్కాలికంగా నియమించారు. వారంలో 3 రోజులు బొ మ్మ నంపాడులో వైద్యం చేసేలా నియమించారు. జన్మభూమి కార్యక్రమాలు ప్రారంభమైన తరువాత ముండ్లమూరు నుండి డాక్టర్ పురుషోత్తమ రాజును డిప్యూటేషన్‌పై నియమించారు. వెటర్నరీ అసిస్టెంట్‌గా 6 నెలల క్రితం భానును నియమించగా డిప్యూటేషన్ పై బల్లికురవలో పనిచేస్తున్నారు. బొ మ్మనంపాడు పశువైద్యశాలకు మిగిలింది ఏకైక అటెండర్ మా త్రమే. దీంతో వైద్యశాల వద్ద కు వచ్చిన గేదెలకు మహిళా అటెండర్ చెన్నమ్మ వైద్యం చేస్తుంది. తనకు తెలిసిన ఇంజక్షన్‌లను అటెండర్ చెన్నమ్మ పశువులకు వేస్తుంది. అటెండర్ విధులు పశువైద్యశాలను శుభ్రం చేయటం, నీరు తెచ్చి పెట్టడం, గెదెలను పట్టుకోవటంలాంటి పనులు చేయాలి. బొమ్మనంపాడు పశు వైద్యశాలలో మాత్రం వైద్యం కూడా అటెండర్ చెన్నమ్మ చేస్తుంది. ఆమెకు పశు వైద్యం పట్ల అవగాహన ఉందనుకుంటే పొరపాటే. కనీస పరిజ్ఞానం కూడా లేకుండానే మొక్కుబడి వైద్యం చేస్తుంది. అంతకంటే గత్యంతరం లేక పశు పోషకులు కూడా ఆమె చేతనే వైద్యం చేయిస్తున్నారు. గతంలో మంచి వైద్యం అందిన బొమ్మనంపాడు పశువైద్యశాలలో ఇప్పుడు కనీస వైద్యం కరువయ్యింది. మండలం మొత్తానికి ఈ ఒక్క పశువైద్యశాల నుంచి అందే వైద్యమే దిక్కయింది. ప్రస్తుతం ముండ్లమూరు నుంచి వైద్యుని డిప్యూటేషన్ వేసినప్పటికీ జన్మభూమి కార్యక్రమాలకు మా త్రమే పరిమితం అయ్యారు. పశువైద్యాధికారి తో పాటు వెటర్నరీ అసిస్టెంట్ పోస్టు కూడా లేక పోవటంతో పశు పోషకులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పం దించి బొమ్మనంపాడు పశువైద్యశాలకు వైద్యులు, కాంపౌండర్‌లను కేటాయించాలని పశుపోషకులు కోరుతున్నారు.


గేదెకు ఇంజక్షన్ చేస్తున్న మహిళా అటెండర్

కళాసంస్థలకు ఆర్థిక సహకారం

8 వృద్ధ కళాకారులకు పింఛన్‌ల మంజూరు

8 రాష్ట్ర భాష, సాంస్కృతిక శాఖ సంచాలకులు విజయ భాస్కర్

ఒంగోలు కల్చరల్, జనవరి 5: జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే కళా సంస్థలకు ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు రాష్ట్ర తెలుగుభాష, సాంస్కృతిక శాఖ సంచాలకులు విజయభాస్కర్ హామీ ఇచ్చారు. ప్రకాశం జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన పలువురు కళాకారులు శుక్రవారం విజయవాడలో ఆయనను కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిలిపివేసిన వృద్ధ కళాకారుల పింఛన్లను తక్షణమే పునరుద్ధరిస్తామన్నారు. ఆయా సంస్థలు సాంస్కృతిక శాఖ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో అర్హులైన కళాకారులు దరఖాస్తులు చేసుకుంటే వారికి పింఛన్లు మంజూరు చేసేందుకు కృషిచేస్తామని విజయభాస్కర్ హామీ ఇచ్చినట్లు రంగభూమి కళాకారుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బేతంశెట్టి హరిబాబు, అంగలకుర్తి ప్రసాదులు తెలిపారు. ఇందుకోసం కళాకారులు ఒంగోలు సీవీఎన్ రీడింగు రూములోని తమ కార్యాలయంలో సంప్రదిస్తే తగిన సహకారాన్ని అందజేస్తామన్నారు.

సంక్షిప్తంగా



డ్రెయిన్‌లో తల ఇరుక్కుని వివాహిత మృతి

అద్దంకి, జనవరి 5: పట్టణంలోని పసుమర్తిపాలెంలో ఇంటి ముందు సైడ్ లో ప్రమాద వశాత్తు పడి తల ఇరుక్కుపోవడంతో మృతి చెందిన సంఘటన శు క్రవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు పసుమర్తిపాలెంలోని చర్చి సమీపంలో పసుమర్తి మరియకుమారి(28) శుక్రవారం వేకువ జామున ఇంటి ముందు నీళ్ల డ్రమ్ము కడుగుతూ ప్రమాదవశాత్తు సైడ్ డ్రైన్‌లో పడిపోయింది. తల సైడ్ డ్రైన్‌లో ఇరుక్కుపోవడం సుమారు గంట సమయం వరకు ఎవరూ గమనించకపోవడంతో అక్కడిక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త బాబూరావు, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ అ క్కడికి వెళ్లి ఆమె మృతదేహం వద్ద నివాళ్లర్పించారు.



మురికికాలువలో పడి వ్యక్తి మృతి

సింగరాయకొండ రూరల్, జనవరి 5: పట్టణంలోని స్థానిక పొనుగోటివారిపాలెం సమీపం వద్ద ఉన్న మురికికాలువలో జారీ పడి కట్టా కలగయ్య (45) మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడి స్వగ్రామం గుడ్లూరు మండలం పోట్లూరుగా గుర్తించారు. అయితే ప్రస్తుతం ఉలవపాడు మండలంలోని వీరేపల్లిలో తన అత్తమామల వద్ద నివాసముంటున్నాడు. తన బంధువుని ఇంటి వద్దకు వచ్చి రాత్రి సమయంలో రోడ్డుపై నుండి కాలువలో జారీ పడినపుడు ఎవరూ చూడకపోవడంతో అక్కడికక్కడే మరణించాడు. కేసు నమోదు చేసినట్లు సీఐ దేవప్రభాకర్, ఎస్ఐ హాజరత్తయ్య తెలిపారు. శవపరీక్ష నిమిత్తం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

చీరాలలో వ్యక్తిపై దాడి

చీరాల, జనవరి 5 : మండల పరిధిలోని విజయనగర్‌కాలనీకి చెందిన ఎడ్లూరి సురేష్‌పై అదే గ్రామానికి చెందిన ఎన్.సుబ్బారావు, డి.అన్వేష్‌లు దాడి చేసి గాయపరిచిన సంఘటన శుక్రవారం జరిగింది. సురేష్, సుబ్బారావు, అన్వేష్‌ల మధ్య గత నెల 31వ తేదీ రాత్రి వాదోపవాదాలు జరిగాయి. శుక్రవారం సురేష్ స్థానిక వాటర్‌ట్యాంకు వద్ద ఉండగా సుబ్బారావు, అన్వేష్‌లు దాడిచేసి గాయపరిచారు. సురేష్ ఏరియా వైద్యశాలలో చేరాడు. అవుట్ పోస్ట్ పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

ఆధ్యాత్మిక సామ్యవాదం రావాలి

- డాక్టర్ గరికపాటి నరసింహారావు
- ఘనంగా ప్రారంభమైన ప్రరసం సాహితీ త్రిధామం



మాట్లాడుతున్న గరికపాటి



సాహితీవేత్తలను సన్మానించిన దృశ్యం

ఒంగోలు కల్చరల్, జనవరి 5: ఆధ్యాత్మిక చింతన మనుషుల మధ్య కుల, మత బేధాలను తగ్గించాలేకాని వాటిద్వారా సమాజంలోని మనుషులను విడదీయరాదని దీని కోసం ఆధ్యాత్మిక సామ్యవాదం నేటి సమాజానికి అవసరమని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసవేత్త, మహాసహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. శుక్రవారం నుంచి ఒంగోలులో ప్రారంభమైన సాహితీ త్రిధామం కార్యక్రమంలో ఆయన ముఖ్యవక్తగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం, ప్రకాశం జిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ సభలు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భముగా జరిగిన సభకు ప్రరసం అధ్యక్షులు బి.హనుమారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసన మండలి సభ్యుడు మాగుంట శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబానికి ప్రకాశం జిల్లా రచయితల సంఘానికి అవినాభావ సంబంధం ఉందని అన్నారు. జిల్లాలో జరిగే ఏ సాహిత్య కార్యక్రమానికైన తన సహకారం ఉంటుందని ఆయన వెల్లడించారు. అనంతరం ముఖ్య ప్రసంగం చేస్తూ సమాజంలో మనుషులకు ధర్మం, అధర్మం అనే భేదం ఉండాలే తప్ప కుల, మత బేధాలు కాదని డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. మానవుడు దేహంపై మోహం విడిచిపెట్టినప్పుడే మోక్షం పొందగలుగుతాడని దీనినే దేహాత్మభావనగా యోగవాశిష్టం పేర్కొందన్నారు. సైన్సు, మతం ఒకదానికొకటి అవినాభావ సంబంధం కలిగి ఉన్నాయని, ప్రతి మత గ్రంథం బోధనల వెనుక ఖగోళ, విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన అంశాలు ఇమిడి ఉన్నాయన్నారు. మనస్సు, మేధస్సు, విజ్ఞానం అనే మూడు అంశాల మీదే జీవితం ఆధారపడి ఉందన్నారు. అదేవిధంగా ఆత్మ, పరమాత్మలపై విశ్వాసం కలిగి ఉండటమే జీవితమని ఆత్మ విశ్వాసం ఇహంలో సుఖాన్నిస్తే, పరమాత్మపై విశ్వాసం పరంలో మోక్షప్రాప్తినిస్తుందని డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. ఈ సందర్భముగా ఆయన భోగి, సంక్రాంతి, కనుమ పండుగల ప్రాశస్త్యాన్ని అటు పురాణగాధలకు సైన్సును జోడిస్తూ చేసిన ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. తల్లి, తండ్రి, గురువులతో బాటు అతిధిని కూడా దైవంగా భావించి అతిధి దేవోభవ అని పేర్కొన్న గొప్ప సంస్కృతి భారతదేశానిదని, ఈ దేశ పౌరునిగా జన్మించిన ప్రతి ఒక్కరు గర్వించాలన్నారు. సభలో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోమేపల్లి సాంబయ్య, ప్రరసం ప్రధాన కార్యదర్శి పొన్నూరి వెంకట శ్రీనివాసులు, కోశాధికారి పి.కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాహితీమూర్తులకు సన్మానం

ఈ సందర్భముగా జిల్లాలోని ప్రముఖ సాహిత్యవేత్తలను ప్రరసం తరపున డాక్టర్ గరికపాటి నరసింహారావు ఘనంగా సత్కరించారు. సీనియర్ సాహితీవేత్త ఆర్.వి.యస్.భరద్వాజ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పింగళి పాండురం గారావు, విశ్రాంత జైళ్ల శాఖ ఉద్యోగి అయినాల కనకరత్నాచారిలను ఆయన ఘనంగా సత్కరించారు.

నేడు సభకు హాజరుకానున్న సుద్దాల అశోక్‌తేజ

సాహితీ త్రిధామంలో భాగంగా రెండవ రోజైన శనివారం సాయంత్రం జరిగే సభలో ప్రముఖ సినీ రచయిత సుద్దాల అశోక్‌తేజ పాల్గొని ముఖ్య ప్రసంగం చేస్తారని ప్రరసం ప్రధాన కార్యదర్శి పొన్నూరి వెంకట శ్రీనివాసులు తెలిపారు.

మానసిక ఒత్తిడితోనే దంపతుల ఆత్మహత్య?

(ఆంధ్రజ్యోతి-విశాఖపట్నం): వ్యక్తిగత సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, అవమాన భారం, మానసిక ఒత్తిడి తదితర కారణాలతోనే పిల్లలను చంపి తాము ఆత్యహత్యకు పాల్పడి వుంటారనే అభిప్రాయాన్ని సౌమ్య కుటుంబ సభ్యులు వ్యక్తం చేశారు. కనిగిరికి చెందిన రాజేష్‌రెడ్డి, అతని భార్య దేవిరెడ్డి గురుబాల అలియాస్ సౌమ్య లు గురువారం పిల్లలకు విషమిచ్చి తాము ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించగా సౌమ్య తల్లిదండ్రులు, ఆమె మేనమామ, సోదరి ఇతర బంధువులు శుక్రవారం మార్చు రీ వద్దకు వచ్చారు. రాజేష్, సౌమ్య మరణానికి గల కారణాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సౌమ్య తల్లిదండ్రులు గురుస్వామి, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బుధవారం రాత్రి రాజేష్‌రెడ్డి ఫోన్‌లో అతని తల్లితో మా ట్లాడడని, తర్వాతే మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్టు భావిస్తున్నామన్నారు. గురువారం తెల్లవారుజామున సౌమ్య 'వుయ్ ఆర్ కమిటెడ్ సూసైడ్..గుడ్‌బై' అంటూ తన సోదరి గురుప్రియకు వాట్సాప్‌లో మెసేజ్ పంపిందన్నారు. గురుప్రియ గురువారం సాయంత్రం సౌమ్య పంపిన మెసేజ్ చూసిందన్నారు. దీంతో కంగారుపడి వెంటనే ఆరిలోవ పోలీసులకు విషయాన్ని ఫోన్ ద్వారా తెలియజేసిందన్నారు. భార్యాభర్తలిద్దరూ అన్యోన్యంగానే వుండేవారని, ఎలాంటి విభేదాలు లేవన్నారు. వ్యక్తిగత, ఆర్థిక సమస్యలతోనే అఘాయిత్యానికి పాల్పడివుంటారని భావిస్తున్నామన్నారు. సౌమ్య మేనమామ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజేష్‌రెడ్డి పెళ్లైన ప్పటి నుంచి అద్దెకు ఇల్లు తీసుకుని వుండేవాడన్నారు. అతని అన్న శ్రీనివాస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం చేస్తున్నాడని, అయితే రాజేష్‌కు ఆస్తి ఇచ్చేందుకు నిరాకరించినట్టు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో వున్నప్పుడు ఆస్తి ఇవ్వకపోగా సహాయం చేయాలని కోరినా నిరాకరించడంతో 2016 మార్చి 31న అతని కుమార్తెను కిడ్నాప్ చేశాడన్నారు. దీనిపై పోలీసులు కేసు పెట్టడంతో రాజేష్ రెండు నెలలపాటు జైలు శిక్ష అనుభవించాడన్నారు. బెయిల్‌పై బయటకువచ్చిన తర్వాత కిడ్నాప్ కేసు ఉపసంహరించుకోవాలని సోదరుడిని ఎన్నోసార్లు వేడుకున్నా ఫలితం లేకపోయిందన్నారు. ఆ కేసు త్వరలోనే విచారణకు వస్తుండడంతో శిక్ష పడితే తిరిగి జైలుకు వెళ్లాల్సి వుంటుందనే ఆందోళన రాజేష్‌రెడ్డిలో పెరిగిపోయిందన్నారు. దీనికితోడు కుటుంబసభ్యుల ఆదరణ కూడా లేకపోవడంతో కొద్దినెలల కిందట విశాఖ వచ్చి ఎలక్ట్రీషియన్‌గా జీవనం సాగిస్తున్నాడన్నారు. ఇప్పటికే తీవ్ర అవమానంతో సమాజంలో తలెత్తుకోలేకపోతున్న రాజేష్ తిరిగి జైలుకు వెళ్లాల్సి వస్తుందనే మానసిక ఒత్తిడికి గురవుతున్నాడని తెలిపారు. ఈ విషయమై ఒకసారి మానసిక వైద్యుడిని కలిసి చికిత్స కూడా పొందినట్టు తెలిపారు.

రైస్‌మిల్లుపై విజిలెన్స్ దాడులు

అక్రమంగా నిల్వ ఉంచిన 265 క్వింటాళ్ళ బియ్యం, 350క్వింటాళ్ళ ధాన్యం సీజ్



రైస్‌మిల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ డీఎస్పీ సుప్రజ, ఇతర అధికారులు

చీరాల, జనవరి 5 : మండల పరిధిలోని ఈపూరుపాలెం శ్రీలక్ష్మిరైస్‌మిల్లుపై విజిలెన్స్ డీఎస్పీ సుప్రజ, ఇతర అధికారుల బృందం గురువారం అర్థరాత్రి నుండి ఆకస్మికంగా దాడులు నిర్వహించింది. రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారనే సమాచారంతో వారు ఈ దాడులు నిర్వహించినట్లు విజిలెన్స్ డీఎస్పీ సుప్రజ తెలిపారు. తమ తనిఖీలలో ప్రజా పంపిణీకి సంబంధించిన ఖాళీ బియ్యం గోతాలు తాము గుర్తించినట్లు తెలిపారు. దీంతో పాటు మిల్లులో అనధికారికంగా నిల్వ ఉంచిన 265క్వింటాళ్ళ బియ్యం, 350క్వింటాళ్ళ ధాన్యంను గుర్తించారు. లెక్కల్లో లేని నిల్వలు కావడంతో వాటిని సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. డీఎస్పీ వెంట విజిలెన్స్ సీఐ అజయ్‌కుమార్, ఎస్ఐ మహ్మద్‌జానీ, వి.భూషణం, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ కృష్ణారావు, విజిలెన్స్ తహసీల్దార్ పాల్ తదితరులు ఉన్నారు.